ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 22.01.2026 | సంపుటి : 12 సంచిక : 183 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## రూపాయి మరింత దిగువకు..

**ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూ.91.74కు పతనం**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతోంది. అంతర్జాతీయ విపణిలో డాలరుతో రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. బుధవారం ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూపాయి 91.74 వద్ద కనిష్ఠానికి చేరింది. రూపాయికి ఇప్పటివరకు ఇదే కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు తమ నిధులు తరలించడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఆలస్యం వంటివి సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు కూడా కారణమని

మిగతా 2లో..

## భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి. రాష్ట్రంలో 47 మందిని బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎస్‌ఈసీ మార్గదర్శకాల మేరకు కమిషనర్లను బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు ఇచ్చింది.

# దావోస్‌లో పెట్టుబడుల వరద




**వివిధ సంస్థలతో తెలంగాణ బృందం చర్చలు**

- వరల్డ్ ఎననామిక్ ఫోరంకు ఫాలోఅప్ సదస్సు ఉండాలి
- దానిని ప్రతి యేటా హైదరాబాద్‌లో నిర్వహించాలి
- ప్రపంచ ఆర్థిక వేదికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదన

- వేయికోట్ల పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయూ
- హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం
- రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు
- క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.6వేల కోట్ల పెట్టుబడికి స్లోవేకియా ఒప్పందం




**దావోస్(జనంసాక్షి):**వరల్డ్ ఎననామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది.

## గ్రీన్‌లాండ్ ముమ్మాటికీ మాదే

**కానీ దాని స్వాధీనానికి బలగాలను ఉపయోగించం**

- గతంలో తప్పిదంతో డెన్మార్క్‌కు ఇచ్చేశాం
- ఆ ప్రాంత స్వాధీనానికి చర్చలు అవసరం
- భారత్-పాక్ సహా అనేక యుద్ధాలను ఆపా
- ఐరోపా కూటమి సరైన మార్గంలో వెళ్లడం లేదు
- ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ట్రంప్ ప్రసంగం




**దావోస్(జనంసాక్షి):** గ్రీన్‌లాండ్ స్వాధీనానికి ప్రయత్నాలు చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దావోస్ వేదికగా తమ వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. గతంలో దీనిని తప్పిదంతో డెన్మార్క్‌కు ఇచ్చేశామని అన్నారు. తమకు ఎంతో కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాన్ని స్వాధీనం చేసుకునేందుకు చర్చలు అవసరమని పిలుపునిచ్చిన ఆయన.. సైన్యాన్ని ఉపయోగించి బలవంతంగా స్వాధీనం చేసుకోబోమన్నారు."గ్రీన్‌లాండ్, డెన్మార్క్ ప్రజలంటే నాకెంతో గౌరవం. డెన్మార్క్ కోసం మేం పోరాటం చేశాం. భారీ మంచుతో కూడిన ఈ ప్రాంతాన్ని.. మూర్ఖంగా తిరిగి ఇచ్చేశాం. ఇది అమెరికా, రష్యా, చైనాల మధ్య ఉండే కీలక ప్రదేశం. వ్యూహాత్మక అవసరాల కోసం అది మాకు అవసరం. అరుదైన ఖనిజాల కోసం కాదు. ఎన్నో ఐరోపా దేశాలు ఆయా భూ భాగాలను స్వాధీనం చేసుకున్నాయి. అందులో ఎటువంటి తప్పు లేదు.

మిగతా 2లో..

**నన్ను చంపేస్తే.. అమెరికా మిమ్మల్ని భూస్థాపితం చేస్తుంది**

ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

2లో..

## ఇతర దేశాలపై నమ్మకం పెట్టుకునే రోజులు పోయాయి



- కొన్ని ప్రధాన శక్తులు సుంకాలను ఆయుధంగా చేసుకుని ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకువస్తున్నాయి
- దావోస్‌లో పరోక్షంగా అమెరికాకు కెనడా ప్రధాని కార్నీ చురకలు

**దావోస్(జనంసాక్షి):**దావోస్‌లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక సదస్సులో కెనడా ప్రధాని మార్క్ కార్నీ మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాలపై పరోక్ష విమర్శలు చేశారు. అమెరికా

మిగతా 2లో..

## రాష్ట్ర అభివృద్ధికి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం




- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట
- అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు: మంత్రి సీతక్క

**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):**రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ధర్మపురి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సి ఉంటుందని, అందుకే తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చామని అన్నారు. ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని నిర్మించి, కుల మతాలకతీతంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ధర్మపురి క్షేత్రంలో గోదావరి నీరు కలుషితం కాకుండా మురుగునీటి శుద్ధి కేంద్ర నిర్మాణం కోసం రూ.24.50 కోట్లతో వ్యయంతో పోటీ చేయడం జరుగుతుందని, ధర్మపురి పట్టణంలో రోడ్లు, డ్రైనేజ్

మిగతా 2లో..

## సింగరేణిపై విచారణ జరిపించమంటారా?

**బీఆర్ఎస్‌కు మంత్రి పొన్నం సవాల్**

**కవిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించట్లేదని ప్రశ్న**



**హైదరాబాద్(జనంసాక్షి):** సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం 30 శాతం అధిక కేటాయింపులతో టెండర్లు అప్పగించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టులు పొందిన వాళ్లు.. ఇప్పుడు చెడ్డవాళ్లయ్యారా అని మంత్రి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పొన్నం మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఎంతో అవినీతి జరిగినట్లు కవిత చెప్పారని.. ఆమె ప్రశ్నలకు ఆ పార్టీ నేతలు సమాధానం ఇవ్వలేదన్నారు. హిల్ట్ పాలసీలపైనా ఇలాగే ఆరోపణలు చేశారని.. అసెంబ్లీలో చర్చ పెడితే బహిష్కరించి వెళ్లిపోయారని చెప్పారు. కాగా జీహెచ్ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10న ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బల్దియా విభజనలో ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. ఫిబ్రవరి 10తో జీహెచ్ఎంసీ పాలకవర్గం గడువు ముగియనున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్, డిప్యూటీ మేయర్, జీహెచ్ఎంసీ కమిషనర్లతో

మిగతా 2లో..

## సిట్టింగ్ జడ్జీచేత విచారణ చేయించండి

- కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తేయడం ఖాయం
- మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజల తీర్పు
- ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య చేసుకోవడం తెలంగాణ దుర్భర పరిస్థితులకు నిదర్శనం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్



**హైదరాబాద్(జనంసాక్షి):** సింగరేణిపై మంత్రులు మాట్లాడడం లేదు. సింగరేణిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి .ఒక్క వైపు ఫార్ములా ఈ అంటాడు. అందులో ప్రూవ్ చెయ్యి.ఇక్కడ ఫార్ములా ఈపై విచారణ అంటాడు. అక్కడ దావోస్‌లో గ్రీన్ కోతో చర్చలు జరుపుతున్నారు.ఒక్క దగ్గర మంచోళ్ళు అవుతారు. మరో దగ్గర చెడ్డోళ్లు అవుతారు ఎలా..? హైడ్రాబాద్ కార్పొరేషన్ ఒక్కటే ఉండే మేమేం మార్చలేదు. రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి. రేవంత్ రెడ్డి తుగ్లక్, సమాధానం చెప్పే వరకు ఆయన వెంబడి పడుతాం అన్నారు. రేవంత్‌లో రాము ఉన్నాడు.. రెమో ఉన్నాడని కేటీఆర్ అన్నారు. ఉదాహరణకు సినిమా టికెట్లు పెంచం అంటాడు , మరోవైపు సినిమా టికెట్లు పెంచుతూ జీవో ఇస్తారు. సర్వాయి పాపన్న పేరు మీద జనగామ జిల్లా చేస్తాం అన్నారు కానీ ఇప్పుడు మళ్ళీ అదే జిల్లాను తొలగిస్తాం అన్నారు. అందుకే ఆయన రాము రెమో అని అన్నానని చెప్పుకొచ్చారు కేటీఆర్.

మిగతా 2లో..

## రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంటే సీబీఐ విచారణ జరిపిస్తాం

- రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి
- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం
- అన్ని రకాలుగా విధ్వంసం: కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. నైనీ కోల్ విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన

మిగతా 2లో..

## సస్పెండైన అదనపు కలెక్టర్ నివాసాల్లో ఏసీబీ సోదాలు

**భారీగా అక్రమాస్తులను గుర్తించిన అధికారులు**






**హనుమకొండ (జనంసాక్షి):** సస్పెన్షన్‌లో ఉన్న హనుమకొండ అదనపు కలెక్టర్(రెవెన్యూ) వెంకట్‌రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. దీంతో ఏసీబీ అధికారులు అతడి ఇల్లు సహా ఏడు చోట్ల సోదాలు చేపట్టారు. సోదాల్లో వెంకట్‌రెడ్డి వద్ద భారీగా అక్రమాస్తులు ఉన్నట్లు తేల్చారు. రూ.4.65 కోట్లు విలువ చేసే విల్లా తోపాటు ఒక ఫ్లాట్ ఉన్నట్లు గుర్తించారు. రూ.60లక్షలు విలువ చేసే వ్యాపార దుకాణం, రూ.65లక్షలు విలువ చేసే ఎనిమిది ఓపెన్ ప్లాట్లు, 14.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో వీటి విలువ రూ.వందల కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. వీటితోపాటు ఇంట్లో రూ.30 లక్షల నగదుతో పాటు రూ.44.03 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్, 297 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గతనెలలో లంచం తీసుకుంటూ వెంకట్‌రెడ్డి ఏసీబీకి చిక్కారు. పాఠశాలకు అనుమతి విషయంలో ఆయన అవినీతికి పాల్పడ్డారు. దీంతో ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది.

## గణతంత్ర దినోత్సవంపై ఉగ్ర ఛాయలు!

**వేడుకలను జైషే మహ్మద్ లక్ష్యంగా చేసుకున్నట్లు నిఘా వర్గాల వెల్లడి**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ భారత్‌లో ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకు గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ దేశానికి చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐ ఉగ్రవాదులకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో జనవరి 26న భీకర దాడులకు పాల్పడేందుకు '26-26' అనే కోడ్ నేమ్‌ను పెట్టుకున్నట్లు తెలిపాయి. గణతంత్ర వేడుకలకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో దాడులకు దిగవచ్చని తెలిపాయి. నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు సరిహద్దులు సహా జమ్మూ కశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పలువురు అనుమానితుల ఫొటోలతో ఢిల్లీ పోలీసులు వాంటెడ్ నోటీసులు జారీ చేశారు. వారిని ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్న కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితులు సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ.. జమ్మూ కశ్మీర్, పంజాబ్, ఢిల్లీ, హరియాణాలోని యువకులను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించామన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయట్లేదు

- జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారనందునే ఈ నిర్ణయం
- కానీ మద్దతు కోరినా ఇస్తాం
- ఫోన్ ట్యాపింగ్ తుదిదశకు చేరుతుందన్న నమ్మకం లేదు
- మీడియా సమావేశంలో పార్టీ అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్(జనంసాక్షి):**జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని.. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కవిత మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు మద్దతు కోరినా ఇస్తామని కవిత తెలిపారు. అవసరమైన చోట తనతో పాటు జాగృతి నేతలు ప్రచారం చేస్తారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుదిదశకు చేరుతుందనే నమ్మకం తనకు లేదన్నారు. తనలాంటి బాధితులకు న్యాయం జరిగే అవకాశం

మిగతా 2లో..

## సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తాం

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**హైదరాబాద్(జనంసాక్షి):** సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రభుత్వ అనుమతితో హైడ్రా టేక్ ఓవర్ చేసిందని చెప్పారు. మార్చి నాటికి పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. బుధవారం ఆయన సరూర్‌నగర్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు 150 ఎకరాల్లో ఉండే చెరువు ప్రస్తుతం 90 ఎకరాలే ఉందన్నారు. గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చెరువులోకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మిగతా 2లో..

## ఢిల్లీలో మళ్లీ క్షీణించిన గాలి నాణ్యత



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఢిల్లీలో గాలి నాణ్యత మరింతగా క్షీణించాయి. గతంకంటే గాలి నాణ్యతలు కొంత మెరుగుపడినప్పటికీ.. ఎక్యూఐ స్థాయిలు వెరీపూర్ కేటగిరీలోనే కొనసాగతున్నాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఎక్యూఐ 339గా వద్ద నమోదైంది. దీంతో కేంద్ర కాలుష్య నియంత్రణ

మిగతా 9లో..

## సింగరేణిపై విచారణ జరిపించమంటారా?

కలిసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ మహానగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లుగా విభజించిన సందర్భంగా ఆయా జోనల్ కమిషనర్లు, సర్కిల్ అధికారులను పరిచయం చేసుకున్న మంత్రి.. ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యత ఇకపై పూర్తిగా అధికారులదేనన్నారు. పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు ఇలా ప్రతి అంశంలోనూ ప్రశ్నించేవాళ్లు ఎక్కువ అవుతారని, వారికి బదులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జోనల్ స్థాయిలో అధికారులతో పనిచేయించే బాధ్యత కమిషనర్‌దేనని అన్నారు.

## సిట్టింగ్ జడ్జీచేత విచారణ చేయించండి

మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయటం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. స్థానిక సమస్యల ఆధారంగానే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేస్తారని.. ఫార్ములా ఈ, ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆధారాలు చూపలేకపోయారని అన్నారు. ఫార్ములా ఈ కేసులో దోషులుగా చెప్తోన్న గ్రీన్ కోతో దావోస్‌లో రేవంత్ చర్చలు జరుపుతున్నారని అన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్, నేను ప్రచారం చేసేదేమీ ఉండదని.. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం సర్పంచులను గెలిచామని.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టే అలోచనలో ప్రభుత్వం లేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలేనన్నారు. మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నామని.. శివరాత్రి లోపలే మున్సిపల్ ఎన్నికలు ముగిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. బస్తీబాట కార్యక్రమంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుంటున్నాం. పదేళ్లలో మేము చేసినవి.. కాంగ్రెస్ రెండేళ్లుగా చేయనివి గుర్తు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సర్వేలు, అభ్యర్థి బలాలు ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఎన్నికల్లో జనసేన సహా ఎవరైనా పోటీ చేయొచ్చు. క్షేత్రస్థాయిలో బలముంటే తప్ప.. స్థానిక ఎన్నికల్లో గెలవటం ఈజీ కాదు. జిల్లాలను ఎత్తేసే ప్రయత్నం జరుగుతుంది. జనగాం, నారాయణ పేట, వనపర్తి, సిద్దిపేట, సిరిసిల్ల, నిర్మల్, మంచిర్యాల జిల్లాలను ఎత్తేస్తారనే ఆందోళన ఉంది .జిల్లాలు ఉండాలా.. పోవాలా..? అనేది మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారు. బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా..? రేవంత్ రెడ్డి చేస్తోన్న తుగ్గగ్ పనులతో జంట నగరాల అస్థిత్వం దెబ్బ తింటుంది . సినిమా టిక్కెట్లు పెంచేది లేదని యూ టర్న్ తీసుకున్నారు. మున్సిపాలిటీల వారీగా బీఆర్ఎస్ ఇంచార్జులు నియమిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల కోసం ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ నియమించామని.. 8 ఉమ్మడి జిల్లాల సన్నాహక సమావేశాలు పూర్తి చేశామని పేర్కొన్నారు. జిల్లాల తొలగిస్తారని ప్రచారం జరుగుతుంది. దీనితో చాలా చోట్ల ప్రజల్లో ఆందోళన ఉన్నదని కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలు చేసిన పట్టణాల్లో జిల్లాలు ఎత్తేసారు అనే భావనలో ఉన్నారు. ప్రజలు అంతా కూడా ఆందోళనలో ఉన్నారు. జిల్లాల అంశాన్ని ప్రధాన అస్త్రంగా మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కో ఆర్డినేటర్లను పెడుతున్నాం.స్థానిక నాయకులు ఎవరికి టికెట్ ఇవ్వాలని డిసైడ్ చేస్తారు.ఎన్నికలు లేని నాయకులు, ఎమ్మెల్యేలను మున్సిపల్ ఎన్నికల దగ్గర ఇంచార్జ్ లుగా నియమిస్తాం.లోకల్ ఎన్నికలు కాబట్టి లోకల్ వాళ్లే ప్రచారం చేస్తారు.స్థానికత ఆధారంగా ప్రచారం నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడించారు.స్థానిక సమస్యలను ఎజెండాగా ముందుకు తీసుకొని ముందుకు వెళ్తాం. ముఖ్యమంత్రి హార్వర్డ్ వెళ్లి మంచిగా తిరిగి వస్తారు అనుకుంటున్నా. పఠాన్ చెరువు ఎమ్మెల్యే కూడా మా బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి అంటున్నారు. మేము కూడా అదే అంటున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన తర్వాత ఆయా నియోజకవర్గాలలో వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంటేే సీబీఐ విచారణ జరిపిస్తాం

మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐదర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలి స్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్ కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలి స్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

## ట్రంప్ 'గాజా శాంతిమండలి'లో చేరతా: నెతన్యాహు



**టెల్‌అవీవ్(జనంసాక్షి):**గాజా పునర్నిర్మాణం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'శాంతి మండలి'ని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఇందులో చేరేందుకు తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అంగీకరించారు. మండలి కూర్పు సరిగా లేదంటూ ఇజ్రాయెల్ తొలుత అసంతృప్తి వ్యక్తంచేసింది. తాజాగా మండలిలో చేరాలంటూ ట్రంప్ చేసిన ఆహ్వానాన్ని అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇక, గాజాలో శాంతి నెలకొల్పేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ఈ మండలికి ట్రంప్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ మండలిలో భాగం కావాలని భారత్ సహా పలు దేశాలకు ట్రంప్ ఆహ్వానం పంపించారు. మండలిలో చేరేందుకు యూఏఈ, మొరాకో, వియత్నాం వంటి దేశాలు సుముఖత వ్యక్తం చేయగా.. యూకే, రష్యా, ఈయూ దేశాలు ఇప్పటివరకు దీనిపై స్పందించలేదు. మరోవైపు ఇందులో చేరేందుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తిరస్కరించడంపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ క్రమంలో ఫ్రాన్స్ వైన్, షాంపైన్‌లపై 200 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు.

# దావోస్‌లో పెట్టుబడుల వరద



అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డ్యక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.

### ప్రపంచ ఆర్థిక సదస్సులో చిరంజీవి

హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ప్రముఖ నటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న సీఎం.. సదస్సుకు రావాలని ఆహ్వానించారు. దీంతో ఆయన హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను చిరంజీవి వీక్షించారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది.అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ తమ కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా వీక్షించానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సీఎం అభినందనలు తెలిపారు.చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర నిమిత్తం స్విట్జర్లాండ్ వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో సీఎం రేవంత్‌రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు.

## నన్ను చంపేస్తే.. మిమ్మల్ని అమెరికా భూస్థాపితం చేస్తుంది

**వాషింగ్టన్(జనంసాక్షి):**ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఇరాన్ హత్యకు పాల్పడితే.. ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందని వార్నింగ్ ఇచ్చారు ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి, దాని వెనక ఇరాన్ హస్తం ఉందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచిపెట్టేయాలని తన సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే ఓసారి వ్యాఖ్యలు చేశారు. తాజాగా మరోసారి అదేతరహా హెచ్చరికలు చేశారు. కాగా.. డిసెంబర్ నుంచి పాలకులకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రజలు నిరసనలు చేపడుతున్నారు. దీంతో తమ దేశంలో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఆయతుల్లా అలీ ఖమేనీ ఆరోపించగా.. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆ నిరసనకారులకు ట్రంప్ మద్దతు పలుకుతున్న సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఖమేనీ పాలన అంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ నాయకుడే లక్ష్యంగా ఏదైనా దురాక్రమణ జరిగితే.. దానిని తాము దీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించింది. ఇక ఈ నిరసనల్లో 5వేల మంది మృతి చెందినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 26వేల మంది వరకు అరెస్టయినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ మరణాలకు అమెరికానే కారణమని ఖమేనీ నిందించారు.

## గ్రీన్‌లాండ్ ముమ్మాటికీ మాదే

వాస్తవానికి గ్రీన్‌లాండ్ అమెరికాదే. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత డెన్మార్క్‌కు ఇచ్చేశాం. అమెరికా జాతీయ భద్రత కోసం ఇది మాకు కావాలి. దాన్ని వాళ్లు ఇవ్వరు. ఒకవేళ ఇస్తే సంతోషిస్తాం. లేదంటే గుర్తు పెట్టుకుంటాం. ఏదేమైనా బలవంతంగా స్వాధీనం చేసుకోం. చర్చలు అవసరం" అని ట్రంప్ పేర్కొన్నారు.

### మరోసారి అదే మాట..

దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా సుమారు గంటకుపైగా ప్రసంగించిన ట్రంప్.. భారత్, పాక్ ప్రస్తావన తీసుకువచ్చారు. భారత్-పాకిస్థాన్ సహా అనేక యుద్ధాలను ఆపానని అన్నారు. అమెరికాలో గడిచిన ఏడాది కాలంలో ఎంతో మంచి పనులు చేశానన్నారు. తమ నుంచి కెనడా ఎన్నో ఉచితాలు పొందుతోందన్నారు. ప్రతి దేశంతో తాము కలసి పని చేయాలని కోరుకుంటున్నామని.. ఎవర్నీ నాశనం చేయాలని లేదన్నారు. కానీ, పన్నులు చెల్లించకపోవడంతో ఏర్పడిన వాణిజ్య లోటును తిరిగి చెల్లించాల్సిందేనని ఆయా దేశాలను ఉద్దేశిస్తూ ట్రంప్ వ్యాఖ్యానించారు.

## ఇతర దేశాలపై నమ్మకం పెట్టుకునే రోజులు పోయాయి

ఆధిపత్యంలో ప్రపంచం పరివర్తన వైపు కాకుండా విచ్ఛిన్నం వైపు వెళ్తుందన్నారు. ఒకప్పుడు భాగస్వామ్య శ్రేయస్సు కోసం దేశాల మధ్య చేసుకున్న ఆర్థిక ఒప్పందాలను పైస్థానంలో ఉన్నవారు ఇప్పుడు ఆయుధంగా ఉపయోగించుకుంటున్నారన్నారు. బలవంతులు తమ సొంత ప్రయోజనాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ.. అసమానమైన వాణిజ్య నియమాలను అమలుచేస్తున్నారని మండిపడ్డారు. ఇంతకాలం భౌగోళిక పరిస్థితులు, ప్రపంచదేశాలతో పొత్తులు మాత్రమే దేశ శ్రేయస్సు, భద్రతకు హామీ ఇస్తాయని నమ్మేవాళ్లమని.. ఆ నమ్మకాలు ఇక ఎప్పటికీ తిరిగి రావని అన్నారు. ప్రపంచ దేశాలు ఒకదానిపై ఒకటి ఆధారపడితే ఎటువంటి సమస్యలు వస్తాయో ఇటీవల తలెత్తిన ఆర్థిక, ఇంధన, భౌగోళిక రాజకీయ సంక్షోభాలు తెలియజేశాయని కార్నీ అన్నారు. ముఖ్యంగా ప్రపంచంలోని కొన్ని ప్రధాన శక్తులు సుంకాలు, ఆర్థిక వ్యవస్థలు, వాణిజ్య సరఫరా గొలుసులను ఆయుధంగా ఉపయోగించుకొని ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకువస్తున్నాయన్నారు. వీటివల్ల కెనడా అనేక చిక్కులు ఎదుర్కొంటోందన్నారు. దీంతో ఇకనైనా ఇతర దేశాలపై ఆధారపడకుండా దేశీయ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు బలహీనపడ్డాయని, అందుకే దేశాలు మరింత స్వతంత్రంగా పని చేయవలసి వస్తుందన్నారు. ఒకే మనస్తత్వం కలిగిన దేశాలు భాగస్వాములుగా మారి.. సౌకర్యవంతమైన సంకీర్ణాలను నిర్మించుకోవాలని ప్రపంచ దేశాలకు కెనడా ప్రధాని పిలుపునిచ్చారు.

### బెదిరింపులు కాదు.. గౌరవం కావాలి: మేక్రాన్

దావోస్ సమావేశంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ మాట్లాడుతూ.. ట్రంప్ గ్రీన్‌లాండ్‌పై చేస్తున్న బెదిరింపులను వ్యతిరేకించారు. ప్రపంచ దేశాలు బెదిరింపులను, క్రూరత్వాన్ని కోరుకోవట్లేదని.. గౌరవాన్ని, చట్టబద్ధమైన నియమాలను కోరుకుంటున్నాయన్నారు. అంతర్జాతీయ చట్టాలపై యూరప్ దేశాలు నిబద్ధతతో ఉంటాయన్నారు. యూరోపియన్ ఎగుమతులను దెబ్బతీసే ఒప్పందాలను వాషింగ్టన్ అనుసరిస్తోందని మండిపడ్డారు. సుంకాలతో ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకురావడం సరైన చర్య కాదన్నారు.

## రూపాయి మరింత దిగువకు

అనలిస్టులు పేర్కొంటున్నారు. డిసెంబర్‌లో ఒకసారి 91 మార్కు దాటగా.. తాజాగా మరోసారి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలకు రూపాయి విలువ చేరడం గమనార్హం.



## 365 రోజులు.. 365 విజయాలు

### ట్రంప్ తొలి ఏడాది పాలనపై పోస్ట్

**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టి ఏడాది పూర్తయ్యింది. ఈ సందర్భంగా వైట్‌హౌస్ ట్రంప్‌ను ఉద్దేశిస్తూ ఆసక్తికర పోస్టు చేసింది. ట్రంప్ 365 రోజుల పాలనలో 365 విజయాలు సాధించినట్లు పేర్కొంది. సరిహద్దుల రక్షణ, అమెరికన్ల సత్తాను తిరిగి చాటడం, దేశ ప్రజలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడానికి ట్రంప్ ఇదే రోజున పదవీ బాధ్యతలు చేపట్టారని వైట్‌హౌస్ వెల్లడించింది. కేవలం 365 రోజుల్లోనే.. ఏ దేశాధ్యక్షుడు చేయలేనివిధంగా అద్భుతమైన ఫలితాలు సాధించారని తెలిపింది. ఇక, ఈ ఏడాది పాలనపై వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. తన పరిపాలనలో అమెరికా ఆర్థికవ్యవస్థ వృద్ధి చెందుతోందన్నారు. ద్రవ్యోల్బణం మునుపటికంటే చాలావరకు తగ్గించామన్నారు. సుంకాలు వసూలు చేస్తున్నామని.. యాపిల్, ఎన్వీడియా, ఫోర్డ్, జనరల్ మోటార్స్, హ్యుందాయ్ వంటి పెద్ద కంపెనీల నుంచి రికార్డు స్థాయిలో పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు.తన పదవీకాలంలో అమెరికన్ ప్రజల ఆదాయం పెరిగిందన్నారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పరిపాలనపై విమర్శలు గుప్పించారు. ఈక్రమంలో గతేడాది ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్- పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు అణుయుద్ధంగా మారకుండా తానే నిరోధించానని ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా మరోసారి నోబెల్ శాంతి బహుమతి గురించి ప్రస్తావించారు.



## రాష్ట్ర అభివృద్ధికి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం

నిర్మాణాల కోసం రూ .15 కోట్లు,ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం రూ.10 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ప్రస్తుతం 263.40 కోట్ల వ్యయంతో 15 అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు కులాల వారీగా విద్యార్థులకు వసతి గృహాలను నిర్మించి, వారి మధ్య అసమానతను పెంచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన విద్యతోపాటు, అక్కడే ఉండి చదువుకునేలా అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ లతో ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నామని అన్నారు. మహిళల లబ్ధికోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, దాంతో వారు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అలాగే ఉచిత విద్యుత్ సౌకర్యంతో నిరుపేదలకు లబ్ధి చేపడుతుందని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయం అంటే ఒక పండుగలా మారిందని అన్నారు. రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, అలాగే వరి ధాన్యానికి బోనస్ డబ్బులు సైతం అందిస్తున్నామని అన్నారు. రైతులు ఆయిల్ పామ్ పంటలను సాగు చేయాలని,దాంతో ఆర్థికపరంగా ఎంతో లబ్ధి చేకూరుతుందని సూచించారు.అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇతర మంత్రుల సహకారంతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన నుండి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నానని అన్నారు. ధర్మపురి నియోజకవర్గం పరిధిలోని మూడు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని, అలాగే ట్రాన్స్ కో డివిజన్ ఏర్పాటు, విద్యుత్,తీగల,పోల్స్ కోసం మారో రూ.6 కోట్లు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కోరగా,అందుకు ఆయన సానుకూలంగా స్పందించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మకాన్ సింగ్, ఎన్ పి డి సీ ఎల్ సి ఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు

జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నూకపల్లి న్యాక్ సెంటర్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మూడు విడతలుగా 385 మంది సర్పంచ్ లకు శిక్షణ అందిస్తున్నామని ఈ నెల 19 నుండి 23 వరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మొదటి విడుత 122 సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇక్కడికి ఆహ్వానించినందుకు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కు అభినందనలు తెలిపారు. గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలు పెట్టుకొని, ఎదురైన ఇబ్బందులను తట్టుకొని ప్రజల చేత ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు, గుర్తించిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. మనం శాశ్వతం కాదు, మన పదవులు శాశ్వతం కాదు, కానీ మనం చేసే పనులు ఎప్పటికీ శాశ్వతం అని ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తు ఉంటాయని తెలిపారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నులు ముఖ్యంగా గ్రామాలను అభివృద్ధి పరచాలంటే పాలనాపరంగా ఏం కావాలో ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకోవచ్చని అన్నారు. మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటే మన తల్లికి సేవ చేసినట్లే, మన గ్రామానికి మంచి పని చేస్తే గ్రామ ప్రజలు మనల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. మనపేరు గ్రామంలో చిరస్థాయిలో నిలిచిపోయే విధంగా అహర్నిశలు పనిచేయాలి. సర్పంచులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ సుపరిపాలన అందించి గ్రామాలను అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయితీలకు 277 కోట్లు మంజూరు చేసిందని గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కేంద్ర ప్రభుత్వ నిధులు 2000 కోట్లు త్వరితగతిన వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చిన నిధులను గ్రామంలో ప్రాధాన్యత ప్రకారం మరియు గ్రామసభలో తీసుకున్న తీర్మానాల ప్రకారం ప్రజా ఉపయోగ పనులను గుర్తించి వాటికోసం వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జెడ్పీ సి.ఈ.ఓ గౌతం రెడ్డి, ఆర్డీఓ రఘువరన్, డిప్యూటీ సిఈవో పి. నరేష్, జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్, ఆడీఓ బి. నరేష్, పంచాయతీ రాజ్ ఈఈ లక్ష్మణ్ రావు, శిక్షణ జిల్లా పంచాయతీ అధికారి, రేవంత్, ఎంపిడివోలు, ఎంపివోలు, టివోటిలు, సంబంధిత అధికారులు, డిపివో కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయట్లేదు

లేదని చెప్పారు. కావాలనే హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇచ్చి డైవర్షన్ చేస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుంపు మేస్త్రీ, గుంట నక్క కలిసే ఉన్నారంటూ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పట్లో తుది దశకు చేరుతుందని తాను అనుకోవడంలేదని ఆమె చెప్పారు. విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని భావించటంలేదని కవిత అన్నారు. పొలిటికల్ పవర్ బలహీన వర్గాలకు వచ్చినప్పుడే ఆ సమాజం బాగుపడుతుందన్నారు. చాలామంది ఎన్నికల్లో పోటీచేస్తామని అడుగుతున్నారని.. కానీ జాగృతి పూర్తిస్థాయి రాజకీయ పార్టీ కాలేదని వెల్లడించారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బీసీలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళుతోందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. పీవీ.నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని కూడా కవిత కోరారు.కొత్త జిల్లాల ఏర్పాటుతో ఉద్యోగులు, యువతకు నష్టం జరిగిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్‌గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందని తెలిపారు. జాగృతి తరపున అధ్యయనం చేస్తున్నామని.. జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామని తెలిపారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి ప్రక్రియ పూర్తవుతుందో లేదో చూడాలని కవిత అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని తెలిపారు. పార్టీకి ఇంకా ఏ పేరు అనుకోలేదని.. తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి అని కొందరు సూచించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అంశానికి కూడా న్యాయం చేస్తారన్న నమ్మకం తనకు లేదని అన్నారు. నైని బొగ్గు గని అంశం కంటే సింగరేణికి కొత్త బొగ్గు గనులు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ఎప్పటి నుంచో ఉందని.. కాంగ్రెస్ వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా పెట్టారని.. కొంత మందికి మాత్రమే సెలెక్టివ్‌గా ఇస్తున్నారని తెలిపారు. విచారణ చేయించాల్సిన కాంగ్రెస్ నేతలు లేఖ రాయాలని కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. జాగృతి అధికారంలోకి వచ్చిన తర్వాత.. 2014 నుంచి సమగ్ర విచారణ చేస్తామని తెలిపారు.గతంలో సర్పంచ్‌లను కలవని వారు ఇప్పుడు వారితో కలిసి ఫోటోలు దిగుతున్నారని.. ఇది సంతోషించదగ్గ విషయమన్నారు . దాంతో సామాజిక తెలంగాణ వైపు కొంత మేర అడుగులు పడుతున్నాయని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తారన్న అంశం గురించి తనకు తెలీదని, తాను ఇప్పుడు బీఆర్ఎస్‌లో లేనని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ 300 డివిజన్ల ప్రతిపాదన బీఆర్ఎస్ హయాంలోనిదే అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనను కొనసాగిస్తోందన్నారు. జాగృతి జనంబాట ముగింపు మార్చి పదో తేదీన అనుకుంటున్నామని.. ఆ తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ మంత్రుల అవినీతిపై ర్యాంకులు ప్రకటిస్తామని కవిత పేర్కొన్నారు.'నా టా÷-గ్గ÷ట్ హరీశ్ రావు, ఇంకా పెద్ద టా÷-గ్గ÷ట్ కూడా ఉంది. కేటీఆర్‌ను కూడా విమర్శించాను. బలమైన రాజకీయ భవిష్యత్ కోసం పటిష్ట ఎజెండా సిద్ధం చేసుకుంటున్నాను, ఈ దశలో నాకు నేనుగా ఎవరితోనూ మాట్లాడను. రాజకీయ కన్‌స్టలెన్సీలు ఎవరినీ నేను సంప్రదించలేదు, నన్ను సంప్రదించిన కొంత మందితో మాట్లాడాను' అని కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తెలంగాణ ఉద్యమకారులు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# భారత రాజ్యాంగానికి ఎన్నెన్నో సవాళ్లు

- దేశంలో నానాటికీ పెరుగుతున్న అసమానతలు
- జీవధాతువులైన ప్రాథమిక హక్కులు- ప్రజాస్వామ్య లోపం
- అసమానతలు లేని రాజ్యాంగ పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం
- ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో సెమినార్
- భారత రాజ్యాంగం ఎదురవుతున్న సవాళ్ల'ను విశ్లేషించిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.కాశీం



**ఖమ్మం టౌన్( జనం సాక్షి) :** భారత రాజ్యాంగం కులతత్వం, మతతత్వం, కార్పొరేట్ రాజకీయాల పెత్తనం, అవినీతి, లౌకికతత్వం లోపించటం, అణగారిన వర్గాల సమస్యలు, ప్రాథమిక హక్కుల అమలులో అడ్డంకులు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కాశీం ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక న్యాయం, సమానత్వం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ఇవి దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి మీటింగ్ హాల్ లో బోడపట్ల రవీందర్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన ' భారత రాజ్యాంగం- ఎదురవుతున్న సవాళ్లు'పై సెమినార్ లో కాశీం విశ్లేషించారు. భారత రాజ్యాంగానికి జీవధాతువులైన ప్రాథమిక హక్కులు- ప్రజాస్వామ్యం సందిగ్ధంలో పడినవి అన్నారు. అసమానతలు లేని రాజ్యాంగ పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, లింగ, ప్రాంతం, భాష అసమానతలు లేని రాజ్యాంగాన్ని కోరుతున్నామని తెలిపారు. ప్రాథమిక హక్కులు అమలైన చోట ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని నెహ్రూ అన్న మాటలకు భిన్నమైన పరిస్థితులు నేడు ఉన్నాయన్నారు. దేశ ప్రజలకు విశ్రాంతితో జీవించే స్థితి కూడా లోపించింది అన్నారు. వర్గ అసమానతలు తగ్గించాలని రాజ్యాంగం చెబుతున్నా... నానాటికీ అవి పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ విధానమంటే ఓ మనిషికి ఓటు హక్కు ఉండటం, ప్రజాస్వామ్యానికి ఓటు అనేది విలువైనదై ఉండాలని చెప్పారు. ప్రతిపక్షాలు బలీయమైన శక్తిగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వ రూపం, సామాజిక వ్యవస్థ రూపమని పేర్కొన్నారు. అటువంటి ప్రజాస్వామ్యంలో నియంతృత్తో చట్టాలు రూపొందించ చకూడదని రాజ్యాంగం చెబుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజా చైతన్యం పరిఢవిల్లటమని అర్థం అన్నారు. కారల్ మార్క్స్ చెప్పినట్లు వర్గ రహిత సమాజం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని విప్లవకరంగా మార్చాల్సిన బాధ్యత కమ్యూనిస్టులదేనని సూచించారు. నిస్వార్థ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే ఉందని.... నిర్బంధాలు దాడులు హత్యలు ఉన్నా కమ్యూనిస్టు సిద్ధాంతానికి చావు లేదని, అదే పెట్టుబడిదారులు, దోపిడీదారుల భయం అని పేర్కొన్నారు. చలనంలో ఉండే మెదడు సమాజం ప్రగతిదాయకంగా మారాలని ఆశిస్తుందని మార్క్స్ అన్న మాటలను గుర్తు చేశారు. కులతత్వం, మతతత్వం రాజ్యాంగం లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో కుల, మత విభజనలను పెంచుతున్నాయని తెలిపారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్?ల నియంత్రణలో రాజకీయాలు ఉండటం, వారి వ్యాపార ప్రయోజనాల కోసం రాజ్యాంగ లక్ష్యాలను పక్కన పెట్టడం ఒక పెద్ద సమస్యగా సూచించారు. అవినీతి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తూ, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలు సరిగా అమలు కావడం లేదన్నారు. సామాజిక వ్యవస్థ సంక్షోభంలో పడుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను తగ్గించకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని అంబేద్కర్ రాజ్యాంగాన్ని సమర్పించే సమయంలో ఉటంకించిన వ్యాఖ్యలు నేటికీ వాస్తవ రూపాలుగానే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ సూత్రాలను కార్పొరేట్ శక్తులు ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఎన్నికల ప్రక్రియ, పాలనలో అవినీతి పెరుగుతుందని అన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం వంటి సంస్థల స్వతంత్రత లోపిస్తోందన్నారు. పార్లమెంటరీ హక్కులు హరించి వేయబడుతున్నాయని తెలిపారు. మన విద్యలో శాస్త్రీయత లోపిస్తోం దన్నారు. రాజ్యాంగపు ప్రాథమిక స్ఫూర్తిని దెబ్బతీసే పరిస్థితులు ఉత్పన్నమవు తున్నాయ న్నారు. రాజ్యాంగం ఆశయాలను కాపాడటం, ప్రజల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని బలో పేతం చేయడం అవసరమని అన్నారు. ఈ సెమినార్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కోఆర్డినేషన్ కమిటీ ప్రొఫెసర్ కాశీంకు పుస్తక బహూకరణ చేసింది. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక నాయకులు ఎం. సుబ్బారావు, నరేందర్, బాలాజీ సింగ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు అడ్డాలో పోలీసుల పాగా

- కర్రెగుట్టలో వెలిసిన సిఆర్‌పిఎఫ్ క్యాంప్




**ములుగు, జనవరి21 (జనంసాక్షి) :** దశాబ్దాలుగా మావోయిస్టులకు సురక్షిత ప్రాంతంగా, వారి ఆయుధ కర్మాగారాలకు , ముఖ్య నాయకులకు షెల్టర్ జోన్‌గా ఉన్న ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతం ఇప్పుడు పోలీసుల అధీనంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంలో భాగంగా, వెంకటాపురం మండలం పామునూరు గ్రామ పరిధిలోని కర్రెగుట్టలపై నూతనంగా ఎఫ్.ఓ.బి బేస్ క్యాంప్‌ను అధికారులు ప్రారంభించారు. సి.ఆర్.పి.ఎఫ్ 39వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బేస్ క్యాంప్‌ను సి.ఆర్.పి.ఎఫ్ ఐజీ త్రివిక్రమ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది దేశ భద్రతా చరిత్రలో ఒక గొప్ప రోజని అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వ చొరవతో, మురుమూరు బేస్ క్యాంప్ ఏర్పాటు చేసిన కేవలం రెండు నెలల వ్యవధిలోనే దుర్భేధ్యమైన కర్రెగుట్టలపై పట్టు సాధించి ఈ రెండో క్యాంప్‌ను ఏర్పాటు చేయడం విశేషమని ఆయన కొనియాడారు. ఈ బేస్ క్యాంప్ ఏర్పాటు వెనుక అధికారుల , ఇంజనీర్ల అలుపెరగని కృషి దాగి ఉంది. వాజేడు మండలం మొరుమూరు బేస్ క్యాంప్ నుండి కర్రెగుట్టల వరకు సుమారు 8.3 కిలోమీటర్ల మేర దట్టమైన అటవీ ప్రాంతంలో రహదారిని నిర్మించారు. భారీ యంత్రాలు, క్రైన్‌ల సహాయంతో గుట్టలపై విశాలవంతమైన రహదారిని నిర్మించడానికి అధికారులు సుమారు 50 రోజుల పాటు అహోరాత్రులు శ్రమించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో ఇప్పుడు బలగాల రాకపోకలు సులభతరం కావడమే కాకుండా, మావోయిస్టుల కదలికలకు అడ్డుకట్ట పడింది. బేస్ క్యాంప్ ప్రారంభం అనంతరం ఐజీ విక్రమ్ పామునూరు గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో జెల్లా, డోలి, తడపాల మీదుగా మరిన్ని రహదారులు నిర్మించి బేస్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టుల ముఖ్య క్యాడర్ ఇప్పటికే లొంగిపోయారని, ప్రస్తుతం కొన్ని చిన్న పార్టీలు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వారు కూడా తెలంగాణ పోలీసులు పిలుపునిచ్చిన 'పోరు కన్నా ఊరు మిన్న' కార్యక్రమం ద్వారా లొంగిపోయి, ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాసాన్ని అందిపుచ్చుకుని జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన పిలుపునిచ్చారు. కర్రెగుట్టల నుంచి పలు గ్రామాల దిశగా రహదారి పనులు చకచకా సాగుతుండటంతో స్థానిక గిరిజన గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ పథకాలు నేరుగా తమ దరికి చేరుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల రాకతో భద్రతా భావం పెరిగిందని, కర్రెగుట్టలు ఇకపై మావోయిస్టుల స్థావరాలుగా కాకుండా అభివృద్ధికి కేంద్రాలుగా మారుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# అనారోగ్యంతో సర్పంచ్ కన్నుమూత

**ఖమ్మం, జనవరి 21 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండల పరిధిలోని బోటితండా గ్రామ సర్పంచ్ భూక్య తులసీరామ్(45) కన్నుమూశారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తులసీరామ్ బోటితండా సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే తులసీరామ్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన్ను ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలోనే తులసీరామ్ పరిస్థితి మరింత క్షీణించింది. దీంతో అక్కడి వైద్యుల సలహాతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ తులసీరామ్ కన్ను మూశారు. తులసీరామ్‌కు భార్య, కుమా రుడు, కుమార్తె ఉన్నారు. సర్పంచ్ తులసీ రామ్ మృతితో బోటితండాలో విషాద ఛాయ లు అలుముకున్నాయి. తులసీరామ్ మృతి పట్ల మండలంలోని ఇతర సర్పంచ్‌లు, వివిధ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.

# బేగంపేట ఫ్లై ఓవర్‌పై కారు బోల్తా

**హైదరాబాద్, జనవరి21 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని బేగంపేట ఫ్లైఓవర్ పై కారు బోల్తా పడింది. మితిమీరిన వేగంతో వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. కారును నడిపిన డ్రైవర్ అక్కడి నుంచి పరార య్యాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అడ్డంగా కారు బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. కారును పక్కకు తీసి, ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# కుబేరా సిల్క్స్ గ్రాండ్‌ను ప్రారంభించిన ఉప్పల



**హైదరాబాద్ (జనం సాక్షి) :** సికింద్రాబాద్ లో ప్రఖ్యాత వస్త్ర వ్యాపార సంస్థ కుబేరా సిల్క్స్ నూతన షోరూమ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు మాట్లాడుతూ కుబేరా సిల్క్స్ యాజమాన్యం ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలికింది. నాణ్యమైన పట్టు వస్త్రాలు, ఆధునిక డిజైన్లు, సంప్రదాయ హస్తకళల సమ్మేళనంతో కుబేరా సిల్క్స్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించనుందని యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వీఅఐఅఐశీఐఱ శ్యామ్ సుందర్ గారు, కుబేరా సిల్క్స్ మేనేజ్‌మెంట్, టీమ్ ఆహ్వానంతో నిర్వహించారు. "ప్రతి వేడుక కుబేరాతోనే ప్రారంభం" అనే నినాదంతో కుబేరా సిల్క్స్ వినియోగదారుల మనసులు గెలుచుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తతదితరులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్యాయత్నం!

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి..

**చెన్నారావుపేట, జనవరి 21 (జనం సాక్షి) :** భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపంతో భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన కాసాని రాజు (32) గత ఎనిమిది సంవత్సరాల క్రితం శాయంపేటకు చెందిన నిఖితతో వివాహం జరిగింది. పెళ్లయిన కొద్ది సంవత్సరాల పాటు వీరి దాంపత్య జీవితం అన్యోన్యంగానే సాగింది. వీరికి సుదీక్ష కూతురు సంతానం. గత కొద్ది రోజులుగా భార్యాభర్తలిద్దరి మధ్య కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత రెండు సంవత్సరాలుగా భార్య నిఖిత తన తల్లి గారి ఇంటి వద్ద ఉంటుంది. ఈనెల 15వ తేదీన తన అత్తగారింటికి వెళ్లి భార్యను కాపురానికి రావాలని కోరాడు. దీంతో కాపురానికి రానని గొడవ పడింది. 18వ తేదీన మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి కాసాని రాజ కొమురమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# అజ్ఞాతం వీడిన మావోయిస్టులకు అండ

- 2025లో 576 మంది లొంగుబాటు
- పునరావా కార్యక్రమలాపై ఎస్ఐబీ నిఘా

**హైదరాబాద్ (జనంసాక్షి) :** అజ్ఞాతం వీడుతున్న మావోయిస్టులకు జనజీవన స్రవంతిలో స్థిరపడే దిశగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అండగా నిలుస్తుంది. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహించే విధంగా అడుగులు వేస్తుంది. ఇప్పటికే లొంగిపోయి గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు ఖాతాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పునరావాస చర్యలను వేగవంతం చేసింది. లొంగిపోయిన మావోయిస్టుల పునరావాస కార్యక్రమాలన్నింటినీ తెలంగాణ నిఘా విభాగానికి చెందిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) నేరుగా పర్యవేక్షిస్తోంది. 1980లో పీపుల్స్ వార్ (ప్రస్తుత సీపీఐ-మావోయిస్ట్) ఆవిర్భవించిన నాటి నుంచి ఎన్నడూ లేనివిధంగా గత ఏడాది ఏకంగా 576 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరికి పునరావాస ప్యాకేజీలో భాగంగా స్వగ్రామాల్లో నివాస ధ్రువపత్రాలు ఇప్పించి, ఆధార్ నమోదు చేయిస్తున్నారు. అనంతరం పాన్ కార్డు, బ్యాంకు ఖాతాలు తెరిపించి, రివార్డు సొమ్మును అదే ఖాతాల్లో జమ చేస్తున్నారు. స్థానిక రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో మాట్లాడి అవకాశం ఉన్న వారికి ఇళ్ల స్థలాల కేటాయింపునకు చర్యలు తీసుకుంటున్నారు. అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలోకి వచ్చిన పలువురికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు అందించారు. "పోరు వద్దు - ఊరు ముద్దు. అజ్ఞాతం వీడి జనంలోకి రండి. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పునరావాసం కల్పిస్తాం" అని మిగిలిన మావోయిస్టులను రాష్ట్ర పోలీస్ శాఖ సూచించింది.

**తెలంగాణ నుంచి అజ్ఞాతంలోకి వెళ్లి ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ కమిటీల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న మావోయిస్టు క్యాడర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి .**

1ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి - కేంద్ర కమిటీ సభ్యుడు (సీసీఎం అండ్ పీబీఎం) రివార్డు రూ.25 లక్షలు.
2.తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్జీ - జజవీ, పీబీఎం అండ్ జనరల్ సెక్రటరీ, రివార్డు రూ.25 లక్షలు.
3.మల్లా రాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ - కేంద్ర కమిటీ సభ్యుడు, రివార్డు రూ.25 లక్షలు.
4.పుసునూరి నరహరి అలియాస్ సంతోష్ - జజవీ, ఈఆర్‌బీ సభ్యుడు (జార్ఖండ్‌లో కార్యకలాపాలు), రివార్డు రూ.20 లక్షలు.
5.ముప్పిడి సాంబయ్య అలియాస్ సుదర్శన్ - రాష్ట్ర కమిటీ సభ్యుడు, డివిజనల్ కార్యదర్శి, రివార్డు రూ.20 లక్షలు.
6.వార్తా శేఖర్ అలియాస్ మంగ్తు - డీకేఎస్‌జెడ్‌సీ సభ్యుడు, కమ్యూనికేషన్ వింగ్ ఇన్‌చార్జి, రివార్డు రూ.20 లక్షలు.
7.జోడే రత్నబాయి అలియాస్ సుజాత - జజవీ, డీకేఎస్‌జెడ్‌సీ ఇన్‌చార్జి, రివార్డు రూ.20 లక్షలు.
8.లోకేటి చందర్ రావు అలియాస్ ప్రభాకర్ - వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో కార్యదర్శి, రివార్డు రూ.20 లక్షలు.
9.బడే చొక్కారావు అలియాస్ దామోదర్ - రాష్ట్ర కమిటీ సభ్యుడు, సైనిక వ్యవహారాల ఇన్‌చార్జి, రివార్డు రూ.20 లక్షలు.
10.నక్కా సుశీల అలియాస్ రేలా, డీసీఎం స్థాయి కేడర్ రివార్డ్ 5 లక్షలు
11.జాడి పుష్ప అలియాస్ రాజేశ్వరి - డీసీఎం స్థాయి కేడర్లు, రివార్డు రూ.5 లక్షలు చొప్పున.
12..రంగబోయిన భాగ్య అలియాస్ రూపి, ఏరియా కమిటీ స్థాయి క్యాడర్ రివార్డు 4. లక్షలు
13.బాదిషా ఉంగ అలియాస్ మంతు ఏరియా కమిటీ స్థాయి కేడర్ రివార్డు నాలుగు లక్షలు
14.మడివి అడుమె అలియాస్ సంగీత, ఏరియా కమిటీ స్థాయి కేడర్ రివార్డు 4 లక్షలు
15. కాశపోగు భవాని అలియాస్ సుగుణ ఏరియా కమిటీ స్థాయి క్యాడర్ రివార్డు 4 లక్షలు,
16. కుంజం ఇడమల్ - ఏరియా కమిటీ స్థాయి కేడర్లు, రివార్డు రూ.4 లక్షలు చొప్పున.
17.ఉతిమి అనిల్ కుమార్ ఏ భగత్ సింగ్ -పార్టీ సభ్యుడు, కంప్యూటర్ ఆపరేటర్, రివార్డు రూ.1 లక్ష.

# యూరియా కొరతను తీర్చాలి


- తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి



**హైదరాబాద్ (జనం సాక్షి) :** రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా తక్షణమే తగు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఏర్పడడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారనీ, వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా సరిపడా యూరియాను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి ఎరువుల కేటాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందనీ, వ్యవసాయ పంటలకు సరైన సమయంలో యూరియా వేయకపోతే పంటల దిగుబడి తగ్గి అరుగాలం కష్టపడి పండించిన పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయ పంటల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత లేకుండా తక్షణమే తగు చర్యలు తీసుకోని రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# 16 మందికి ఐఏఎస్‌లుగా పదోన్నతి చరిత్రగా మిగిలిపోతుంది

- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి
- సీఎం, సీఎస్, ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన జేఏసీ నాయకులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గ్రూపు-2లో డిప్యూటీ తహశీల్దార్లుగా ఎంపికైన 16 మందికి ఐఏఎస్(కన్‌ఫర్డ్)లుగా పదోన్నతి కల్పించడం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఏనాడు కూడా ఏకకాలంలో 16 మందికి ఐఏఎస్ రాలేదన్నారు. ఇంత భారీ మొత్తంలో గ్రూపు 2 అధికారులకు ఐఏఎస్(కన్‌ఫర్డ్)లుగా పదోన్నతి కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం లచ్చిరెడ్డి, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కలిసి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి 16 మందికి ఐఏఎస్(కన్‌ఫర్డ్)లుగా పదోన్నతి కల్పించడం అనేది ఒక చరిత్రగా మిగిలిపోనుందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఏనాడు కూడా ఒకేసారి 16 మంది ఐఏఎస్‌లుగా పదోన్నతి కల్పించిన సందర్భం లేదన్నారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ఇతర ప్రభుత్వ పెద్దల సహకారం, కృషితోనే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్‌లుగా పదోన్నతి పొందిన 16 మందికి లచ్చిరెడ్డి, ఇతర జేఏసీ నాయకులు పేరుపేరున శుభాకాంక్షలు తెలిపారు.

### సీఎస్ దృష్టికి ఉద్యోగుల సమస్యలు..

రాష్ట్రంలోని వివిధ విభాగాలలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి కోరారు. ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావాల్సిన బిల్లులు, ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. బుధవారం తెలంగాణ ఉద్యోగుల ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కలిసి సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి విభాగాల వారీగా సమస్యలను సీఎస్‌కు వివరించారు.

రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అర్హులైన తహశీల్దార్లు ఉన్నప్పటికీ వీరికి పదోన్నతి కల్పించడం లేదని గుర్తు చేశారు. వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల వివరాలను కూడా సీఎస్ దృష్టికి తీసుకొచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి మరియు రెండవ త్రైమాసికాల కోసం తహసీల్దార్లకు నెలకు రూ.33,000/- చొప్పున అద్దె వాహనాల ఖర్చులను మంజూరు చేసిందన్నారు. దాని ప్రకారం తహసీల్దార్లు ట్రెజరీలు మరియు పే అండ్ అకౌంట్స్ కార్యాలయాలలో బిల్లులు సమర్పించినప్పటికీ క్లెయిమ్ కాలానికి సంబంధించి ప్రభుత్వం నుండి కొనసాగింపు ఉత్తర్వులు అవసరమని పేర్కొంటూ ఆ బిల్లులను తిరస్కరించారని గుర్తు చేశారు. సీసీఎల్ఏ, తహసీల్దార్లు ప్రైవేట్‌గా అద్దెకు తీసుకుంటున్న వాహనాల ఖర్చులను క్లెయిమ్ చేసుకునేందుకు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి తహసీల్దార్లకు కేటాయించిన అద్దె వాహనాల ఖర్చులను క్లెయిమ్ చేసుకునేందుకు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరారు.

సీపీఎస్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఫ్యామిలీ పెన్షన్ ఉద్యోగి మరణించిన తేది నుండి మంజూరు చేయాలని కోరారు. ఇదే కాకుండా సీపీఎస్? ఉద్యోగులు చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్‌తో పాటు ప్రభుత్వం చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్ సకాలంలో చెల్లించాలని, కరువు భత్యం వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్‌ను కేంద్ర ప్రభుత్వ గజెట్ నోటిఫికేషన్ ప్రకారం 14% కు పెంచాలని కోరారు. రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్న అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. కానీ, నేటికి వారి ప్రొబిషన్ డిక్లరేషన్ చేయకపోగా, ఇంక్రిమెంట్ కూడా ఇవ్వలేదన్నారు. తక్షణమే వీరి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

అన్ని రకాల సమస్యలను పరిష్కరించేం దుకు సీఎస్ సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ఛైర్మన్ లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు ఎస్.రాములు, రమేష్ పాక, దర్శన్‌గౌడ్, రజిని, సమ్మయ్య తెలిపారు.

# గ్రామాల భవిష్యత్తు ఎవరి చేతుల్లో ఉంది..?

**గ్రామాలు అనేవి ఎంతో ప్రాచీనమైన జీవనస్థలాలు. మన పట్టణాలు ఎంత వేగంగా అభివృద్ధి చెందినా, గ్రామాల పాత్రను విస్మరించలేం. భారతదేశంలో ఇప్పటికీ సుమారు 65% ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారు. 1951లో ఈ శాతం 72%గా ఉండేది. కాలక్రమేణా పట్టణీకరణ పెరిగినా, గ్రామాలు ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా దేశాన్ని నిలబెట్టే ప్రధాన శక్తిగా ఉన్నాయి. అలాంటి గ్రామాల భవిష్యత్తు ఎవరి చేతుల్లో ఉందనే ప్రశ్నకు ఒకే వ్యక్తి లేదా ఒకే సంస్థ అనే సమాధానం సరిపోదు. అది అనేక శక్తుల సమ్మిళిత ఫలితంగా మాత్రమే అర్థం అవుతుంది.**

గ్రామాల భవిష్యత్తును ముందుగా నిర్ణయించేది అక్కడ నివసించే ప్రజలే. గ్రామస్తులు తమ జీవనోపాధి కోసం వ్యవసాయం, పశుపోషణ, కూలి పనులు, చిన్న వృత్తులు చేస్తూ జీవిస్తారు. ప్రకృతితో అనుబంధం ఉన్న జీవనం వారిని కష్టాలను తట్టుకునే శక్తివంతులుగా తయారు చేసింది. వర్షాభావం, వరదలు, పంట నష్టాలు వంటి సమస్యలను ఎదుర్కొంటూనే గ్రామస్తులు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలలో చెరువులు, కాలువలు, బావుల పునరుద్ధరణ వంటి కార్యక్రమాల ద్వారా నీటి లభ్యత సుమారు 30% వరకు పెరిగిన ప్రాంతాలు ఉన్నాయి. ఈ మార్పుల వెనుక ప్రభుత్వ పథకాలతో పాటు గ్రామస్తుల స్వచ్ఛంద భాగస్వామ్యం కూడా ప్రధాన కారణం. అందువల్ల గ్రామాల భవిష్యత్తు మొదటి స్థాయిలో గ్రామస్తుల చేతుల్లోనే ఉందని చెప్పవచ్చు.

గ్రామీణ యువత గ్రామాల భవిష్యత్తుకు మరో కీలక శక్తి. ఒకప్పుడు గ్రామ యువతకు విద్య అవకాశాలు చాలా పరిమితంగా ఉండేవి. 1990లో గ్రామ యువతలో విద్యాభ్యాసం చేసిన వారి శాతం సుమారు 45% మాత్రమే ఉండేది. 2020 నాటికి ఈ శాతం 75%కి చేరింది. విద్యతో పాటు సాంకేతిక అవగాహన గ్రామాలకు చేరడంతో యువత ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. సంప్రదాయ వ్యవసాయంతో పాటు ఆధునిక సాగు పద్ధతులు, స్థానిక ఉపాధి అవకాశాలపై యువత దృష్టి పెడుతోంది. కొందరు యువకులు తమ గ్రామాల్లోనే చిన్న వృత్తులు ప్రారంభించి ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారు. యువతలో ఉన్న ఈ మార్పు సంకల్పం గ్రామాల భవిష్యత్తును కొత్త దిశగా తీసుకెళ్లే శక్తిగా మారుతోంది.

గ్రామ పాలన కూడా గ్రామాల భవిష్యత్తులో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పంచాయతీ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలోనే నిర్ణయాలు తీసుకునే అవకాశం కలిగింది. 1993 తర్వాత పంచాయతీ వ్యవస్థకు మరింత బలం చేకూరింది. స్థానిక అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వల్ల అనేక గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయి. రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి రంగాల్లో పురోగతి కనిపించింది. సమర్థవంతంగా పనిచేసిన పంచాయతీలు ఉన్న గ్రామాల్లో జీవన ప్రమాణాలు సుమారు 40% వరకు మెరుగుపడ్డాయి. ప్రజల భాగస్వామ్యం ఉన్న పాలన వ్యవస్థ గ్రామాల భవిష్యత్తును బలపరుస్తుంది.



**గ్రామస్తులు, యువత, మహిళలు, పాలనా వ్యవస్థ, ఆర్థిక రంగం, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ అన్నీ సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు నిజమైన అభివృద్ధిని సాధిస్తాయి. గ్రామాల భవిష్యత్తు ఎవరి చేతుల్లో ఉంది అనే ప్రశ్నకు సమాధానం ఒక్క మాటలో చెప్పాలంటే అది గ్రామ ప్రజల సమిష్టి బాధ్యతలోనే ఉందని చెప్పాలి.**

గ్రామాల ఆర్థిక భవిష్యత్తును ప్రభావితం చేసే మరో అంశం స్వయం ఉపాధి మరియు మహిళల భాగస్వామ్యం. స్వయం సహాయక సమూహాల ద్వారా మహిళలు చిన్న పొదుపు, రుణాలు, ఉత్పత్తి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. దీని ఫలితంగా గ్రామీణ దారిద్ర్య శాతం తగ్గింది. వ్యవసాయం మాత్రమే కాకుండా అనుబంధ రంగాలు అభివృద్ధి చెందడంతో రైతుల ఆదాయం సుమారు 20% నుండి 25% వరకు పెరిగిన సందర్భాలు ఉన్నాయి. ఆర్థిక స్థిరత్వం లేకుండా గ్రామాల అభివృద్ధి సాధ్యం కాదు.

సాంకేతిక పరిజ్ఞానం గ్రామాల జీవితాల్లో మార్పులు తీసుకొస్తోంది. 2000లో గ్రామాల్లో సమాచార సాంకేతిక వినియోగం చాలా తక్కువగా ఉండగా, 2020 నాటికి ఇది సుమారు 55%కి చేరింది. దీని వల్ల రైతులకు పంటల ధరల సమాచారం, వాతావరణ సూచనలు, ప్రభుత్వ పథకాల వివరాలు సులభంగా అందుతున్నాయి. విద్యార్థులకు నేర్చుకునే అవకాశాలు కూడా పెరిగాయి. సాంకేతికతను సమర్థంగా వినియోగించగలిగితే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుంది.

పర్యావరణ అంశం గ్రామాల భవిష్యత్తులో అత్యంత కీలకం. వర్షపాతం తగ్గడం, నేల సారత తగ్గడం, నీటి వనరుల క్షీణత వంటి సమస్యలు గ్రామాలను ప్రభావితం చేస్తున్నాయి. గత 30 సంవత్సరాలలో వాతావరణ మార్పుల వల్ల పంటల ఉత్పాదకతలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ లేకుండా గ్రామాల భవిష్యత్తును ఊహించలేం. ఈ అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలిస్తే గ్రామాల భవిష్యత్తు ఒక్కరి చేతుల్లో లేదని స్పష్టమవుతుంది. గ్రామస్తుల కృషి, యువత శక్తి, స్థానిక పాలన, ఆర్థిక స్వావలంబన, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ సంరక్షణ అన్నీ కలిసి పనిచేసినప్పుడే గ్రామాలు స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయి. గ్రామాల భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందని, కానీ ఆ ప్రజలు సమిష్టిగా బాధ్యత తీసుకున్నప్పుడే ఆ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని చెప్పవచ్చు.

2.ముగింపుగా పరిశీలిస్తే గ్రామాల భవిష్యత్తు అనేది ఒకే దిశలో, ఒకే వ్యక్తి చేతుల్లో ఉండే అంశం కాదని స్పష్టంగా తెలుస్తుంది. ఇది కాలానుగుణంగా మారుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, పర్యావరణ పరిణామాల సమ్మిళిత ఫలితం. గ్రామాలు వెనుకబడి ఉన్న ప్రాంతాలు అన్న భావన ఇప్పటికీ కొంతవరకు ఉన్నా, వాస్తవానికి గ్రామాలే దేశానికి ఆహార భద్రతను, సాంస్కృతిక స్థిరత్వాన్ని, మానవ సంబంధాల బలాన్ని అందిస్తున్న కేంద్రాలుగా ఉన్నాయి. ఈ దృష్టితో గ్రామాల భవిష్యత్తును పరిశీలించడం అత్యంత అవసరం.

మొదటగా గ్రామాల భవిష్యత్తు గ్రామ ప్రజల ఆలోచనా విధానంపై ఆధారపడి ఉంటుంది. గ్రామస్తులు తమ జీవితాలను ఎలా చూసుకుంటున్నారు, మార్పును ఎలా స్వీకరిస్తున్నారు అన్నది కీలకం. సంప్రదాయం మరియు ఆధునికత మధ్య సమతుల్యత సాధించగలిగిన గ్రామాలే ముందుకు సాగుతున్నాయి. గత 50 సంవత్సరాలలో సంప్రదాయ జీవన విధానాలు క్రమంగా మారాయి. అయినా కూడా సహకారం, పరస్పర ఆధారితం, సమూహ జీవనం వంటి విలువలు గ్రామాల్లో ఇంకా బలంగా ఉన్నాయి. ఈ విలువలను కాపాడుకుంటూనే అభివృద్ధిని స్వీకరించినప్పుడు గ్రామాల భవిష్యత్తు మరింత బలంగా ఉంటుంది.

గ్రామ యువత పాత్రను ముగింపులో ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే గ్రామాల్లో మార్పుకు ప్రధాన చోదక శక్తి యువతే. ఒకప్పుడు గ్రామ యువతకు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లడం తప్ప మరో మార్గం లేకపోయేది. కానీ ప్రస్తుతం పరిస్థితి మారుతోంది. విద్య, సమాచార వనరులు, స్వయం ఉపాధి అవకాశాలు గ్రామాలకు చేరుతున్నాయి. యువత గ్రామాల్లోనే ఉండి వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, చిన్న పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధి చేయగలిగితే గ్రామాల ఆర్థిక భవిష్యత్తు స్థిరపడుతుంది. యువత గ్రామాల నుంచి దూరమైతే గ్రామాలు వృద్ధుల నివాస ప్రాంతాలుగా మారే ప్రమాదం ఉంది. అందువల్ల యువతను గ్రామాల్లో నిలుపుకునే విధానాలు అత్యంత అవసరం.

గ్రామ పాలనా వ్యవస్థ భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా మారాల్సిన అవసరం ఉంది. పంచాయతీలు కేవలం పథకాల అమలుకు పరిమితమయ్యే సంస్థలుగా కాకుండా గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే కేంద్రాలుగా మారాలి. గ్రామస్థుల అవసరాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించడంలో ప్రజల భాగస్వామ్యం పెరగాలి. గ్రామ సభలు చురుకుగా పనిచేస్తే ప్రజల సమస్యలు నేరుగా పాలన దృష్టికి వస్తాయి. పరిశోధనలు చెబుతున్నదేమిటంటే ప్రజల భాగస్వామ్యం ఉన్న పాలన వ్యవస్థలు ఉన్న గ్రామాల్లో అభివృద్ధి స్థాయి సుమారు 35% నుండి 45% వరకు మెరుగుపడింది. ఇది గ్రామ పాలన భవిష్యత్తులో ఎంత కీలకమో స్పష్టం చేస్తుంది.

ఆర్థికంగా గ్రామాల భవిష్యత్తు స్వావలంబనపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయం ఒక్కటే ఆదాయ మార్గంగా ఉండడం వల్ల గ్రామాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. వర్షపాతం తగ్గితే లేదా పంట నష్టమైతే గ్రామ ఆర్థిక వ్యవస్థ మొత్తం కుదేలవుతుంది. అందువల్ల వ్యవసాయానికి అనుబంధ రంగాలు, చిన్న వృత్తులు, గ్రామస్థాయి పరిశ్రమలు అభివృద్ధి చెందాలి. గత 20 సంవత్సరాలలో అనుబంధ రంగాల ద్వారా రైతుల ఆదాయం సుమారు 20% వరకు పెరిగిన ఉదాహరణలు ఉన్నాయి. ఈ మార్గం భవిష్యత్తులో మరింత విస్తరించాలి. గ్రామాలు తమ వనరులను గుర్తించి వాటిపై ఆధారపడి ఆర్థిక కార్యకలాపాలు చేపట్టగలిగితే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

మహిళల పాత్రను ముగింపులో ప్రత్యేకంగా గుర్తించాలి. గ్రామాల భవిష్యత్తు మహిళల అభివృద్ధి లేకుండా సాధ్యం కాదు. మహిళలు స్వయం సహాయక సమూహాల ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించడమే కాకుండా సామాజిక మార్పుకు కూడా దోహదపడుతున్నారు. కుటుంబ ఆర్థిక వ్యవస్థలో మహిళల ఆదాయం చేరడంతో పిల్లల విద్య, ఆరోగ్యం మెరుగుపడింది. పరిశోధనల ప్రకారం మహిళల ఆర్థిక భాగస్వామ్యం పెరిగిన గ్రామాల్లో కుటుంబ జీవన ప్రమాణాలు సుమారు 25% వరకు మెరుగయ్యాయి. అందువల్ల మహిళలను కేంద్రంగా చేసుకున్న అభివృద్ధి విధానాలు గ్రామాల భవిష్యత్తును బలపరుస్తాయి.

సాంకేతిక పరిజ్ఞానం గ్రామాల భవిష్యత్తును మార్చగల శక్తివంతమైన సాధనం. అయితే అది సరైన దిశలో ఉపయోగించబడినప్పుడు మాత్రమే ప్రయోజనం ఉంటుంది. సమాచార సాంకేతికత ద్వారా రైతులు మార్కెట్ సమాచారం పొందుతున్నారు, విద్యార్థులు కొత్త జ్ఞానం పొందుతున్నారు, గ్రామస్థులు ప్రభుత్వ సేవలకు చేరువవుతున్నారు. 2020 నాటికి గ్రామాల్లో సాంకేతిక వినియోగం సుమారు 55%కి చేరడం ఒక ముఖ్యమైన మార్పు. కానీ ఇంకా చాలా గ్రామాలు ఈ మార్పుకు దూరంగా ఉన్నాయి. డిజిటల్ విభజన తగ్గినప్పుడే గ్రామాల భవిష్యత్తు సమానంగా అభివృద్ధి చెందుతుంది.

పర్యావరణ అంశం ముగింపులో అత్యంత ప్రాధాన్యత కలిగినది. గ్రామాలు ప్రకృతిపై ఆధారపడి ఉన్నాయనే సత్యాన్ని విస్మరించలేం. నీరు, నేల, అడవులు, వాతావరణం అన్నీ గ్రామ జీవనానికి ఆధారాలు. గత 30 సంవత్సరాలలో వాతావరణ మార్పుల ప్రభావం గ్రామాలపై తీవ్రమైంది. వర్షపాతం అనిశ్చితి, ఉష్ణోగ్రతల పెరుగుదల, నేల సారత తగ్గడం వంటి సమస్యలు వ్యవసాయాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ గ్రామాల భవిష్యత్తుకు కీలకమైంది. చెరువుల సంరక్షణ, చెట్ల పెంపకం, నీటి మిత వినియోగం వంటి చర్యలు గ్రామస్థాయిలోనే ప్రారంభించాలి.

మొత్తంగా చూస్తే గ్రామాల భవిష్యత్తు అనేది ఒక దీర్ఘకాలిక ప్రయాణం. ఇది తక్షణ ఫలితాల కోసం కాకుండా స్థిరమైన అభివృద్ధి కోసం రూపొందించబడాలి. గ్రామస్తులు, యువత, మహిళలు, పాలనా వ్యవస్థ, ఆర్థిక రంగం, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ అన్నీ సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు నిజమైన అభివృద్ధిని సాధిస్తాయి. గ్రామాల భవిష్యత్తు ఎవరి చేతుల్లో ఉంది అనే ప్రశ్నకు సమాధానం ఒక్క మాటలో చెప్పాలంటే అది గ్రామ ప్రజల సమిష్టి బాధ్యతలోనే ఉందని చెప్పాలి. ఆ బాధ్యతను అవగాహనతో, విజ్ఞానంతో, నైతిక విలువలతో నిర్వహించినప్పుడే గ్రామాలు రేపటి తరాలకు బలమైన, స్థిరమైన ఆధారంగా నిలుస్తాయి.



డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

## కనువిప్పు

అమ్మాయి నవ్వులో
అమాయకత్వం ఉంది!
అబ్బాయి ఆటలో
అంతులేని ఉత్సాహం ఉంది..!!
కానీ, ఆ నవ్వుల వెనుక 'మత్తు'
నీడలు పొంచి ఉన్నాయి!!
తియ్యని చాక్లెట్ల రూపంలో
విషపు కోరలు చాస్తున్నాయి!
పాఠశాల - చదువుల కోవెల
అనుకున్నాం!
అక్కడ 'గంజాయి' ఘాటు
గుప్పుమంటోంది..!!
పుస్తకం - జ్ఞానదీపం అనుకున్నాం..!
అక్కడ 'మత్తు' చీకటి
అలుముకుంటోంది..!!
విరామ సమయం ఆటపాటల కోసం
కాదా?
మరి అది వ్యసనాల వేదికగా
ఎందుకు మారుతోంది?
ఒకవైపు స్మార్ట్ ఫోన్ మాయలో
చిక్కుకున్న మెదడు!
మరోవైపు డ్రగ్స్ ఊబిలో
కూరుకుపోతున్న అడుగు..!!
జ్ఞానం పెరగాల్సిన చోట..
గందరగోళం..!
లక్ష్యం ఉండాల్సిన
చోట.. నిస్సత్తువ..!!
మేల్కొనండి ఓ
తల్లీతండ్రులారా!
మీ పిల్లల కళ్ళలో వెలుగును
గమనించండి!!
వారి ప్రవర్తనలోని మార్పును
పసిగట్టండి..!!
టీచర్లు చెప్పే పాఠం కేవలం పుస్తకం
కాదు!




బతుకు దారిని చూపే
పదునైన
ఆయుధం కావాలి!!
Elite Anti
Narcotics Group
ఇస్తోంది పిలుపు!
ఇది ప్రతి ఒక్కరిలో కలగాల్సిన
కనువిప్పు..!!
డ్రగ్స్ వద్దు -- డ్రీమ్స్ ముద్దు.!
గంజాయి వద్దు - జ్ఞానం ముద్దు..!!
మత్తు వదిలి.. మనిషిగా గెలుద్దాం..!
రేపటి తరాన్ని రాబందుల
నోటి నుంచి కాపాడుకుందాం!
చీకటిని తిట్టడం కాదు..
అవగాహన దీపం వెలిగిద్దాం!
మన పిల్లల భవిష్యత్తును
బంగారుమయం చేద్దాం!!

డా పూసపాటి వేదాద్రి
9912197694

# వెనిజులాపై అమెరికా అపహరణ దాడి, సామ్రాజ్యవాద నమూనా యుద్ధం

2026 జనవరిలో అమెరికా ప్రత్యేక దళాలు కారకాస్?లోకి చొరబడి, మదురోను అపహరించాయన్న కథనం విస్తృతంగా చర్చకు వచ్చింది. అయితే, ఇప్పటి వరకు యూఎన్, వెనిజులా ప్రభుత్వం, విశ్వసనీయ అంతర్జాతీయ పరిశీలక సంస్థలూ ఎలాంటి ప్రత్యక్ష సైనిక అపహరణను ధ్రువీకరించలేదు. ఈ ఘటన వాస్తవంగా జరిగిందని ఖచ్చితమైన సాక్ష్యాలు లేవు. చాలా వరకు ఇది లీకులూ, రాజకీయ ప్రచారం, సమాచార యుద్ధం కలగలిసిన కథనంలా కనిపిస్తోంది. అయితే, అసలు ప్రశ్న వేరు. ఈ సంఘటన 'నిజమా, కాదా' అన్నదాని కన్నా కీలకమైన విషయం ఏమిటంటే, ఇలాంటి చర్య సాధ్యమయ్యే ప్రపంచ నిర్మాణాన్ని అమెరికా ఇప్పటికే తయారుచేసింది అని. అదే నిజమైన ప్రమాదం. అమెరికా విదేశాంగ విధానం హింసనీ, ఆంక్షలనూ, ఆర్థిక ఆధిపత్యాన్నీ సాధారణ పాలనగా మార్చేసింది. మార్క్స్ అన్న మాటలు, ఇక్కడ అక్షరాలా సరిపోతాయి:

"రాజ్యం, సమాజం మీద తటస్థ శక్తి కాదు. అది పాలక వర్గం చేతిలో హింసా సాధనం."

చమురు కేంద్రంగా ప్రపంచ అధికారం : వెనిజులాలో సుమారు 303 బిలియన్ బారెల్స్ నిరూపిత ముడిచమురు నిల్వలు ఉన్నాయి. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద నిల్వ. ఈ వాస్తవం యాదృచ్ఛికం కాదు. అమెరికా లక్ష్యం ప్రజాస్వామ్యం కాదు, వనరుల నియంత్రణ. 2000లలో హ్యూగో చావెజ్ చమురు పరిశ్రమను జాతీయీకరణ చేశాడు. అప్పటి వరకూ అమెరికన్ కంపెనీలు భారీ లాభాలు దోచుకున్నాయి. జాతీయీకరణ తర్వాత వాషింగ్టన్ ఆంక్షలు విధించింది, ఆర్థిక ముట్టడి ప్రారంభించింది, బ్యాంకింగ్ లావాదేవీలు అడ్డుకుంది, చెల్లింపుల వ్యవస్థల నుంచి వెనిజులాను బయటకు నెట్టింది. ఇది బాంబులు లేని యుద్ధం. ఇది కనిపించని ఆక్రమణ.

**లెనిన్ మాటలు గుర్తుంచుకోవాలి :** "సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ." అమెరికా దాడి సైనిక చర్య మాత్రమే కాదు. అది ప్రపంచ వనరులపై అధికారం ప్రకటించే ప్రయత్నం.

**మాదకద్రవ్య కథనం – చట్టం కాదు, కవరింగ్:** మదురోపై అమెరికా కోర్టుల్లో నార్కో–ఉగ్రవాద ఆరోపణలు ఉన్నాయి. కానీ, భౌగోళిక వాస్తవం స్పష్టంగా చెబుతోంది–వెనిజులాకు పసిఫిక్ తీరమే లేదు. అమెరికాలోకి వచ్చే కొకైన్ ప్రధానంగా కొలంబియా–మెక్సికో మార్గం ద్వారా వస్తుంది. అమెరికాలో అసలు సంక్షోభం ఫెంటానిల్. అది మెక్సికో, చైనా సరఫరా గొలుసులతో ముడిపడి ఉంది. అయినా వెనిజులాను లక్ష్యంగా చేయడం చట్టపరమైన చర్య కాదు. అది రాజకీయ వ్యూహం. ఎంగెల్స్ స్పష్టంగా అన్నాడు: "చట్టం, పాలక వర్గ ప్రయోజనాలకు సేవ చేసే రూపం మాత్రమే." ఇక్కడ సరిగా అదే జరుగుతోంది.

**యూఎన్ వ్యవస్థ ఎందుకు బలహీనమైంది?**
యూఎన్ చార్టర్ ఆర్టికల్ 2(4) ఇతర దేశాలపై బలప్రయోగాన్ని నిషేధిస్తుంది. ఒక దేశ అధ్యక్షుడిని అపహరించడం స్పష్టమైన ఉల్లంఘన. అయినా, అమెరికా వీటో శక్తి వల్ల యూఎన్ భద్రతా మండలి నిస్సహాయంగా వుండిపోయింది. ఇది యూఎన్ వైఫల్యం కాదు. ఇది పెట్టుబడిదారీ ప్రపంచ క్రమ స్వభావం. శక్తి ఉన్నవాడు, చట్టాన్ని వాడతాడు. శక్తి లేనివాడు, చట్టానికి బలి అవుతాడు.

డాలర్ సామ్రాజ్యం పతనం అవుతోంది!
డాలర్, స్విఫ్ట్ వ్యవస్థలను అమెరికా ఆయుధాలుగా మార్చింది. రష్యా, ఇరాన్, వెనిజులా, ఇతర దేశాలపై ఆర్థిక యుద్ధం చేసింది. ఫలితంగా ప్రపంచం ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతోంది. బ్రిక్స్ దేశాలు తమ సొంత చెల్లింపు వ్యవస్థలు నిర్మిస్తున్నాయి. డీడాలరైజేషన్ ఒక తిరుగుబాటు కాదు.

**అది అమెరికా దౌర్జన్యానికి ప్రతిస్పందన.**
వెనిజులా సామాజిక నమూనా – మార్కెట్‌కు సవాలు: పశ్చిమ మీడియా వెనిజులాను "విఫల రాజ్యం" అంటుంది. కానీ, అది మార్కెట్ ప్రమాణాల ప్రకారం మాత్రమే. ప్రజల దృష్టిలో వెనిజులా వేరే కథ. అక్కడ, వైద్యం హక్కు, విద్య హక్కు, ఆహార సబ్సిడీ, చౌక విద్యుత్తూ, కార్మిక పెన్షన్లూ వున్నాయి. ఇవి లాభం కోసం కాదు. జీవితం కోసం. వెనిజులా సంపూర్ణ సోషలిజం కాదు. కానీ, అది ఆ దిశలో కొంత నడిచింది.

**ఆంక్షల నిజమైన ప్రభావం:**
అమెరికా ఆంక్షలు వెనిజులా ప్రజలపై క్రూరంగా పడ్డాయి. మందుల కొరతా, దిగుమతుల అడ్డంకులూ, బ్యాంకింగ్ పరిమితులూ, విదేశీ చెల్లింపుల నిరోధం. వెనిజులాలో సంక్షోభం మదురో వల్ల కాదు. ఆంక్షల వల్ల ఏర్పడింది. అయినా ప్రజలు కూలలేదు. వ్యవస్థ నిలబడింది. పాఠశాలలు నడిచాయి. ఆహార పంపిణీ కొనసాగింది. ఇది దేశ శక్తి కాదు. ప్రజల సంకల్పం.

**అమెరికా అంతర్గత సంక్షోభం:**
అమెరికాలో తయారీ రంగం క్షీణిస్తోంది, ద్రవ్యోల్బణం పెరుగుతోంది, అప్పులు భారంగా మారుతున్నాయి, ప్రజలు "జీతం నుంచి జీతం వరకు" జీవిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో విదేశీ శత్రువులను సృష్టించడం, పాలకుల 'రాజకీయ ముసుగు' గా గ్రహించాలి. వెనిజులా సులభమైన లక్ష్యంగా దొరికిపోయింది.

**ఎప్‌స్టీన్ ఫైల్స్ – మీడియా యుద్ధం:**
ఎప్‌స్టీన్ పత్రాల్లో ట్రంప్‌పై తీవ్రమైన ఆరోపణలు రావడం వాస్తవం. ప్రధాన మీడియా దృష్టిని ఆకర్షిస్తోంది. వెనిజులా నాటకీయ ఆపరేషన్ కథనం పూర్తిగా దృష్టి మళ్లింపు చర్య అని చెప్పలేం. కానీ, విదేశాంగ సాహసాలు తరచుగా దేశీయ సంక్షోభాన్ని కప్పిపుచ్చుతాయి. ఇది ఆధునిక రాజకీయ వ్యూహం.

**ప్రపంచ ప్రతిఘటన ఎందుకు పెరుగుతోంది?**
బ్రెజిల్, మెక్సికో, చిలీ, కొలంబియా, చైనా, రష్యా, స్పెయిన్, నార్వే వంటి దేశాలు అమెరికా జోక్యాన్ని ఖండించాయి. ఇది మదురో కోసం కాదు. దేశాల స్వాధీన హక్కుల కోసం. ఒక దేశ అధ్యక్షుడిని బలవంతంగా తీసుకెళ్లడం ప్రపంచ క్రమాన్ని విచ్ఛిన్నం చేస్తుంది.

**భారతదేశానికి పాఠం:**
భారత్ బ్రిక్స్?లో భాగం. డాలర్ ఆధిపత్యంపై ఎక్కువగా ఆధారపడితే భవిష్యత్తులో ఆంక్షల ప్రమాదం ఎదురవుతుంది. స్వావలంబనా, ప్రజా సంక్షేమం, బహుళ ధ్రువ ప్రపంచం అవసరం.

**వెనిజులా సందేశం:**
గోడలపై కనిపించిన వాక్యం నిజం: "మదురో మా అధ్యక్షుడు." ఇది వ్యక్తి కోసం కాదు. ప్రజల స్వయంకల్పన కోసం. డ్రోన్లు ప్రజల సంకల్పాన్ని చంపలేవు. ఆంక్షలు ప్రజల గౌరవాన్ని తొలగించలేవు. డాలర్లు ప్రజల ఐక్యతను కొనలేవు.

**ప్రపంచం ముందు ఉన్న ఎంపిక:** ఒకవైపు, డాలర్ సామ్రాజ్యం, కార్పొరేట్ లాభం, సైనిక ఆధిపత్యం. మరో వైపు, సార్వభౌమత్వం, సామాజిక హక్కులూ, ప్రజల ఐక్యతా. ఈ పోరాటం వెనిజులాది మాత్రమే కాదు. ఇది మనందరిదీనూ.

**మార్క్స్ చివరి హెచ్చరిక**
"కార్మికులు కోల్పోయేది సంకెళ్లు మాత్రమే. గెలుచుకోవాల్సింది ప్రపంచం." వెనిజులా ఈ మాటను భూమిపై నిలబెట్టి చూపిస్తోంది. అది పడిపోలేదు. అది నిలబడింది. అదే భవిష్యత్తు రాజకీయాలకు అసలు సవాలు.

ఆర్కే వెంకట్
8096480227

# పచ్చని ద్వీపంపై పగబట్టిన అగ్రదేశం


ఇతర దేశాలను కొనుగోలు చేయడం, వీలుకాకుంటే ఆక్రమించుకోవడం అమెరికాకు వెన్నతో పెట్టిన విద్య.అమెరికా గత చరిత్రను పరిశీలిస్తే ఈ వాస్తవం అవగతమవుతుంది. 50 రాష్ట్రాల అమెరికాలో అలాస్కా రాష్ట్రం అతి పెద్దది. అలాస్కాను 1867లో రష్యా నుండి అమెరికా కొనుగోలు చేసింది. అమెరికాలో అత్యధిక జనాభా గల రాష్ట్రమైన కాలిఫోర్నియాను గతంలో మెక్సికోపై దాడి చేసి అమెరికా వశపరచుకుంది. నెవాడా, ఉటా, అరిజోనా, మరియు న్యూ మెక్సికో వంటి రాష్ట్రాల భూభాగాలు కూడా మెక్సికో నుంచి అమెరికాకు బదిలీ చేయబడ్డాయి. ఇంతే కాకుండా ఫ్రాన్స్ నుంచి లూసియానా, స్పెయిన్ నుంచి ఫ్లోరిడా ను అప్పట్లో అమెరికా మిలియన్ల డాలర్లను వెచ్చించి,కొనుగోలు విషయం విదితమే. తన సార్వభౌమత్వానికి,భద్రతకు సవాలుగా భావించే భూభాగాలను అమెరికా కొనడమో,సైనిక చర్య ద్వారా స్వాధీనం చేసుకోవడమో ఇప్పటి వరకు జరిగిన తతంగం.19 వ శతాబ్దంలో కొనసాగించిన రాజ్య విస్తరణ కార్యక్రమాన్ని 21 వ శతాబ్దంలో కూడా కొనసాగించాలని అమెరికా ఉవ్విళ్లూరుతున్నది. గ్రీన్ లాండ్‌ను ఆక్రమించాలన్న అమెరికా ఆకాంక్ష ఇందులో భాగమే.

**ట్రంప్ లాంటి వ్యక్తిని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అమెరికా పౌరులే కాదు, స్వయంగా రిపబ్లికన్ పార్టీ సభ్యులే పశ్చాత్తాప పడుతున్నారు. అమెరికా గ్రీన్ లాండ్‌పై సైనిక చర్యకు పాల్పడి, ఆక్రమించుకుంటే ప్రపంచ పరిణామాలు ఎలా ఉంటాయో ఊహించలేం.**

డెన్మార్క్ ఒక సార్వభౌమత్వ దేశం. నార్వే, స్వీడన్ దేశాలతో పాటు డెన్మార్క్ కూడా స్కాండినేవియన్ దేశంగానే పరిగణించబడుతున్నది. డెన్మార్క్ రాజ్యం స్వీడన్ జర్మనీ తో భూ సరిహద్దును ,స్వీడన్,నార్వే దేశాలతో సముద్ర సరిహద్దులను కలిగి ఉంది. డెన్మార్క్ లో అనేక ద్వీపాలున్నాయి. ఇందులో " గ్రీన్ లాండ్ "ప్రపంచంలో అతి పెద్ద ద్వీపం. ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలోని గ్రీన్ లాండ్ ప్రస్తుతం చర్చనీయాంశం గా మారింది. గ్రీన్ లాండ్ ను స్వాధీనం చేసుకోవాలనే డోనాల్డ్ ట్రంప్ అనుచిత నిర్ణయమే ఇందుకు కారణం. ప్రపంచంలో అతి తక్కువ జనసాంద్రత గల గ్రీన్ లాండ్ జనాభా సుమారు 57 వేల వరకు ఉండవచ్చని అంచనా. ఆర్కిటిక్,ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రాల మధ్య ప్రపంచంలో అతి పెద్ద ద్వీపంగా గ్రీన్ లాండ్ మనుగడ సాగిస్తున్నది.గ్రీన్ లాండ్ లో అధిక భాగం ఆర్కిటిక్ ప్రాంతంలో ఉంది. ఇది ఉత్తర అమెరికాలో భాగం.డెన్మార్ ఉత్తర యూరప్ లో ఉంది. ఉత్తర అమెరికాలోని గ్రీన్ లాండ్ ఉత్తర ఐరోపాలో గల డెన్మార్క్ దేశం లో ఒక స్వతంత్ర స్వయం ప్రతిపత్తి గల ద్వీపంగా కొనసాగుతున్నది. 1953 వ సంవత్సరంలో గ్రీన్ లాండ్ డెన్మార్క్ లో విలీన చేయబడి, 1979 లో స్వయం ప్రతిపత్తి గల ప్రాంతం గా స్వీయ పాలన చేసుకుంటున్నది. గ్రీన్ లాండ్ రక్షణ బాధ్యత డెన్మార్క్ దే. ఇందులో ఇతర దేశాలకు ఎలాంటి ప్రమేయం లేదు. 400 లకు పైగా ద్వీపాలు గల డెన్మార్క్ లో గ్రీన్ లాండ్ కు ప్రత్యేక స్థానముంది. గ్రీన్ లాండ్ భూ సరిహద్దులు లేని ద్వీపం. ఈ ద్వీపం కెనడా, ఐస్ లాండ్, నార్వే లతో సముద్ర సరిహద్దులను కలిగి ఉంది.రంగు రంగుల రమణీయ ప్రకృతి దృశ్యాలతో అలరించే గ్రీన్ లాండ్ ఒక అద్భుతమైన ద్వీపం. ఇక్కడ వేసవి కాలంలో రాత్రి ఉండదు. 24గంటలూ పగలే. ఆర్కిటిక్ వలయంలో ఎనిమిది దేశాల భూభాగాలున్నాయి. ఆర్కిటిక్ వలయంలో అతి పెద్ద దేశం రష్యా. గ్రీన్ లాండ్, ఫిన్లాండ్,ఐస్లాండ్,నార్వే రష్యా స్వీడన్, అమెరికాలోని అలాస్కా,డెన్మార్క్ లోని గ్రీన్ లాండ్ లు ఆర్కిటిక్ వలయంలో భూభాగాలను కలిగి ఉన్నాయి. రష్యా ఆర్కిటిక్ వలయానికి దగ్గర్లో ఉన్న దేశం. అమెరికా తో పాటు ఇక్కడ రష్యాకు కూడా సైనిక స్థావరాలున్నాయి. 32 సభ్య దేశాలు గల నాటోకు, 27 దేశాల యూరోపియన్ యూనియన్ కు "గ్రీన్ లాండ్" ఒక వ్యూహాత్మక ప్రాంతం. గ్రీన్ లాండ్ గగన తలం,ఆర్కిటిక్ సర్కిల్ అమెరికా భవిష్య భద్రతకు అవసరం.గ్రీన్ లాండ్ లోని ఖనిజ సంపద,ఇతర సహజ వనరుల దృష్ట్యా గ్రీన్ లాండ్ పై అమెరికా కన్నుపడింది. గ్రీన్ లాండ్ ను ఆక్రమించుకోవాలనే దుర్బుద్ధి కలిగింది. అమెరికాకు నాటో దేశాలు ప్రస్తుతం మిత్ర దేశాలుగా కొనసాగుతున్నప్పటికీ భవిష్యత్తులో గ్రీన్ లాండ్ జలాల్లో నాటో విన్యాసాలు జరపకుండా కేవలం తమ భద్రత దృష్ట్యా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడమే అమెరికా ధ్యేయంగా కనబడుతున్నది.డెన్మార్క్ దేశం నాటో మరియు ఈయూ లో సభ్యత్వ దేశంగా కొనసాగుతున్నందున డెన్మార్క్ లో అంతర్భాగమైన గ్రీన్ లాండ్ ను కూడా సహజంగా నాటో మరియు యూరోపియన్ దేశాల్లోను భాగస్వామిగానే పరిగణించవలసి ఉంటుంది. డెన్మార్క్ నియంత్రణ లోని గ్రీన్ లాండ్ తన దేశ భద్రతకు అత్యంత అవసరమని, గ్రీన్ లాండ్ ను అమ్మకానికి పెట్టాలని లేకపోతే సైనిక చర్య ద్వారా తాము గ్రీన్ లాండ్ ను స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం హాస్యాస్పదమైనా, ఇది అత్యంత ఆందోళన కలిగించే అంశంగా మారింది.ఒకవైపు రష్యా వలన గ్రీన్ లాండ్ కు ముప్పు పొంచి ఉందంటూనే, మరోవైపు



గ్రీన్ లాండ్‌ను ఆక్రమించుకుంటామని ట్రంప్ హెచ్చరించడం అమెరికా ద్వంద్వ ప్రమాణాలకు అద్దం పడుతున్నది. ఇతర దేశాల భూభాగాలపై బరితెగించి విరుచుకు పడడం అమెరికా తెంపరితనాన్ని, సామ్రాజ్యవాద విస్తరణ వైఖరిని చాటి చెబుతున్నది. గ్రీన్ లాండ్ స్వాధీనానికి సహకరించని దేశాలపై 10శాతం సుంకాలను విధించడం పట్ల ఈయూ దేశాలు తీవ్రంగా గర్హిస్తున్నాయి. అమెరికా చర్య పట్ల బ్రిటన్,ఫ్రాన్స్ ప్రధానులు బాహాటంగానే ట్రంప్‌ను విమర్శించడం జరిగింది. ఇప్పటికే స్వీడన్,నార్వే, ఫిన్లాండ్,నెదర్లాండ్,జర్మనీ,ఫ్రాన్స్,బ్రిటన్ లు తమ బలగాలను గ్రీన్ లాండ్ రక్షణ కోసం అక్కడికి తరలించాయి. తన మిత్ర దేశాల పైనే ట్రంప్ మండిపడడం ప్రతీకార సుంకాలు విధించడం ఆశ్చర్యకరం. ట్రంప్ తో చెలిమి నిప్పుతో చెలగాటమన్న నిజాన్ని నాటో దేశాలు గుర్తించాయి. అమెరికా లేకపోతే నాటో లేదని ట్రంప్ ఇదివరకే స్పష్టం చేసారు. నాటో లేకుండా చేయడమే ట్రంప్ ధ్యేయంలా కనిపిస్తున్నది. ట్రంప్ పోకడలు రష్యా,చైనా లకు లబ్ధి చేకూర్చగలవు. నాటో విచ్ఛిన్నత వలన రష్యా మరింత ఉత్సాహంతో ఉక్రెయిన్ పై విరుచుకుపడి స్వాధీనం చేసుకునే అవకాశాలను తోసిపుచ్చలేం. ట్రంప్ లాంటి వ్యక్తిని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అమెరికా పౌరులే కాదు, స్వయంగా రిపబ్లికన్ పార్టీ సభ్యులే పశ్చాత్తాప పడుతున్నారు. అమెరికా గ్రీన్‌లాండ్‌పై సైనిక చర్యకు పాల్పడి, ఆక్రమించుకుంటే ప్రపంచ పరిణామాలు ఎలా ఉంటాయో ఊహించలేం. నోబెల్ శాంతి బహుమతి దక్కలేదనే అక్కసుతో రగిలి పోతున్న ట్రంప్ ఇక మీదట శాంతి ప్రయత్నాలు చేయబోనని పేర్కొనడం హాస్యాస్పదం. అడుగడుగునా సామ్రాజ్యవాదం, దురహంకారం వంటి మానసిక ఉద్వేగాలతో ఊగిపోతున్న ట్రంప్ శాంతి దూత కాదు,యుద్ధోన్మాది మాత్రమే.



సుంకవల్లి సత్తిరాజు
మొ : 9704903463
తూ. గో.జిల్లా

# సర్వాంగసుందరంగా కుడి కుంట చెరువులు తీర్చిదిద్దుతా : అరికపూడి



**శేరిలింగంపల్లి, జనవరి 21 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధి మసీదుబండ కుడికుంట చెరువునుండి హెరిటేజ్ చౌరస్తా వరకు 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నిర్మిస్తున్న వరదనీటి కాల్వ నిర్మాణం పనులను శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి మాట్లాడుతూ కుడికుంట చెరువునుండి హెరిటేజ్ చౌరస్తావరకు 2 కోట్ల రూపాయలతో వరద నీటి కాల్వ నిర్మాణం కొనసాగుతుందని, వరద నీటికాల్వ నిర్మాణం పనుల విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అరికెపూడి పిలుపునిచ్చారు. ప్రతి వర్షానికి వరదనీరు కాలనీలను ముంచెత్తడం జరుగుతుందని, దీనికి విరుగుడుగా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు చేపడుతున్నామని అరికపూడి వివరించారు. వరదనీటి కాల్వ నిర్మాణంవల్ల ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుందని, రాబోయే వర్షాకాలంలోపు పనులు పూర్తిచేయాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు అరికపూడి సూచించారు. ఏ సమస్య అయినా తనదృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని అధికారులకు అరకపూడి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గులో మద్యంపై యుద్ధం

**ఎంతటి వ్యక్తులైనా వెనక్కి తగ్గే ప్రసక్తి లేదు**

**బెల్టు షాపులను తరిమికొట్టి తీరుతాం**

**నా గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి**

**కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ ధీమా**

**బెల్టు షాపుల రహిత గ్రామంగా తీర్మానం**



**కొందుర్గు, జనంసాక్షి :** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రం చారిత్రాత్మక నిర్ణయానికి వేదికైంది. గ్రామాన్ని 'బెల్టు షాపుల రహిత గ్రామం'గా తీర్చిదిద్దేందుకు గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు నడుం బిగించారు. మద్యపాన మహమ్మారి వల్ల సామాన్య కుటుంబాలు చితికిపోతున్నాయని, యువత పెడదోవ పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ క్షేమం కోసం నేను తీసుకున్న ఈ నిర్ణయంలో ఎటువంటి రాజీ లేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎవరు ఒత్తిడి తెచ్చినా కొందుర్గులో బెల్టు షాపుల నిర్మూలన జరిగి తీరుతుంది అని గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ గంభీరంగా ప్రకటించారు.

గ్రామంలో అధికారికంగా ఉన్న రెండు వైన్ షాపులకు అదనంగా 20కి పైగా బెల్టు షాపులు నడుస్తుండటంపై సర్పంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ వ్యాపారాల వల్ల సామాన్యుల బతుకులు ఆగం అవుతున్నాయని ఆవేదన చెందారు. బెల్టు షాపులను తొలగించే క్రమంలో తనపై రాజకీయంగా లేదా ఇతర మార్గాల్లో ఒత్తిళ్లు వచ్చే అవకాశం ఉందని, అయితే వేటికీ భయపడకుండా ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు. వీధికో బెల్టు షాపు వెలవడంతో గ్రామంలో మద్యం ఏరులై పారుతోంది. సుమారు 20కి పైగా బెల్టు షాపులు యథేచ్ఛగా కొనసాగుతూ సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఈ పరిస్థితిని అరికట్టాలని గ్రామ సభలో గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

**పంచాయతీలో ప్రతిజ్ఞ**

తీర్మానం చేసిన వెంటనే సర్పంచ్ ప్రభాకర్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులతో కలిసి నేరుగా వైన్ షాపుల వద్దకు వెళ్లారు. బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయవద్దని యజమానులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామస్తులందరితో మద్యానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

**తహశీల్దార్‌కు వినతి పత్రం**

గ్రామస్తుల నిర్ణయానికి ప్రభుత్వ మద్దతు కోరుతూ, బెల్టు షాపులను శాశ్వతంగా మూసివేయించాలని కొందుర్గు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రయోజనాల కోసం సర్పంచ్, గ్రామస్తులు తీసుకున్న ఈ చొరవపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఇతర గ్రామాలకు కొందుర్గు ఒక ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడు తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేఖ, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు,వివిధ యువజన సంఘం సభ్యులు,గ్రామ యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కీసర బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్**



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి), జనవరి 21 :** కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగువార్, కూషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, ఆర్డీఓ రాజేష్, ఆలయ కమిటీ చైర్మన్ తటాకం వెంకటేశ్, ఈవో సుధాకర్ రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు జరిగే బ్రహ్మోత్సవాలు, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున క్యూ లైన్లు, పార్కింగ్, ఆర్టీసీ బస్సులు, పోలీస్ బందోబస్తు పెంచాలని సూచించారు. వైద్య సిబ్బంది, అగ్నిమాపక వాహనాలు, త్రాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దే సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్

**అభినందించిన సిపి డాక్టర్ రమేష్**

**శేరిలింగంపల్లి, జన వరి 21 (జనంసాక్షి) :** కొన్ని ప్రత్యేక కేసులలో బాధితులు పోలీస్ స్టేషన్ కు రాకున్నా పోలీసుల సమాచారాన్ని సేకరించి ఎఫ్ఐఆర్ నమోదుచేసే ఓ విప్లవాత్మక ముందడుగుకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధి దుండిగల్ పోలీసులు శ్రీకారం చుట్టారు.

ఈ నేపథ్యంలో దుండిగల్ ఇన్స్పెక్టర్ పి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి గాగిల్లాపూర్ గ్రీన్ వుడ్స్ విల్లాలో మంగళవారం రాత్రి దొంగతనం జరిగిందని తుమ్మలపల్లి నాగేందర్ కృష్ణ చైతన్య ఫిర్యాదు చేయడం జరిగిందని, దీంతో బుధవారం ఉదయం 10 గంటలకు దుండిగల్ పోలీసులు బాధితుడు ఇంటి వద్దకు వెళ్లి పరిస్థితులను సమీక్షించగా ఇంటి వెనక డోర్ పగలగొట్టి ఉండడంతోపాటు బీరువా లాకర్ కూడా తెరిచి ఉందని, అందులో నుండి 10 గ్రాముల బంగారం, 5వేల నగదుకూడా చోరీకి గురైందని వివరించ దంతో ఘటనా స్థలంలోనే క్రైమ్ నెంబర్ 56/2026 యు/ఎస్ 331(4)305 బి.ఎన్.ఎస్ చట్టం క్రింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని ఫిర్యాదుదారుడికి ఎస్ఐ రామ్మోహన్ అందజేశారు.



**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్ ప్రత్యేక అభినందన :**

దుండిగల్ ఇన్స్పెక్టర్ పి సతీష్, సిబ్బందిని సైబరాబాద్ సిపి డాక్టర్ ఎం. రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. నేరం జరిగినవెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే, సంబంధిత పోలీస్ అధికారి బాధితుడి నివాసానికి, సంఘటన స్థలానికి లేదా బాధితుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకుని ఫిర్యాదు స్వీకరిస్తారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దాని ప్రతిని బాధితులకు వారి ఇంటి వద్దే అందజేస్తా రన్నారు. వివిధ కేసుల్లో బాధితులైన మహిళలు, చిన్నారులు ఇకపై పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండానే, వారి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిందన్నారు.

మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, చైన్ స్నాచింగ్, దోపిడీ, రాబరీ, దకాయిటీ, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో ఈ కొత్త స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్‌పీ) అమల్లో ఉంటుందన్నారు. బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తి పరమైన సేవలు అందించడమే లక్ష్యమని అని సిపి పేర్కొన్నారు. ఈ కొత్త విధానం బాధితులకు అదనపు మానసిక ఒత్తిడి, భయం, ట్రామా తప్పించడానికి రూపొందించబడిందన్నారు. బాధితులు లేదా వారి తరపున ఎవరైనా 100 లేదా 112 అత్యవసర నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే సరిపోతుందని, వెంటనే సంబంధిత పోలీసులు లేదా జీరో ఎఫ్ఐఆర్ సందర్భంలో ఏ పోలీసు అధికారి అయినా బాధితుల వద్దకు చేరుకుని ఫిర్యాదు రాసుకుంటారు. బిఎనసస్ సెక్షన్ 180, 183 ప్రకారం బాధితుల వాంగ్మూలాలు (స్టేట్‌మెంట్లు) అక్కడే నమోదు చేయడం జరుగుతుందని, అదే సమయంలో క్రైమ్ సీన్‌ను సురక్షితం చేసి, ఆధారాలు సేకరిస్తారని వివరించారు.

# ఉప్పల్ ఓల్డ్ విలేజ్‌లో కోటి 25 లక్షలతో సీసీ రోడ్, నిర్మాణ పనులు



**ఉప్పల్, జనవరి 21 (జనంసాక్షి):** ఉప్పల్‌లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో కోటి 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు పరిశీలించారు. ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్‌తో కలిసి ఓల్డ్ భరత్ నగర్‌లోని మాల్ మైసమ్మ దేవాలయం ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.త్వరలోనే ఉప్పల్ డివిజన్‌లోని మిగత ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న ఓపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాయల శీను, లింగంపల్లి రామకృష్ణ, మహంకాళి రాజు, తెలకల మోహన్ రెడ్డి, సల ప్రభాకర్ రెడ్డి, పోగుల సోమ్ రెడ్డి, కాయల చందు, బోరంపేట రాము, బొరంపేట రవి, పండ్ల మల్లేష్, పుల్లల నరేష్, కావాలి హరి, పండ్ల లావణ్య, పండ్ల అమరావతి, కావలి రాము, రంగుల శేఖర్, పండ్ల శ్రీకాంత్ శివాజీ ,బరంపేట అఖిల్, బన్నీ ,పూజారి హనుమంతు,మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ డివిజన్‌లో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**




**రాజేంద్రనగర్,జనవరి21(జనంసాక్షి) :** అత్తాపూర్ డివిజన్‌లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అత్తాపూర్ డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి బిజెపి కార్యకర్తలు అందరూ సంఘటితంగా ఏకమే భాజపాను అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేయాలని అన్నారు.గత ఎంపీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో, ముఖ్యంగా అత్తాపూర్ డివిజన్?లో అత్యధిక మెజార్టీ వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, కార్పొరేటర్ లో తోకల శ్రీనివాస్ రెడ్డి, సంగీత ,కొమురయ్య, కాడెం సుధాకర్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్, స్టార్ రాజు, వెంకట్ రెడ్డి, శశికాంత్ శర్మ, సోల్కర్ రెడ్డి , గుర్ప్రీత్ సింగ్, నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు మన నుండే మొదలుపెట్టాలి

**ప్రజలకు ఆదర్శంగా ఉండేందుకు కృషి చేద్దాం**

**నిబంధనలు తెలియచేసిందుకు మీడియా కృషి చేయాలి**

**అరైవ్ అలైవ్ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ ఆర్ గోవింద్ రెడ్డి**



**బోడుప్పల్-జనంసాక్షి :** మన ప్రాణాలను కాపాడుకోవడానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మన నుండే మొదలు పెట్టాలని అప్పుడే మనం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తామని మేడిపల్లి సీఐ ఆర్ గోవింద్ రెడ్డి అన్నారు. బుధవారం మేడిపల్లి పోలీసు స్టేషను లో ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహిస్తున్న "అలైవ్ అరైవ్" కార్యక్రమం 6 వ రోజు మీడియా - పోలీసుల పాత్ర పై నిర్వహించిన సమావేశంలో సీఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ నేడు ట్రాఫిక్ నిబంధనలు పాటించని కారణంగా అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు.వాహనాలు నడిపే సమయంలో వాడే హెల్మెట్, సీటు బెల్ట్ వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని సూచించారు.సమాజాన్ని చైతన్య పరచడంలో మీడియా పాత్ర చాల కీలకమైనదని అందుకే మొదట ట్రాఫిక్ నిబంధనలు పాటించే అంశంలో మనం అందరికీ ఆదర్శంగా నిలిచేలా మన ప్రవర్తన ఉండాలని దానికి మీడియా మిత్రులు ఖచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించేందుకు ఈ రోజు నుండే బాధ్యత తీసుకోవాలని అన్నార.ఈ కార్యక్రమం మేడిపల్లి ఎస్ఐలు కె.కిష్టయ్య, ఉదయ్ భాస్కర్, శివకుమార్, తిరుపతయ్య,మీడియా ప్రతినిధులు మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కల్మారి ఎల్లయ్య, అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.సుందర్,కోశాధికారి మరాటి మల్లేష్, మాజీ కోశాధికారి రాములు యాదవ్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, సహాయకార్యదర్శి చిన్నం మధు,సభ్యులు జంగా నరేందర్, జె.భగీరథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల్లో ఆదరణ ఉండే నాయకులకే పార్టీ టిక్కెట్లు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**




**శామీర్‌పేట్, జనవరి 21(జనంసాక్షి) :** సర్వే ఆధారంగా ప్రజల్లో గుర్తింపు ఉన్న నాయకు లకు పార్టీ టిక్కెట్లు దక్కుతాయన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో అలియాబాద్ చౌరస్తాలోని శుభం ఫంక్షన్ హాల్లో మేడ్చల్ నియోజకవర్గంలోని ఎల్లంపేట్, మూడు చింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి,రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొనగా అతిథులుగా మేడ్చల్ డిసిసి ప్రెసిడెంట్ వజ్రేష్ యాదవ్,మాజీ డిసిసి ప్రెసిడెంట్ హరివర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి,టీపీసీసీ జనరల్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి, బోడుప్పల్,జవహర్ నగర్ మాజీ మేయర్లు అజయ్ యాదవ్,శాంతి కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్,రాపోలు రాములు,వేణుగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీల పార్టీ అధ్యక్షులు రమేష్, వెంకటేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ శ్రేణుల్లో జోష్ కనబడు తుందని కార్యకర్తలనిద్దేశించి అన్నారు.150ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్..తెలంగాణ కలను సాకారం చేసిన పార్టీ కాంగ్రెసని పార్టీ కోసం కష్టపడే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. సర్వే ఆధారంగా ప్రజల్లో ఉండే నాయకులకే, గెలుపు అవకాశాలు ఉన్నవారికే పారదర్శకంగా పార్టీ టికెట్ దక్కుతుందని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపాలిటీల ఇంచార్జిగా నన్ను నియమించారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టేలా అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దామని భరోసా ఇచ్చారు.

మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని గెలి పించండి.ఇక్కడి ప్రజల సమస్యల కోసం నా కార్యాలయంలో ప్రత్యేకంగా ఇద్దరు ముగ్గురు సిబ్బందిని ఏర్పాటు చేస్తానని ఎన్నికల కోసం వచ్చి పోయేటోన్ని కాదు మాటిస్తే కట్టుబడి పనిచేస్తా అన్నారు. అధికారంలో ఉన్న పార్టీని ఆదరిస్తే పేదవాళ్ళకు మేలు జరుగుతుందన్నారు. మీకు ఏమి కావాలన్నా నన్ను కలవొచ్చని, నాకు నల్లగొండ ఎట్లనో మీరు కూడా అట్లనే అని పేర్కొన్నారు. మీ ఏ సమస్యలు ఉన్న సీనియర్ మంత్రిగా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా. ఈ ఐదేళ్ళు, వచ్చే ఐదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ధీమాగా చెప్పారు.బిఆర?స్ అధికారంలోకి రావడం అనేది కలన్నారు. కేటీఆర్ కామెంట్స్ పెద్ద జోక్. పార్లమెంట్ లో ఒక్క సీటు రానోడు అధికారం లోకి ఎలా వస్తాడని ప్రశ్నించారు.సర్పంచ్ ఎన్నికల్లో 70శాతం మా సర్పంచులు,10శాతం మా పార్టీ రెబల్స్ గెలిచారన్నారు.పార్టీ గుర్తుతో జరిగే మున్సి పల్ ఎన్నికల్లో 10శాతమైన గెలవాలని కేటీఆర్ కు సవాల్ విసిరారు.కవిత అడిగిన ప్రశ్నలకు బి ఆర్ ఎస్ నేతలు ముందుగా సమాధానం చెప్పాలన్నారు.ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి పాలక పక్షాన్ని ప్రశ్నిస్తాడని అనుకున్నాం.వచ్చి మూడు నిమిషాలు కూడా లేదు ఆయన చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెర వేరుస్తున్నాం..పేద ప్రజలకు మేలు జరిగేది కాంగ్రెస్ పార్టీ వల్లనే అని గుర్తు చేశారు.సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి మానవీయ పథకాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరమణ రెడ్డి, జగన్నాథం, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపిలో సీటు సాధించిన విద్యార్థికి ఆర్థిక చేయూత

**ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి**



**తాండూరు, జనవరి 21(జనంసాక్షి)** ఫిజియోథెరపిలో సీటు సాధించిన విద్యార్థికి ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత నందించారు. బషీరాబాద్ మండలం బద్లాపూర్ గ్రామానికి చెందిన పాత్రికేయుడు విజయ్ కుమార్ కుమారుడు శరత్ చంద్ర ఫిజియో థెరపీ (బి.పి.టి)లో సీటు సాధించారు. చదువు కొనసాగించడానికి ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలుసుకొని ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి 21వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యలో ఉన్నత అవకాశాలు సాధించి ఆర్థిక ఇబ్బంది ఉన్న విద్యార్థులకు మేము అండగా ఉంటామని. ఆర్థిక ఇబ్బందులు వారి విద్యకు ఆటంకం కారదని,ఎల్లపుడు తాము పేదవిద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు.దీంతో కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
22 జనవరి 2026

# మార్చి నెలలోపు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్
- సమస్యలు పరిష్కరించకపోతే మరో ఉద్యమం తప్పదు
- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 21 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందజేయడంలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం టీఎన్జీవోల ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ క్యాలెండర్లను రాష్ట్ర అధ్యక్షులు జగదీశ్వర్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ లతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలోని ఉద్యోగులు అధికారుల సమన్వయంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని అక్కడక్కడ కొందరు ఉద్యోగుల నిర్లక్ష్యమే అందరికీ చెడ్డ పేరు తెచ్చేలా చేస్తుందని నిర్లక్ష్యాన్ని విడనాడి క్రమం తప్పకుండా విధులకు హాజరై ప్రభుత్వం ఉద్యోగిగా మనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలన్నారు, ఉద్యోగుల సమస్యలు నా దృష్టికి తెచ్చిన వెనువెంటనే వీలైనంతవరకు పరిష్కరిస్తున్నానని ఇటీవలే పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు కూడా అర్హతను బట్టి నియామకం చేశామని ఏవైనా పెండింగ్ లో ఉన్న సమస్యలు వీలైనంతత్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. అంతకుముందు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న బకాయిలు రావలసిన కరువు భత్యం మరియు




పిఆర్సి ఫిట్మెంట్ ఈ సంవత్సరం మార్చి నెలలోపు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తాము దాచుకున్న డబ్బులు జిపిఎఫ్ ఇతరత్రా ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న బకాయిలు సమయానికి రాక ఉద్యోగుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వారు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రశ్నించక తప్పదని అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల సాధన పట్ల టీఎన్జీవోల పాత్ర గొప్పదని ఉద్యోగులకు రావలసిన న్యాయమైన కోరికలు సాధించడంలో వారి ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయని తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ ఉద్యోగుల సహనాన్ని బలహీనతగా భావించొద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి గమనిస్తూనే సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చి ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు తెస్తున్నది టీఎన్జీవోలని అన్నారు. టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు ప్రభుత్వ వద్ద పెండింగ్లో ఉన్న బకాయిల కారణంగా ఆర్థికపరంగా కుటుంబాలు అనారోగ్యంతో విచ్ఛినమవుతున్నాయని తదుపరి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని ఇప్పటికైనా ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడనాడి వారి న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో పారదర్శకత పాటిస్తూనే ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తామని సమస్యలు పరిష్కరించకపోతే మరో ఉద్యమం తప్పదని తెలియజేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, రాష్ట్ర సహాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి సత్యనారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శి మినికే రాజ్ కుమార్, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుమన్, శేఖర్, శ్రీనివాస్, అగ్రికల్చరల్ ఉద్యోగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి, టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజాలుద్దీన్, అర్షద్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శి శివాజీ, కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, ఆఫీస్ సెక్రెటరీ సలీం, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, మెదక్, రామయంపేట్, అల్లాదుర్గ్, నర్సాపూర్, ఏడుపాయల వనదుర్గ, చేగుంట యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు ఆరేళ్ల రామా గౌడ్, అనుముల ప్రభాకర్, ధర్మాచందర్, రాకేష్, ప్రశాంత్, విజయ్, సందీప్, నిఖిల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాయితి సంతోష్, చంద్రహాస్, శ్రీకాంత్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, క్లాస్ ఫోర్త్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జలగం ప్రసాద్, రిజ్వాన్ అలీ, వివిధ డిపార్ట్మెంట్ ఫోరంల అధ్యక్ష కార్యదర్శులు శ్రీ హర్ష, శేఖర్, సంగమేశ్వర్, మంజుల, లింగమూర్తి, సాయి, లింగప్ప, లైబ్రరీ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు శంకర్ యాదగిరి లతోపాటు జిల్లాలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

## 31.70 కోట్ల తో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్, జనవరి 21 (జనం సాక్షి) :** సంగారెడ్డి మున్సిపాలిటీలో 31.70 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధి లోని 13 వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.31.70 కోట్ల హెచఎవతీతీచండిఏ, యు ఐ డి ఎఫ్ నిధుల తో సంగారెడ్డి మున్సిపాలిటీ లో పలు వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైన్లతో పాటు 3 కోట్ల రూపాయల తో రాజీవ్ పార్క్ సుందరీకరణ, 2 కోట్లతో రాజంపేట నుండి ఈద్గా వరకు ఫిల్టర్ బెడ్ రోడ్ నిర్మాణానికి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు వివిధ అభివృద్ధి పనుల కోసం శ్రీకారం చుట్టారని అన్నారు ఎక్కడ లేని విధంగా అభివృద్ధి పనులకు జరుగుతున్నాయని అన్నారు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోంగుల రవి, అశోక్ రెడ్డి, కూన సంతోష్, షఫీ హాఫీజ్, కిరణ్ , డాక్టర్ మధు, శ్రీశైలం, తులసి రామ్, శ్రీకాంత్ గౌడ్, సతీష్, నాయకులు పాల్గొన్నారు.

## రైతుల వద్ద అదనంగా డబ్బులు వసూలు చేయటం దుర్మార్గం



**సంగారెడ్డి టౌన్, జనవరి 21 (జనం సాక్షి) :** ఉమ్మడి మెదక్ జిల్లాలో రైతుల నుండి రుణాల రినివల్ అదనంగా 1% డబ్బులు వసూలు చేస్తున్న డీసీసీబీ వారిపై చర్యలు తీసుకోవాలని రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. బుధవారం రైతు సంగం ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పాండు కి వినతి పత్రం. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి అదనంగా 1% డబ్బులు వసూలు డీసీసీబీ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా లో ఇప్పటికే రైతులు పంటలు నష్ట పోయి తీవ్ర ఇబ్బందులలో ఉన్నారని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా ఆర్ బి ఐ, నాబార్డ్ నిబంధనలు అతిక్రమిస్తూ జిల్లాలో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న వారిపై విచారణ జరిపి,చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అదనంగా వసూలు చేసిన సుమారు 8 కోట్ల రూపాయలు రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ గారు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనిచో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యస్.రమేష్ గౌడ్, నాయకులు వాజీద్ అలీ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సర్పంచులు స్వతంత్రంగా పనిచేయాలి

- గ్రామ బడ్జెట్ను సమర్థంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 21 (జనం సాక్షి) :** మహిళా సర్పంచులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, గ్రామ బడ్జెట్?ను పారదర్శకంగా, సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం బండమిదిపల్లి దుర్గాబాయి మహిళాశిశు వికాస కేంద్రములో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ ల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు ఉద్దేశించి అన్నారు. మహమ్మదాబాద్, గండీడ్, హన్వాడ, మహబూబ్ నగర్ రూరల్ మండలాలకు చెందిన నూతన సర్పంచులకు జనవరి 19 నుంచి 23 వరకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. సర్పంచుల విధులు, బాధ్యతలపై కలెక్టర్ వివరంగా చర్చిస్తూ, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని గ్రామాల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన పొందాలని సూచించారు. ఈ శిక్షణలో పంచాయతీ రాజ్ చట్టం–1993, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్పంచులకు కల్పించిన అధికారాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అందుకే సర్పంచులకు అందించిన మార్గదర్శక పుస్తకం, నియమావళిని తప్పనిసరిగా చదివి చట్టాలు, నిబంధనలు, విధానాలపై స్పష్టత తెచ్చుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలో గ్రామ సభ అత్యంత ముఖ్యమైన వ్యవస్థ అని పేర్కొంటూ, ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించి ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించాలన్నారు. గ్రామ సభల్లో పేదలు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. గ్రామాభివృద్ధిలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సర్పంచులకు సూచించారు. పారిశుధ్యం, తాగునీరు, హరితహారం అంశాలతో పాటు ఉపాధి హామీ పథకం కింద పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామ సంఘాల భవనాలు (యూ భవనాలు), అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు గ్రామంలోని ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత సర్పంచులదేనని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులతో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని, గ్రామ సభ అనుమతి లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకూడదని కలెక్టర్



హెచ్చరించారు. మహిళా సర్పంచులు ధైర్యంగా, స్వతంత్రంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని, బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా చేసి ఆదాయం––వ్యయాల మధ్య సమతుల్యత పాటించాలని సూచించారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ వెంకట రెడ్డి, ట్రైనీ డి పి ఓ నిఖిల, డి ఎల్ పి ఓ రామ్ మోహన్, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలి

- బాధితులకు పరిహారం అందించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 21 (జనం సాక్షి) :** ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సమావేశం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తోపాటు జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. కుల నిర్మూలన జరగాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలని, బాధితులకు సత్వరమే పరిహారం




అందించాలని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్కోర్టును ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతికి చర్యలు చేపడుతున్నట్లు, బాధితులకు పోలీస్ శాఖ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ లలో అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని, జనవరి 26వ తేదీన అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని, బాధితులకు పరిహారం ఇవ్వడంలో ఆలస్యమైతుందని, ఎవరైనా బాధితుల పిల్లలు ఉంటే వారికి విద్య, వైద్యం అందించాలని, జిల్లాలో పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆరచవతీతీచ భుజంగారావు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పైన గుంతలు పూడ్చిన పారిశుద్ధ్య కార్మికులు



**వీపనగండ్ల, జనవరి 21 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రం నుండి కల్వరాల గ్రామం వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది.ప్రయాణికుల, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీపనగండ్ల గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి,గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు గుంతలు మట్టితో పూడ్చడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి రోడ్డుపై ఉన్న గుంతలను మట్టితో పూడిపించడం జరిగిందని అన్నారు.

## ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి



**నంగునూరు, జనవరి 21 (జనం సాక్షి) :** ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ దేశ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తరచుగా వివిధ ప్రతిభా పరీక్షలను రాసేందుకు ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ , మోడల్ స్కూల్ విభాగాలలో సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష జరిగింది. ఈ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలా విభాగంలో వి.అక్షయ (జడ్పీహెచ్ఎస్ నంగునూరు) మొదటి స్థానం, వి.అక్షయ (జడ్పీహెచ్ఎస్ నర్మెట) రెండవ స్థానం, మోడల్ స్కూల్ విభాగంలో ఎస్.వెన్నెల(టీజీ ఎంఎస్ అక్కెనపల్లి) మొదటి స్థానం, టి. శ్రీకృష్ణ (టీజీఎంఎస్ అక్కెనపల్లి)రెండవ స్థానం, కేజీబీవీ విభాగంలో ఎం.గాయత్రి (కేజీబీవీ నర్మెట) మొదటి స్థానం, కె.సాహితి (కేజీబీవీ నర్మెట్ట) రెండవ స్థానం సాధించారు. విజేతలైన విద్యార్థులు ఫిబ్రవరి 2న జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారని నిర్వాహకులు జిల్లా ఆర్థిక కార్యదర్శి వై రాంగోపాల్ రెడ్డి, నంగునూరు మండల బాధ్యులు దీకొండ గోవర్ధన్ తెలిపారు. విజేతలకు కార్యక్రమానికి అతిథులుగా హాజరైన నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి, అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డి, తదితరులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బుడు రవీందర్ రెడ్డి, కొత్తపల్లి రవి, బీరకాయల తిరుపతి, దుద్దెడ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ఆధారంగానే టికెట్లు డిసైడ్ చేస్తాం

- మ్యాచ్ ఫిక్సింగ్‌లకు పాల్పడితే శాశ్వతంగా సస్పెండ్ చేస్తాం
- అభ్యర్థులను గెలిపించే భాద్యత కాంగ్రెస్ క్యాడర్ పై ఉంది
- టికెట్లురాని వారు ఆందోళన చెందవద్దు
- నామినేటెడ్ పోస్టుల్లో వారికి న్యాయం చేస్తాం
- జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ ల్లో కాంగ్రెస్ జెండా ఎగురావేస్తాం
- మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రా

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 21 (జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికల్లో సర్వే ఆధారంగానే అభ్యర్థులకు టికెట్లు డిసైడ్ చేస్తామని, ఇప్పటికే ఒకసారి సర్వే పూర్తి అయిందని, ఇంకా సర్వేలు నిర్వహిస్తున్నామని మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనం పల్లి హన్మంత రావ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నుంచి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మైనం పల్లి హన్మంత రావ్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మ్యాచ్ ఫిక్సింగ్ లకు పాల్పడితే పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని హెచ్చరించారు. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులుంటే ఈ రోజు పార్టీలో చేరిన టికెట్లు ఇస్తామన్నారు. టికెట్లు రాని సీనియర్లు ఆందోళన చెందవద్దని, వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామన్నారు.మంచి మెజార్టీ తో గెలిస్తే సీఎం తో మాట్లాడి మరిన్ని నామినేటెడ్ పోస్టులు తీసుకవస్తానన్నారు. అభ్యర్థులను గెలిపించే భాద్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికలు అయ్యే లోపు ఇతర పార్టీల నేతలతో మాట్లాడవద్దని సూచించారు. కాంగ్రెస్ దెబ్బకు హరీష్ రావ్ మెదక్ వైపు తొంగి చూడవద్దని, ఆ దిశగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెండేళ్లలో మెదక్ నియోజక వర్గ అభివృద్ధి కి వందలాది కోట్ల రూపాయల నిధులు తెచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరువతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ఇటీవల మెదక్ మున్సిపాలిటీకి రూ 85 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకొచ్చారన్నారు. ఏడుపాయల కు రూ 35కోట్లు, మెదక్ చర్చికి రూ 30కోట్లు తెచ్చామని పనులు సైతం జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్



అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ తోడుపు నూరి చంద్రపాల్, గూడూరి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్,సీనియర్ నాయకులు మ్యాడం బాలకృష్ణ, రాగి అశోక్,బొజ్జ పవన్, అరుణార్తి వెంకట రమణ,ఉప్పల రాజేష్ ముత్యాంగౌడ్, మున్నా, అఫ్జల్, దుర్గ ప్రసాద్,శంకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్,దయా సాగర్, మధు, దేవులా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం
- ముగ్గురు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు



**మంగపేట జనవరి 21(జనంసాక్షి) :** రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో పానెం ప్రకాష్ (30) మృతి చెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం మండలంలోని చుంచుపల్లి రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీ. కొత్తగూడెం గ్రామానికి చెందిన పానెం నారాయణ వాజేడు మండలంలోని జగన్నాధపురం లో తన అత్తగారింటికి వెళ్లే క్రమంలో అదే రోడ్డుపై ద్విచక్ర వాహనంతో ఎదురుగా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన యువకులు మణుగూరు వైపు వెళ్లే క్రమంలో ఒక్కసారిగా రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో ప్రమాదం జరిగినట్లు వారు తెలిపారు. వెంటనే స్థానికులు అంబులెన్స్ కు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది ప్రమాదం జరిగిన వారిని తరలించే క్రమంలో తీవ్ర గాయాలపాలైన పానెం ప్రకాష్ మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు సిబ్బంది తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ముగ్గురిని చికిత్స నిమిత్తం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై టివిఆర్ సూరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతా

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



**స్టేషన్ ఘన్ పూర్, జనవరి 21 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపే విధంగా కృషి చేస్తానని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపరిధిలోని చాగల్ లోని 6,7,8,9 వార్డులలో 4 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణానికి,స్టేషన్ ఘనపూర్ లో3 కోట్ల తో సిసి రోడ్లు, డ్రైనేజిలు, గాంధీ విగ్రహం నుండి బస్టాండ్, రైల్వే స్టేషన్ వరకు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణానికి, శివునిపల్లిలోని 2,3,4,5 వార్డులలో 4కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మా ణానికి అలాగే మున్సిపాలిటీ పరిధిలో 7 కోట్లతో వరద కాలువల నిర్మాణానికి మొత్తం18కోట్ల అభి వృద్ధి పనులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అదన పు కలెక్టర్ పింకేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడు తూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో మొదటి విడతలో 7 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని ఈ రోజు మరో 18 కోట్ల రూపాయల అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసుకున్నామని మొత్తం25కోట్లపనులను ప్రారం భించుకున్నట్లు తెలిపారు. ఈ పనులన్నింటిని నెల రోజులలో పూర్తి చేసే విధంగా అధికారులు, కాంట్రాక్టర్లు పని చేయాలని సూచించారు. ఇంకో 25,కోట్లతోచేపట్టాల్సిన అభివృద్ధిపనులు మున్సి పల్ కార్యాలయం భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రెటె డ్ మార్కెట్, వంటి పనులకు సైతం త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. 50 కోట్ల రూపాయల విలువైన ఈ పనులను పూర్తి చేయడమే కాకుం డా మరొక యాభై కోట్లరూపాయల నిధులు కావా లని ముఖ్యమంత్రిని విజ్ఞప్తిచేసి ఎంపి,నేను అంద రం కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీనిఅభివృద్ధిలో అగ్రభాగా న నిలిపే విధంగా కృషి చేయనున్నట్లు వెల్లడించా రు. స్టేషన్ ఘనపూర్ ప్రజలు అభివృద్ధిని చూసి అండగా నిలవాలని కోరారు. అభివృద్ధి చేసే పార్టీ కి మద్దతుగా నిలిస్తే మరింత అభివృద్ధి చేసుకోవ చ్చని తెలిపారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయక త్వంలో స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డిఓ వెంకన్న, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకు లు పోగుల సారంగపాణి, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, నీల గట్టయ్య , గట్టు రమేష్, కొలిపాక సతీష్, ఇల్లందుల నరేష్, గోనెల ఉపేందర్, ఫాతి కుమార్, తోట సత్యం, కృష్ణమూర్తి, బాస్కుల సమ్మయ్య, కొంతం శ్రీనివాస్, మల్లేశం, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన గూడూరు మండల చిరకాల వాంఛ

- ఇచ్చిన మాట ప్రకారం ఎస్బిఐ బ్యాంక్ ను మంజూరు చేసిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబెర్ జాటోతు హుస్సేన్ నాయక్



**గూడూరు, జనవరి 21 (జనంసాక్షి):** గూడూరు మండల కేంద్రానికి ఎస్ బిఐ బ్యాంక్ ను మంజూరు చేసిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మండల ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని బీజేపీ మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రాంబాబు నాయక్ అన్నారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నూతనంగా మంజూరైన ఎస్బిఐ బ్యాంక్ జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ చేతుల మీదుగా నేడే ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు.ఎస్బిఐ బ్యాంక్ మంజూరుతో గూడూరు ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని,మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్,డిసిసి బ్యాంక్ అందుబాటులో ఉన్నప్పటికీ,ఎస్ బిఐ బ్యాంక్ ఖాతాదారులు నర్సంపేట,మహబూబాబాద్, దూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండేది... ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని హుస్సేన్ నాయక్ ఎస్బిఐ బ్యాంకు అధికారులతో మాట్లాడి మంజూరు చేయించిన హుస్సేన్ నాయక్ వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడంతో పాటు,పేద విద్యార్థులకు లాప్టాప్స్ పంపిణీ చేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో,జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్, సీనియర్ నాయకులు పడాల నాగరాజు,బత్తుల లక్ష్మన్,కోరే అనిల్,వార్డు మెంబర్ సురేష్,జిల్లా నాయకులు బోడ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు..

# పరకాల మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**హనుమకొండ ప్రతినిధి జనవరి 21 (జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండ నగరంలోని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వగృహం నందు పరకాల పట్టణంలోని 4వ, 16వ వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ విధానాలపై తీవ్ర అసంతృప్తితో తమ పదవులకు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పోరాటం చేయలేని కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయం. పరకాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, నాయకత్వ లోపాలు, స్థానిక సమస్యలపై నిర్లక్ష్య వైఖరి కారణంగానే పార్టీని వీడుతున్నామని, బిఆరచవతీతీచస్ ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలే తమను ఆకర్షించాయని పార్టీలో చేరిన నాయకులు స్పష్టం చేశారు.బిఆరచవతీతీచస్ పార్టీలో చేరిన వారిలోఏకు రమేష్, మోరే రాజకుమార్, గోవిందు రాజేందర్, మోరే సారంగపాణి, బొచ్చు దేవరాజు, గోవింద రాజు, పసుల పవన్ కళ్యాణ్, కోగిల శ్రీకాంత్, గోవింద అజయ్, నిశాంత్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భైంసాలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

- ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం




**నిర్మల్/భైంసా, జనవరి 21 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఏడు మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదుదారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర**

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# రెండో రోజు అట్టహాసంగా నిర్మల్ ఉత్సవాలు

- నిర్మల్ ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జనవరి 21 (జనంసాక్షి) :** మంగళవారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రెండవ రోజు నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఉదయం నుంచి భారీ సంఖ్యలో నిర్మల్ పట్టణంతోపాటు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన సందర్శకులు పాల్గొన్నారు. స్టాల్స్ సందర్శించి, ఉత్సవాల వినోదాన్ని అనుభూతి చెందారు. చిన్నారులు కేరింతలు కొడుతూ ఉత్సాహంతో ఆటలు ఆడుకున్నారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు, సందర్శకులతో ఎన్టీఆర్ మినీ స్టేడియం కిక్కిరిసిపోయింది. మంగళవారం రాత్రి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. సెల్ఫీ పాయింట్ వద్ద చిన్నారులతో ఫోటోలు దిగారు. మిగిలిన మూడు రోజుల పాటు మరింత ఉత్సాహభరితంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. నిర్మల్ ఉత్సవాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించాలి
- ట్రాఫిక్ నియమ నిబంధనల పాటింపు ప్రతి ఒక్కరి బాధ్యత..
- క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి..
- యువతకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపు..



**హనుమకొండ ప్రతినిధి జనవరి 21 (జనం సాక్షి) :** హన్మకొండ భీమారం ఎస్వీఎస్ స్కిల్ స్ట్రోక్ స్కూల్ లోనిర్వహించిన 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజుకి స్కూల్ యాజమాన్యం వారు, పోలీస్ అధికారులు పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా, తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని తెలిపారు. అలాగే కారులో ప్రయాణం చేసే వారు డ్రైవర్‌తో పాటు ప్రయాణికులు కూడా సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు..ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ట్రాఫిక్ విభాగం సిబ్బంది, విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

- రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి
- పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కిస్తే ఆటో సీజ్
- 300 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుదవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో టాక్సీ లారీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆటో యజమాని అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, నిషేధిత పదార్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష లో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన 300 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ సుమన్ మరియు ప్రశాంతి చే వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీలించి, నిరుపేద డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. మూడు నెలలకు ఒకసారి కంటి పరీక్షలను చేస్తూ ఉండాలని, ఖాళీ కడుపుతో వాహనాలను నడపవద్దని సూచించారు. ప్రతిరోజు వ్యాయామం చేస్తున్నప్పుడు ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజేశారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో నడుపుతున్న వాహనాలపై, ఆటోల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఆటోలు, వాహనాల ద్వారా నేరాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, బి ప్రణయ్ కుమార్, రిమ్స్ వైద్యులు ప్రశాంతి, సుమన్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



## కోటి 40 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**హనుమకొండ ప్రతినిధి జనవరి 21 (జనంసాక్షి) :** వర్ధన్నపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నేడు 66వ డివిజన్ గాంధీ విగ్రహం సమీపంలో సుమారు రూ. 1 కోటి 20 లక్షల నిధులతో సీసీ రోడ్ డ డ్రైనేజ్ నిర్మాణ పనులకు , విజయ గార్డెన్స్ సమీపంలో 14 లక్షల వ్యయంతో పైప్‌లైన్ పనులకు, అలాగే హసన్ పర్తి పెద్ద చెరువు వద్ద రూ. 4.99 లక్షల నిధులతో ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు స్థానిక శాసన సభ్యులు కేఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, డివిజన్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్




**ఖానాపూర్ జనవరి 21 (జనం సాక్షి) :** రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు గ్రహించాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం పట్టణంలో పోలీసులు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నియమావళిని పాటించాలని అన్నారు. రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ అజయ్ కుమార్, ఎస్సై రాహుల్ గైక్వాడ్, పోలీస్ సిబ్బంది, వాహన చోదకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే రామారావు పటేల్

**భైంసా, జనవరి 21 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ సూచించారు. బుధవారం భైంసాలో బిజెపి పట్టణ కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు ఉన్న తరుణంలో కొన్ని పుకార్లు, అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పార్టీ ఎవరికి టికెట్లు ఖరారు చేయలేదని, అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. ఒక వార్డులో 10 మంది పోటీలో ఉంటే ఒక్కరికే టికెట్ వస్తుందని, నిరాశ చెందకుండా పార్టీ కోసం పని చేయాలన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
22 జనవరి 2026

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

● భువనగిరి ట్రాఫిక్ సిఐ మధుసుధన్

**భువనగిరి, జనవరి 21 (జనం సాక్షి) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భువనగిరి ట్రాఫిక్ సిఐ మధుసుధన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి ఆకాంక్ష యాదవ్ సూచనల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాలలో బాగంగా బుధవారం భువనగిరిలోని స్వర్ణగిరి జంక్షన్ వద్ద ఆటో డ్రైవరులు, ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులతో కలిసి అరైవ్-అలైవ్-2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన రహదారులపై వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. అధిక వేగంతో వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్




పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కె. వెంకటేశ్వర్లు, యస్ లక్ష్మయ్య, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

● ఆర్టీసీ డీఎం సునీతను మర్యాదపూర్వకంగా కలిసిన సిబ్బంది

**సూర్యాపేట, జనవరి 21 (జనంసాక్షి) :** ఇటీవల టీజీఎస్ ఆర్టీసీ సూర్యాపేట డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి.సునీతను మంగళవారం ఆర్టీసీ సూపర్వైజర్ల సమక్షంలో సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది ముందు వరుసలో ఉన్నారని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ ప్రజలకు మరింత చేరువైందని తెలిపారు.సురక్షితమైన ప్రయాణానికి భరోసా కల్పించేలా సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఎల్లప్పుడు ముందు ఉంటామని తెలిపారు.అంకితభావంతో పని చేసే సిబ్బందికి గుర్తింపు ఉంటుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ బి.సైదులు, సూపర్వైజర్లు జి.రమశ్రీ, కె.ధనమ్మ, బి.రామయ్య, మాచర్ల భాస్కర్, ఆర్టీసీ సిబ్బంది ప్రతినిధులు సుంకరి శ్రీనివాస్, సుధాకర్ గౌడ్, ఎండి అబ్దుల్ ఘని,పాదూరి రమేష్,విజయ ఆనంద్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు తుంగతుర్తి మెయిన్ రోడ్డు మరమ్మతులకు నాలుగు కోట్ల నిధులు విడుదల

● పనులు ప్రారంభంతో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు




**తుంగతుర్తి జనవరి 21 (జనం సాక్షి) :** గత సంవత్సర కాలంగా నియోజకవర్గ కేంద్రంలోని మెయిన్ రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు, దీంతో తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నపర్తి జ్ఞాన సుందర్ ముఖ్యమంత్రి కి రహదారుల భవనాలు శాఖ మంత్రి కి స్థానిక. ఎమ్మెల్యే పలుమార్లు విజ్ఞప్తి చేశారు దీంతో ముఖ్యమంత్రి స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని గుంతలను పూర్తి చేయాలనీ ఆదేశాలు ఇచ్చారు. దీంతో సెప్టెంబర్ మొదటి వారంలో రోడ్డు భవనాల శాఖకు చెందిన అధికారులు తుంగతుర్తికి చేరుకొని రోడ్డు పరిశీలన చేసి గుంతలను పూడ్చి వేశారు. రాష్ట్ర ప్రభుత్వం సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం నాలుగు కోట్లు మంజూరు చేయడంతో పనులు మొదలయ్యాయి దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ఇట్టి రోడ్డు నిర్మాణం కోసం కృషి చేసిన అన్నపర్తి జ్ఞాన సుందరును న్యాయవాదులు రవికుమార్, రాజు, తోపాటు కటకం సూరయ్య. కొండా రాజు, ప్రతాప్ అభినందించారు.

## జట్టును క్వార్టర్ ఫైనల్స్‌కు చేర్చిన హృషికేష్ ప్రధాన్



**భద్రాచలం, జనవరి 21 (జనంసాక్షి) :** రాజస్థాన్ లో జరుగుతున్న 69 వ జాతీయ స్కూల్ గేమ్స్ లో భద్రాచలం చేతన క్రికెట్ అకాడమీ చెందిన హృషికేష్ ప్రధాన్ (చిట్టి) అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో జట్టుని గెలిపించి క్వాటర్ ఫైనల్స్ కి చేర్చాడు. హృషికేష్ ఈ మ్యాచ్ లో 28 బంతుల్లో (4ఫోర్లు 3సిక్సర్లు) సహాయంతో 60 పరుగులు చేసి అజయంగా నిలిచాడు. బౌలింగ్లో మూడు ఓవర్లు వేసి 15 పరుగులు ఇచ్చి కీలకమైన ఒక వికెట్ తీసి, అద్భుతమైన ఫీల్డింగ్ తో ప్రత్యర్థి జట్టులోని కీలక బ్యాట్స్మన్ని రన్ ఔట్ చేసి మ్యాచ్ ను గెలిపించటంలో కీలక పాత్ర పోషించాడు. ఎస్ జి ఎఫ్ తెలంగాణ టీం కోచ్ లు టీం మేనేజెంట్ హృషికేష్ నీ అభినదించరు. హృషికేష్ ప్రధాన కోచ్ చరన్ తేజ, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.పూర్ణచందర్



**దేవరకొండ, జనవరి 21 (జనం సాక్షి) :** దేవరకొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఎం.పూర్ణచందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన కమిషనర్ వై.సుదర్శన్ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో ఎం.పూర్ణచందర్ సంగారెడ్డి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్,మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# లైసెన్స్డ్ సర్వేయర్లు భూ సమస్యలకు స్థిరమైన పరిష్కారం చూపాలి

● కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 21 (జనంసాక్షి) :** గ్రామాలలో భూమి కొలతల సమస్య తీర్చుటకు గాను రాత పరీక్ష ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన మొదటి బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల 45 రోజుల శిక్షణకాలం పూర్తయిన సందర్భంగా కలెక్టరేట్ లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ మొదటి విడత శిక్షణ చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లు నూతన నైపుణ్యంతో భూభారతి, ధరణి తదితర సమస్యలు ఉన్న భూములను సర్వే చేసి కచ్చితమైన నివేదిక అందించాలని అన్నారు. స్థిరమైన పరిష్కారం,కచ్చితమైన కొలతలు ఉండాలని ఆ విధంగా గ్రామాలలో తహసిల్దార్, జిపిఓ సహాయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మీ మీద రైతులకు అపార నమ్మకం కలిగేలా పనిచేయాలని అన్నారు.ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్లపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టి సూర్యాపేట జిల్లాను భూమి రికార్డుల విషయంలో



ముందు వరుసలో నిలబెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమం పట్టణాలు గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జనవరి 21 (జనంసాక్షి) :** ప్రజాసంక్షేమం పట్టణాలు గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని చేవెళ్ల, మల్కాపూర్, మల్లారెడ్డిగూడ, కందవాడ, పలుగుట్ట, దేవునిఎర్రవల్లి, దామరిగిద్ద, కేసారం, ఊరేళ్ల, ఇబ్రహీంపల్లి, రామన్నగూడ, నారాయణదాస్ గూడ, ఎర్రోని కోటాల తదితర వార్డుల్లో సీసీ, బిటి రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రజాప్రతి నిధులతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మున్సిపల్ పరిధిలోని వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12 వార్డులకు గాను ప్రభుత్వం నుంచి రూ.15 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. దశలవారీగా అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్



చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, సర్పంచ్ రాంచంద్రయ్యగౌడ్, డైరెక్టర్ పాండుయాదవ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్ రాజ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు కార్తిక్ రెడ్డి, మాజీ పర్పంచ్లు శైలజాఆగి రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రభాకర్, రమేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాములుగౌడ్, గోపాల్ రెడ్డి, చామంతి శివరాజ్, రవీందర్, మోసిన్, నరేందర్ గౌడ్, శేఖర్, బంటు శేఖర్, పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

● తక్కువ శాతం నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి
● అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనవరి 21 (జనంసాక్షి) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా 2002 సంవత్సరం నుంచి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను తక్కువ శాతం ఉన్న నియోజకవర్గాల్లో ప్రత్యేక శ్రద్ధతో ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కీసర తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా అనుసంధాన (మ్యాపింగ్) ప్రక్రియ పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మ్యాపింగ్ శాతం తక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని ఈఆర?లు, ఏఈఆర్‌లను ఆదేశించారు. ప్రతి ఏఈఆర్ పూర్తి బాధ్యత తీసుకొని బిఎలకు రోజువారీ లక్ష్యాలను కేటాయిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని



సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ సమీక్షా సమావేశంలో కీసర ఆర్డీఓ రాజేష్, కీసర తహసీల్దార్ యాదగిరి, శామీర్‌పేట్ తహసీల్దార్ సుచరిత, ఘట్కేసర్ తహసీల్దార్ చంద్రశేఖర్, మేడిపల్లి తహసీల్దార్ కృష్ణ చైతన్య, మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, ఎంసీ పల్లి డీటీ సునీల్, మున్సిపల్ కమిషనర్లు, సూపర్వైజర్లు, బిఎలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారుల హామీలు నెరవేర్చాలి

● సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిన్నింటి దాసు

**చేర్యాల, జనవరి 21 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమంలో కాలుకు గజ్జ కట్టి గొంతు ఎత్తి నినాదించిన ఉద్యమ కళాకారుల హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పిన్నింటి దాసు కోరారు. హైదరాబాద్ ఇందిర పార్క్ వద్ద జరిగిన కళాకా రుల పోరు దీక్ష విజయవంతం చేసిన కళాకారులకు కళాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ పాట లేనిది తెలంగాణ లేదని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం కళాకారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విమలక్క, దరువు అంజన్న, ఏపూరి సోమన్న, దరువు ఎల్లన్న, అంతడపుల నాగరాజు, అనుఓజు వెంకన్న, నకిరేకంటి కిరణ్, జె ప్రవీణ్, రాష్ట్ర కార్యదర్శికె.



శ్రీనివాస్ యాదవ్, ఎర్రవల్లి శ్రీను, బుజంగం, విధు మౌళి, పరమేష్, యాదగిరి, బిక్షపతి, ప్రసాద్, రాజు, నరేష్, పలు జిల్లాల కళాకారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై పోలీసుల విస్తృత అవగాహన

● రాష్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి




**భూదాన్ పోచంపల్లి, జనవరి 21 (జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అరివ్ ఆలీవ్ కార్యక్రమంలో భాగంగా భూదాన్ పోచంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్?బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. అలాగే రాష్ డ్రైవింగ్?కు పాల్పడితే ప్రమాదాలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని, రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అంజనాపురం ఎంపిపిఎస్ పాఠశాలకు ఫైవ్‌స్టార్ రేటింగ్‌తో అవార్డు



**బూర్గంపహాడ్, జనవరి 21 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ద్వారా జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఏవమ్ విద్యాలయ రేటింగ్లో ముచ్చటగా మూడవసారి జిల్లా స్థాయిలో హ్యాట్రిక్ విజయాలతో ఫైవ్ స్టార్ రేటింగ్ తో అంజనాపురం ఎంపీపీఎస్ పాఠశాల అవార్డు అందుకుంది. స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డులో భాగంగా పాఠశాల అభివృద్ధిలో కావలసిన అన్ని అంశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక, భౌతిక వనరులను సమకూర్చడంలో భాగంగా వాటర్, టాయిలెట్స్, హ్యాండ్ వాషింగ్ విత్ సోప్స్, ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్, బిహేవియర్ చేంజ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్, మిషన్ లైఫ్ ఆక్టివిటీస్ తో అన్ని అంశాలలో ముందుండి ఫైవ్ స్టార్ రేటింగ్ తో జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని కలెక్టర్ ద్వారా మూడవసారి అవార్డు అందుకున్న అంజనాపురం పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్, హెచ్ ఎం కిషన్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది శంకర్, బాబురావు, సునీత, పద్మ ఈ అవార్డు అందుకోవడం మాకెంతో గర్వకారణం అని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్‌లో బుడ్డగూడెం పాఠశాలకు ప్రథమ అవార్డు



**బూర్గంపహాడ్, జనవరి 21 (జనంసాక్షి) :** 2025-2026 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి స్వచ్ఛ మరియు హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 8 పాఠశాలలకు అవార్డులు ప్రకటించారు. ఈ రేటింగ్‌లో బూర్గంపహాడ్ మండలంలోని ఎంపీపీ ఎస్ బుడ్డగూడెం పాఠశాల ప్రైమరీ స్థాయిలో బెస్ట్ స్కూల్ అవార్డు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా కేంద్రంలోని ఆనందగని స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుడ్డగూడెం పాఠశాల ప్రతినిధులకు అందజేశారు. పాఠశాలలో స్వచ్ఛత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ చర్యలు, విద్యార్థుల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు ఈ అవార్డు దక్కినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక పట్టణ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, బుడ్డగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఈశ్వర్, ఉపాధ్యాయులు మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన పాఠశాల యాజమాన్యాన్ని జిల్లా అధికారులు అభినందించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

# గ్రామ ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పి.ఏ.పల్లి, జనవరి 21 (జనంసాక్షి) :** పి.ఏ.పల్లి మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గ్రామంలో రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను డోజర్ సహాయంతో తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టామని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామంలో మంచినీటి ట్యాంకులను శుద్ధి చేసే కార్యక్రమం కూడా చేపట్టామని అని అన్నారు.గ్రామపంచాయతీ సిబ్బంది సహాయంతో మంచినీటి ట్యాంకులను శుద్ధిచేసి బ్లీచింగ్ పౌడర్ వేశామన్నారు.గ్రామ ప్రజలు నివాసం ఉండే ప్రాంతంలో పరిశుభ్రత పాటించాలని,దీనివలన అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని ఆయన గ్రామస్థులను కోరారు.త్వరలో దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేసే కార్యక్రమం కూడా చేపడతామని ఆయన అన్నారు.స్థానిక నాయకులు,వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారంతో గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటుపడతానని ఆయన అన్నారు. ఆయన వెంట గ్రామ క్షేత్ర సహాయకులు గుండెబోయిన నాగేష్, గ్రామపంచాయతీ సిబ్బంది శివ,గ్రామస్తులు కోట కోటి తదితరులు ఉన్నారు.






# నష్టాలతో ఊబిలోనే..

**ముంబయి:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు మోస్తరు నష్టాలతో ముగిశాయి. భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య అనిశ్చిత పరిస్థితులు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఓ దశలో సెన్సెక్స్ వెయ్యికి పైగా పాయింట్లు నష్టపోగా.. మధ్యాహ్నం తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చింది. చివరికి నష్టాలతో ముగిసింది. నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 25,100 దిగువకు చేరింది. రోజంతా లాభనష్టాలు కొనసాగాయి. సెన్సెక్స్ ఉదయం 81,794.65 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,180.47) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,124.45 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 270.84 పాయింట్ల నష్టంతో 81,909.63 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 75 పాయింట్ల నష్టంతో 25,157.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠస్థాయి 91.73కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్,



బీఈఎల్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎటెర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండిగో, రిలయన్స్, అదానీ పోర్ట్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.33 వద్ద కొనసాగు తుండగా.. బంగారం ఔన్సు 4,862 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### 1000 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ రాజకీయ భౌగోళిక అనిశ్చితుల నేపథ్యంలో సూచీలు భారీగా పతనమవుతున్నాయి. ఉదయం 11.05 గంటల సమయంలో సెన్సెక్స్ 886 పాయింట్ల నష్టంతో 81,295 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 250 పాయింట్లు క్షీణించి, 24,981 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్ ఒక దశలో 1000 పాయింట్లు కోల్పోయింది.

**మార్కెట్ పతనానికి కారణాలు..**

అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. నేటి సెషన్‌లో తొలిసారి ఏకంగా 91.28కి పడిపోయింది. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న అనిశ్చితులు, డాలర్లకు గిరాకీ పెరగడం వంటి కారణాలు రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఇక, దక్షిణకొరియా, జపాన్, హాంకాంగ్ వంటి ఆసియా మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. నిన్న అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. పసిడి పరుగులు.. ఒక్కరోజే రూ.9వేలకు పైగా పెరిగి..విదేశీ సంస్థాగత మదుపర్లు భారత స్టాక్ మార్కెట్ నుంచి భారీగా నిధులు వెనక్కి మళ్లించడం సూచీల పతనానికి ఓ కారణం. నిన్న ఒక్కరోజే రూ.2,938.33 కోట్లు ఉపసంహరించుకున్నారు. జనవరిలో వరుసగా 11వ సెషన్‌లోనూ ఈ

## మాపై భారీగా పన్నులేయండి

### 400 మంది సంపన్నుల డిమాండ్

**న్యూఢిల్లీ:** భవిష్యత్ ప్రణాళికలు వేసుకుంటూ, కొత్త అవకాశాలను వెతుక్కుంటూ ప్రతిఏటా దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు (డబ్ల్యూఈఎఫ్) వ్యాపారవేత్తలు వస్తుంటారు. ఈ నేపథ్యంలో 400 మంది సంపన్నులు వినూత్న డిమాండ్ చేశారు. తమపై భారీగా పన్నులు విధించాలని ఇచ్చిన పిలుపు ఆశ్చర్యపరుస్తోంది 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఈ బృందం.. “పతిఎవ బినీ చితిని” పేరిట సంతకాలు చేసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. సూపర్ రిచ్ వ్యక్తులకు, మిగతా మానవాళికి మధ్య అంతరం నానాటికీ పెరుగుతోందని హెచ్చరించారు. దానిని రూపుమాపాలంటే ధనవంతులపై అత్యధిక పన్నులు విధించాలన్నారు. ప్రజా జీవితం, రాజకీయ వ్యవస్థలను సంపన్నులు ప్రభావితం చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ భారీ సంపద ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తోందని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. “భారీ సంపద కలిగిన కొందరు మన ప్రజాస్వామ్యాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వాలను స్వాధీనం చేసుకున్నారు. మీడియా స్వేచ్ఛను హరించారు. ఆవిష్కరణలపై పట్టు బిగించారు” అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. “అసలుసిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను తిరిగి కోరుకుంటున్నాం. ఆ దిశగా ప్రగతిశీల సంపద పన్నులు విధించాలి. ఈ పన్నులతో కుబేరుల జీవన ప్రమాణాలు ఏమాత్రం పడిపోవు. పైగా ఆరోగ్యం, విద్య వంటి ప్రజాసేవలకు మరిన్ని నిధులు అందుతాయి” అని ఆ లేఖలో పేర్కొన్నారు. భారతదేశంలో సూపర్ రిచ్ వ్యక్తులపై పన్నులు పెంచాలనే ప్రతిపాదనలు, చర్చలు ఉన్నాయి. మన దేశంలో ప్రజల మధ్య అత్యధిక స్థాయిలో ఆదాయ అసమానతలు ఉన్నాయని ఫ్రాన్స్ ఆర్థికవేత్త, ‘క్యాపిటల్ ఇన్ 21వ సెంచరీ’ పుస్తక రచయిత థామస్ పికెట్టీ గతంలో వ్యాఖ్యానించారు. దీనిని నివారించాలంటే దేశంలో ఉన్న సూపర్ రిచ్ వ్యక్తులపై అధికంగా పన్నులు విధించాలని సూచించారు.



### అత్యంత విలువైన ఐటీ బ్రాండ్లలో టీసీఎస్, ఇన్ఫోసిస్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయంగా అత్యంత విలువైన ఐటీ సేవల బ్రాండ్లలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. బ్రాండ్ ఫైనాన్స్ సంస్థ ‘ఐటీ సర్వీసెస్ 25 (2026)’ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. 25 సంస్థలతో విడుదల చేసిన ఈ జాబితాలో అమెరికా, భారత్ నుంచి చెరి 8 సంస్థలున్నాయి. గత 8 ఏళ్లుగా మొదటి స్థానంలో నిలుస్తున్న యాక్సెంచర్, ఈసారి 42.2 బిలియన్ డాలర్ల (సుమారు రూ.3.80 లక్షల కోట్ల) బ్రాండ్ విలువతో అగ్రస్థానంలో కొనసాగింది.

## వన్‌ప్లస్‌కు ఏమైంది?

### మూసివేత రూమర్స్.. కంపెనీ సీఈఓ క్లారిటీ!

చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ వన్‌ప్లస్‌ను మూసివేస్తున్నారంటూ ఓ కథనం ప్రచారంలోకి వచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ అంతకంతకూ క్షీణిస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారన్నది దాని సారాంశం. ఎంతోమంది టెక్ ప్రియులను ఈ కథనం ఆశ్చర్యానికి గురిచేసింది. మరోవైపు భారత్‌లో వన్‌ప్లస్ యూజర్లలోనూ ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో అసత్య ప్రచారాలను నమ్మొద్దని, భారత్‌లో కంపెనీ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతాయని వన్‌ప్లస్ ఇండియా సీఈఓ రాబిన్ లియు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఒకప్పుడు సొంత బ్రాండ్‌గా మొదలై తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన స్మార్ట్‌ఫోన్‌లలో వన్‌ప్లస్ ఒకటి. ఇతర కంపెనీల నుంచి వచ్చిన పోటీ వల్ల ఏటా తన ప్రాభవాన్ని కోల్పోతూ వస్తోంది. ఈ క్రమంలోనే మాతృ సంస్థ బీబీకే ఎలక్ట్రానిక్స్‌కు చెందిన మరో స్మార్ట్‌ఫోన్ కంపెనీ ఒప్పోకు (రాజూజానీ) సబ్‌బ్రాండ్‌గా అవతరించింది. కొన్నేళ్లుగా ఆ కంపెనీకి సబ్‌బ్రాండ్‌గా కొనసాగుతూనే ఫోన్లను లాంచ్ చేస్తోంది. ఇటీవలే మరో స్మార్ట్‌ఫోన్ కంపెనీ రియల్‌మీ కూడా ఒప్పోకు సబ్‌బ్రాండ్‌గా చేరింది. ఈ క్రమంలోనే వన్‌ప్లస్‌కు సంబంధించి ఈ కథనం బయటకు వచ్చింది. గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో వన్‌ప్లస్ తన మార్కెట్ వాటాను కోల్పోతుండడంతో ఈ కంపెనీని దశలవారీగా మూసివేస్తారని, ఒప్పోలో పూర్తిగా విలీనం చేయబోతున్నారంటూ ‘ఆండ్రాయిడ్ హెడ్‌లైన్స్’ తన కథనంలో పేర్కొంది. వన్‌ప్లస్‌కు భారత్, చైనా ప్రధాన మార్కెట్లు. కంపెనీ మొత్తం విక్రయాల్లో 74 శాతం ఇక్కడే జరుగుతుంటాయి. భారత్‌లో 2023లో 17 మిలియన్ యూనిట్లుగా ఉన్న వన్‌ప్లస్ విక్రయాలు 2024 నాటికి 13-14 మిలియన్లకు పడిపోయాయి. కంపెనీ మార్కెట్ వాటా కూడా 6.1 శాతం నుంచి 3.9 శాతానికి చేరింది. చైనాలో 2 శాతంగా ఉన్న మార్కెట్ వాటా 1.6 శాతానికి పడిపోయింది. ఈ క్రమంలోనే వన్‌ప్లస్ మూసివేతపై నిర్ణయం తీసుకున్నారని ఆండ్రాయిడ్ హెడ్‌లైన్స్ పేర్కొంది. ఓపెన్‌కు కొనసాగింపుగా రావాల్సిన వన్‌ప్లస్ ఓపెన్ 2 లాంచింగ్‌ను నిలిపివేశారని, వన్‌ప్లస్ 15ఎస్ విడుదల ప్రణాళికను కూడా రద్దు చేశారని తెలిపింది. దీంతో హెచ్‌టీసీ, ఎల్‌జీ, బ్లాక్‌బెర్రీ తరహాలో మరో స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ కనుమరుగవుతోందంటూ టెక్ ప్రియుల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ క్రమంలో కంపెనీ ఇండియా సీఈఓ క్లారిటీ ఇచ్చారు. నెవ్వర్ సెటిల్ అంటూ తన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

## ఎటెర్నెల్ సీఈఓ పదవికి దీపిందర్ గోయల్ రాజీనామా

**న్యూఢిల్లీ:** ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో మాతృ సంస్థ ఎటెర్నల్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ దీపిందర్ గోయల్ సీఈఓ బాధ్యతల నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో బ్లింకిట్ సీఈఓగా ఉన్న అల్బీందర్ దిండ్సా బాధ్యతలు చేపట్టనున్నారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుందని కంపెనీ తన స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో పేర్కొంది. “ఇటీవల కొన్ని కొత్త ఆలోచనలు వచ్చాయి. అయితే, అవి హై రిస్కుతో కూడుకున్నవి. పూర్తి ప్రయోగాత్మకమైనవి. కాబట్టి ఎటెర్నల్ వంటి లిస్టెడ్ కంపెనీలో ఉంటూ ఇలాంటివి చేయడం కష్టం. అందుకే సీఈఓగా వైదొలుతున్నా” అని వాటాదారులకు రాసిన లేఖలో దీపిందర్ గోయల్ పేర్కొన్నారు. “ఎటెర్నల్ గ్రూపును ఇకపై బ్లింకిట్ వ్యవస్థాపకుడు, సీఈఓ అల్బీందర్ దిండ్సా చూసుకుంటారు. రోజువారీ కార్యకలాపాలు, నిర్వహణ ప్రాథమ్యాలు, వ్యాపారానికి సంబంధించిన అన్ని నిర్ణయాలూ ఆయనే తీసుకుంటారు” అని దీపిందర్ పేర్కొన్నారు. బ్లింకిట్‌ను బ్రేక్ ఈవెన్ సాధించడంలో సమర్థమైన పాత్ర పోషించిన ఆయన ఎటెర్నల్ గ్రూప్‌ను నడిపించగలరన్న నమ్మకం తనకు ఉందని దీపిందర్ గోయల్ పేర్కొన్నారు. వాటాదారుల ఆమోదం మేరకు కంపెనీ వైస్ ఛైర్మన్‌గా, బోర్డు డైరెక్టర్‌గా కొనసాగుతారు. ఆయన అన్‌వెస్టెడ్ స్టాక్ ఆప్షన్స్ అన్నీ పూల్‌కి తిరిగి వెళ్తాయి. జొమాటో, బ్లింకిట్ వ్యాపారాలను నిర్వహిస్తున్న ఎటెర్నల్ గ్రూప్ బుధవారం త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి గానూ రూ.102 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.00 | ₹ 5.02 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,37,300 | ₹ 1,49,780 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 3,40,000

## మరో 5ఏళ్ల పాటు అటల్ పెన్షన్ యోజన..

### కొనసాగింపునకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్

ఢిల్లీ: అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ అందించే ఉద్దేశంతో తీసుకొచ్చిన అటల్ పెన్షన్ యోజన పథకాన్ని మరికొన్నేళ్లపాటు కొనసాగించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు దీన్ని పొడిగించేందుకు బుధవారం పచ్చజెండా ఊపింది. పథకానికి మరింత విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు, మరింత అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించారు. 2026 జనవరి 19 నాటికి ఏపీవైలో 8.66 కోట్ల మంది చందాదారులుగా చేరారు. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత పెన్షన్ అందుతుంది. దీంతో వారి పదవీ విరమణ తర్వాత జీవితం సాఫీగా సాగుతుంది. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు అటువంటి సౌకర్యాలేవీ ఉండవు. వీరికి కూడా 60 ఏళ్లు దాటాక పెన్షన్ అందాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన పథకాన్ని కేంద్రం 2015లో తీసుకొచ్చింది. ఈ పథకం కింద నెలకు రూ.1000-5000 వరకు పెన్షన్ అందుతుంది. 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తులు ఈ పథకంలో చేరొచ్చు. అందుకు అనుగుణంగా నెలనెలా చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ దీన్ని నిర్వహిస్తుంది. ఈ పెన్షన్ పథకంలో పెట్టుబడి పెట్టాలని భావించే వారు తప్పనిసరిగా పోస్టాఫీసులో గానీ, ఏదైనా ప్రభుత్వ రంగ బ్యాంక్‌లో గానీ పొదుపు ఖాతా కలిగి ఉండాలి. నేషనల్ పెన్షన్ స్కీమ్ పరిధిలోకి వచ్చే వారు, ఆదాయ పన్ను చెల్లించేవారికి ఏపీవైలో పెట్టుబడి పెట్టేందుకు అర్హత ఉండదు. 18 ఏళ్లకే పెన్షన్ స్కీమ్‌లో చేరే వారు.. రూ.42 నుంచి గరిష్ఠంగా రూ.210 వరకు చెల్లించాల్సి ఉంటుంది. అదే 40 ఏళ్ల వయసులో చేరితే 20 సంవత్సరాల పాటు కాంట్రిబ్యూట్ చేయాలి. వీరు రూ.291 నుంచి రూ.1,454 వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకం కింద చేరిన సభ్యులు తమ బ్యాంకు ఖాతాను కాంట్రిబ్యూషన్ ఖాతాతో లింక్ చేసి నెలవారీ నేరుగా డెబిట్ చేసే విధంగా బ్యాంకుకు అనుమతి ఇవ్వచ్చు. దీని కోసం ప్రతినెలా తమ బ్యాంకు ఖాతాలో తగిన బ్యాలెన్స్ నిర్వహించాల్సి ఉంటుంది. లేదంటే పెనాల్టీ చెల్లించాల్సి రావచ్చు.



## అంతరిక్షం నుంచి చూస్తే.. అవన్నీ చాలా ‘సిల్లీ’

• సునీతా విలియమ్స్


**న్యూఢిల్లీ:** అంతరిక్షయానం తనలో ఎంతో మార్పు తీసుకువచ్చిందని భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. అంతరిక్షం నుంచి భూమిని ఓ గ్రహంగా చూసినప్పుడు.. జీవితం పట్ల తన దృక్పథాన్ని మార్చివేసిందన్నారు. పలు అంశాలపై మనుషుల మధ్య విభేదాలు, గొడవలు పడటం చాలా సిల్లీగా అనిపిస్తుందన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ‘ఐస్ ఆన్ స్టార్స్, ఫీట్ ఆన్ ది గ్రౌండ్’ అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా అంతరిక్షయానంలో తన అనుభవాలను పంచుకున్నారు. “మనం అంతరిక్షానికి వెళ్లినప్పుడు ప్రతిఒక్కరు తమ ఇల్లు ఎక్కడుందని వెతకాలనే అనుకుంటారు. నా తండ్రి భారత్‌కు చెందిన వారు.. తల్లి స్లోవేనియా వ్యక్తి. అందుకే మొదట ఈ ప్రదేశాల గురించే చూశా. తొలుత నిర్దిష్ట ప్రదేశం (ఇల్లు) కోసం వెతికినా.. చివరకు భూమి అంతా ఒకటేనని తెలుసుకుంటాం. సముద్రాలు, మారుతున్న కాలాలు, ధృవాలు.. ఇలా అంతరిక్షం నుంచి అద్భుతమైన ఈ గ్రహాన్ని చూసినప్పుడు జీవితం పట్ల ఆలోచనా ధోరణి మారుతుంది. వ్యక్తుల మధ్య విభేదాలపై మన అభిప్రాయాన్ని మారుస్తుంది. మనమంతా ఒక్కటే కదా.. కలిసి మెలిసి పనిచేయాలనే భావనను కలిగిస్తుంది. అంతేకాదు.. ఓ ఇల్లాలిగా కుటుంబంలో వాదనల గురించి అర్థం చేసుకుంటా. కానీ, వాస్తవం ఏంటంటే.. అంతరిక్షం నుంచి భూమిని చూసినప్పుడు ఇవి సిల్లీగా అనిపిస్తాయి” అని సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. ఎప్పుడైనా దేనిగురించైనా భయపడ్డారా? అనే ప్రశ్నకు బదులిస్తూ.. చాలా విషయాలకు భయపడతానని, తాను నివాసముండే చోట ఎలుగుబంట్లు ఉన్నాయని నవ్వుతూ సమాధానమిచ్చారు. నాసాలో దాదాపు మూడు దశాబ్దాలు పనిచేసిన సునీతా విలియమ్స్.. గతేడాది డిసెంబర్ 27న పదవీ విరమణ చేశారు. ఈ క్రమంలో మూడుసార్లు అంతరిక్షయానం చేసిన ఆమె.. 608 రోజులు ఐఎస్ఎస్‌లో ఉండి సుదీర్ఘ కాలం అంతరిక్షయానం చేసిన వ్యోమగాముల జాబితాలో చేరారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్నారు.



## కార్మిక రంగంపై ‘ఏఐ’ సునామీ ముప్పు

### ‘ఏఐ వినియోగం’పై ఐఎంఎఫ్ చీఫ్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** ఇటీవల కృత్రిమ మేధ శరవేగంగా విస్తరిస్తోంది. పరిశ్రమలు, విద్య, వ్యాపార రంగాలతో పాటు రోజువారీ వ్యవహారాలనూ పూర్తిగా మార్చేస్తోంది. దేశంలోని అన్ని రంగాల్లోనూ కృత్రిమ మేధ (ఏఐ)ను అందిపుచ్చుకుంటున్న నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా కార్మిక రంగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ భద్రతకు కృత్రిమ మేధతో సునామీ లాంటి ముప్పు పొంచి ఉందన్నారు. కార్మిక మార్కెట్‌లో కొన్ని ఉద్యోగాలు పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉందన్నారు. ఆ సమయంలో ఉత్పాదకతను గణనీయంగా పెంచి ప్రపంచ వృద్ధికి దోహదం చేసే అవకాశాలనూ ఈ అత్యాధునిక సాంకేతిక తెచ్చిపెడుతుందని వివరించారు. దావోస్‌లో జరుగుతోన్న అంతర్జాతీయ ఆర్థిక సదస్సు లో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిని ఎదుర్కోవాలంటే నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల న్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో దాదాపు 60 శాతం ఉద్యోగాలపై ఏఐ వల్ల ప్రతికూల ప్రభావం ఉంటుందని క్రిస్టలినా తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇది 40 శాతానికి పరిమితమవుతుందని అంచనా వేశారు. నైపుణ్య ఆధారిత ఉద్యో గాలు ఎక్కువగా ఉన్న రంగాలపై ఈ సాంకేతికత ప్రభావం ఎక్కువగా ఉంటుం దన్నారు. ఏఐ వల్ల వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేలా పేద దేశాలకు మద్దతివ్వాల్సిన అవసరం ఉందన్నారు.





## మహారాజా ఎక్స్‌ప్రెస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

**న్యూఢిల్లీ:** భారత్‌లో అత్యంత విలాసవంతమైన మహారాజా ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. ఈ రైలు మంగళవారం అర్ధరాత్రి జైపుర్ నుంచి సవాయి మాధోపుర్‌కు వెళుతుండగా.. మార్గమధ్యంలో పట్టాలపై ఉన్న ఇనుప రాడ్లను పైలట్ గుర్తించారు. వెంటనే ఎమర్జెన్సీ బ్రేక్‌లు వేసి రైలు ఆపారు. రైల్వే అధికారులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. దాదాపు 5 అడుగుల పొడవు ఉన్న ఇనుప రాడ్లను గుర్తించారు. వీటిని దుండగులు ఉద్దేశపూర్వకంగానే పట్టాలపై పెట్టి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనాస్థలంలో జాగిలాల సాయంతో తనిఖీలు చేపట్టారు. ఈ ఘటన కారణంగా రైలు దాదాపు అరగంట పాటు నిలిచిపోయింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. ఈ రైల్లో ఎక్కువ మంది విదేశీ ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫిబ్రవరి 3న తెరుచుకోనున్న రాష్ట్రపతి భవన్ ‘అమృత్‌ఉద్యాన్’

**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి భవన్ లోని అతి సుందరమైన ‘అమృత్ ఉద్యాన్’ ప్రజల సందర్శనార్థం తెరుచుకోనుంది. ఫిబ్రవరి 3 నుంచి మార్చి 31 వరకు అవకాశం కల్పించనున్నట్లు రాష్ట్రపతి భవన్ బుధవారం వెల్లడించింది. ఉద్యానవనంలో ప్రవేశానికి రాష్ట్రపతి భవన్‌కు సమీపంలో ఉండే గేట్ నంబర్ 35 ద్వారా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఇవ్వనున్నారు. ఉద్యానవనం నిర్వహణ నిమిత్తం అన్ని సోమవారాలు సెలవు ఉంటుంది. మార్చి 4న హోలీ సందర్భంగా సెలవు ప్రకటించారు. ఉద్యానవనం నిర్వహణ నిమిత్తం అన్ని సోమవారాలు సెలవు ఉంటుంది. మార్చి 4న హోలీ సందర్భంగా సెలవు ప్రకటించారు. అమృత్ ఉద్యానవనాన్ని సందర్శించాలనుకునేవారు రాష్ట్రపతి భవన్ అధికారిక వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 35వ ప్రవేశద్వారం వద్దకు చేరుకున్నాక ఆఫ్‌లైన్ ద్వారా కూడా స్లాట్‌ను బుక్ చేసుకోవచ్చు. ప్రజల సౌకర్యార్థం సమీప మెట్రోస్టేషన్ నుంచి బస్సు సౌకర్యం కల్పించనున్నారు.

## ఒక్కరోజే రూ.9వేలకు పైగా పెరిగి..

### పసిడి రికార్డు పరుగులు..

**న్యూఢిల్లీ:** బంగారం, వెండి ధరల పరుగు ఆగట్లేదు. రోజురోజుకీ పెరుగుతూ కొత్త రికార్డులను అధిగమిస్తున్నాయి. ఇప్పటికే రూ.లక్షన్నర దాటిన మేలిమి (24 క్యారెట్లు) బంగారం 10 గ్రాముల ధర బుధవారం మరింత పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో నేటి ఉదయం 11.45 గంటల సమయంలో పసిడి ధర ఏకంగా రూ.1.61 లక్షలు పలికింది. క్రితం రోజుతో (రూ.1,52,800) పోలిస్తే దాదాపు రూ.9వేలు పెరగడం గమనార్హం. ఇక, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,41,900కు చేరింది. మరోవైపు, వెండి ధర కూడా దూసుకెళ్తోంది. నేటి మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.3,30,000గా ఉంది. క్రితం రోజుతో పోలిస్తే ఇవాళ వెండి ధర దాదాపు రూ.14వేలు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ లోహాల ధరలు జోరుగా పెరుగుతున్నాయి. ఔన్సు వెండి ధర చరిత్రలో తొలిసారి 94 డాలర్ల మార్క్‌ను దాటి పయనిస్తోంది. ఇక ఔన్సు బంగారం ధర 4,849 డాలర్లను చేరింది .గ్రీన్‌లాండ్ స్వాధీనానికి, గాజా శాంతిమండలిలో సభ్యత్వానికి సహకరించడం లేదంటూ ఐరోపా దేశాలపై, ఫ్రాన్స్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీ సుంకాలను ప్రకటించారు. దీంతో అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధ భయాలు పెరిగాయి. ఈ పరిణామాల నేపథ్యంలో బంగారం, వెండిని మదుపర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలుగా భావించడంతో వీటి ధరలు గణనీయంగా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు కొత్త ఇంధన రంగాలు, విద్యుత్తు వాహనాల తయారీ రంగాల నుంచి వెండికి గిరాకీ అంతకంతకూ పెరుగుతుండడంతో దానికి విపరీతంగా డిమాండ్ ఏర్పడింది.



## ఢిల్లీలో మళ్లీ క్షీణించిన గాలి నాణ్యత

మండలి (సిపిసిబి) వీటి స్థాయిల్ని వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. మంగళవారం ఎక్యూఐ 395 స్థాయిల వద్ద నమోదైంది. నిన్నటికంటే ఈరోజుకి గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయని సిపిసిబి వెల్లడించింది. ఢిల్లీలో 30 వాతావరణ పర్యవేక్షణా కేంద్రాల్లో గాలి నాణ్యతలు 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదయ్యాయి. ఎనిమిది కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదైనట్లు సమీర్ యాప్ సమాచారం తెలిపినట్లు సిపిసిబి పేర్కొంది. ఇక ఢిల్లీలో జహంగిర్‌పూర్‌లో గాలి నాణ్యతలు పేలవంగా నమోదయ్యాయి. అక్కడ ఎక్యూఐ స్థాయిలు 390గా నమోదైనట్లు సిపిసిబి పేర్కొంది.



# టికెట్ ఎవరికి దక్కేనో...?

## కాంగ్రెస్,బిజెపి,బిఆరెఎస్‌లో తీవ్ర పోటీ

- ఓ వైపు ప్రచారం..మరో వైపు నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావాహులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 21 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2 మున్సిపాలిటీలు వున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహులు టికెట్ల కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు, ముఖ్య నేతల చుట్టూ అభ్యర్థులు తీరుగుతు న్నారు.ఇప్పటీకే రిజర్వేషన్లు ఖరారు కావడంతో కలిసి వచ్చిన వారు తమకే పార్టీ టికెట్లు ఇవ్వాల ని కోరుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు కొన్ని వార్డుల్లో బీఆర్ఎస్, బీజేపీలోనూ టికెట్ల కోసం పలువురు పోటీ పడుతున్నారు. అయితే ఆశావహుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల ను, వినతులను తీసుకుంటున్న ఆయా పార్టీల నాయకులు గెలిచే వారికే టికెట్ ఉంటుందని, సర్వేల ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేస్తా మని చెబుతున్నారు.ఈ క్రమంలో టికెట్ల కోసం ఆశావహుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

**అధికారపార్టీలో టికెట్ల లొల్లి..**

అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్ దక్కించు కునేందుకు ఆశావాహుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఒక్కో వార్డు కౌన్సిలర్ స్థానా నికి ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతు న్నారు.దీనితో పార్టీలోని నాయకు లు కొంతమేర యిబ్బందులు పడు తూ సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయి స్తామని చెపుతున్నారు. ఎలా గైనా తాముబరిలో ఉంటా మని, టికెట్ రాకపోతో మరో పార్టీలోకి వెలుతా మని, స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని యోచనలో ఆశావాహులున్నారు.

**రెబల్స్ బెడద తప్పదా..**

కాంగ్రెస్, బిజెపి,బిఆరెఎస్‌లో టికెట్ల కోసం రెండు నుంచి నాలుగు ఐదు మంది ఆశావాహులు పోటీపడుతున్నారు. ఈ నేపథ్యం లో టికెట్ దక్కని వారు పోటీలో ఉంటామని చెప్తుండడం తో ఆయా పార్టీలకు రెబల్స్ బెడద సూచనలు కనిపిస్తున్నాయి. మూడు పార్టీలలో గ్రూపు విభేదలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. తమ వర్గానికి టికెట్లు దక్కించుకునేందుకు ఆ యా నేతలు పట్టుబట్టే అవకాశం ఉండడంతో ఈ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో చూడాలి. టికెట్లు ఖరారు కోసం ఆశావహుల నుంచి కాంగ్రెస్, బిజెపి,బిఆరెఎస్ పార్టీల వారు వార్డుల దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఆయా పార్టీల నాయకులు పరిశీలించి తమ సర్వేల ఆధారంగా గెలిచే అభ్యర్థులకే టికెట్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయా పార్టీల వర్గాలు చెబుతున్నారు.

**కాంగ్రెస్, బీజేపీ,బిఆరెఎస్ పట్టుకోసం ప్రయత్నాలు..**

జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ మున్సి పల్ ఎన్నికలలో తమ పట్టు నిలుపు కోవాలని ఎవరి ప్రయత్నాలు వారు చేస్తు న్నారు.గత మున్సిపల్ ఎన్నికలలో 2 మున్సి పాలిటీలు బిఆరెఎస్ కైవసం అయ్యాయి. ప్రస్తు త ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ 2 మున్సి పాలిటిలను కైవసం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కె కె మహేందర్ రెడ్డిలు అభ్యర్థు ల ఎంపికలొ సర్వేల అదారంగా ఆచి తూచి వ్యవహారిస్తున్నారు.బిజెపి కూడ గ్రౌండ్ లెవల్లొ సర్వేలు చేపించి టికెట్లు కేటాయిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ కూడ ఆచితూ చివ్యవహరిస్తూ టికెట్లు కేటాయింపు చేయను న్నారు.మున్సిపల్ ఎన్నికలలో త్రిముఖ పోటీలో ఎవరిది పై చేయి, పోటీలో ఉండే అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు తేల్చనున్నారు.

# మంథని చరిత్రను రూపుమాపే ప్రయత్నం

- తమ హాయాంలో ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి చేశాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** మన పూర్వీకులు పొందు పర్చిన మంథని పట్టణాన్ని ద్వంసం చేసి చరిత్రను రూపుమాపే ప్రయత్నం చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ తాత ముత్తాతల కాలం నుంచి మంథనికి ఒక చరిత్ర ఉందని ఆ రోజుల్లోనే ఏది ఎక్కడ ఉండాలో ఆలోచన చేసి పొందుపర్చిండ్లని తెలిపారు. మంథని పట్టణ పరిధి అబాదీ స్థలంలో ఉందని పరిధి దాటి తేనే రెవెన్యూ స్థలం మొదలవుతుందన్నారు. ఆనాడు టౌన్ మున్సిపాలిటిగా ఉన్న సమయంలో చైర్మన్‌గా సువర్ణ చంటయ్య, ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా గులు కోట శ్రీరాములు ఉండేవారని, అలాంటి గ్రామాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసే విధంగా ప్రయత్నం ప్రారంభించారని అన్నారు. ఈనాడు మున్సిపాలి టీని తీసేసి పక్కకు కడుతాండ్లని, ప్రస్తుతం మున్సిపాలిటి కార్యాలయానికి వెళ్లకుండా అన్నీ ఆన్‌లైన్‌లోనే చేసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చరిత్ర ఉన్న మున్సిపాలిటీని అక్కడి నుంచి తొలగించడం, సివిల్ ఆస్పత్రిని చెరువులో నిర్మించడం, జడ్జిల క్వాటర్లను కూలగొట్టడం, ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను ఎక్కడో నిర్మించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంలో పట్టణంలో ఉన్న మేధావులకు లెటర్లు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు ఉచితంతో వ్యాపారాలు క్షీణించి పోయి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో రింగ్‌రోడ్‌తో ఇంకా ప్రమాదం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆనాడు తమ హాయాంలోమంథని అభివృద్దిలో ఎవరికి ఇబ్బంది పెట్టలేదని, రింగ్ రోడ్డు నిర్మాణంలోఒక్క ఇల్లు పోకుండా నిర్మించా మన్నారు. గ్రౌండ్‌ను తీర్చిదిద్దామని, ఇంటర్నేషనల్ స్థాయిలో చేయాలనే ఆలోచనతో ప్లాట్ ఫాంలు తయారు చేశామన్నారు. మనం నోరు విప్పకపోతే, అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదని ఆయన అన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే అభివృద్ధి



**ఆర్మూర్, (జనంసాక్షి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వ యంతో గ్రామాల,పట్టణాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని పంచాయతీరాజ్ శాఖ,జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని అమృత్ 2.0, పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు.వంద రోజుల పనికి కేంద్రం సహకరిస్తే గ్రామాలు, పట్టణాలు ప్రగతి బాటపడతాయన్నారు.మేడారం ప్రాంతంలో నా లుగు రోజులపాటు ప్రాంత ప్రజలు భక్తి శ్రద్ధల తో సమ్మక్క సారలమ్మ జాతరను జరుపు కుంటా రన్నారు.గోదావరి పరివాహక ప్రాంతం బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను కలుపు కుంటూ రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. గోదా వరి పుష్కరాలను విజయవంతంగా కొనసాగిం చుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిం దన్నారు. ఆమె వెంట ఆర్మూర్ కాంగ్రెస్ నియో జ కవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోశాలలోని కోడెలు రైతులకు పంపిణీ

- పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 21 (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించిన కోడెలను గోశాలలో ఆలయ అధికారులు సంరక్షిస్తుంటారు. తిప్పాపూర్ లోని గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అంద జేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కోడెల కోసం ప్రకటన జారీ చేశామని,ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించామన్నారు. ఆన్లైన్ దరఖాస్తులు మొత్తం 238 ఉన్నాయన్నారు. రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించామని, ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తరువాతే కోడెలను పంపిణీ చేశామన్నారు.రైతులకు గోశాలలోని కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నామన్నారు. వాటికి గడ్డి, దాణా అందజేస్తూ సంరక్షించాలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల నిర్వాహకులు,,రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం పనులు పూర్తి చేయాలి

**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 21 (జనంసాక్షి):** భుదవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణా నికి అవసరమైన స్థలాన్ని వెంటనే సేకరించి, వారం లోగా వంద శాతం మార్కవుట్ పనులను పూర్తి చేయాల ని అధికారులను ఆదేశించారు. మార్కవుట్ పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలలో విద్యార్థులకు పరిశుభ్రమైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉందని, ఈ పనుల అమలులో ఎటువం టి నిర్లక్ష్యం సహించబోమని కలె క్టర్ స్పష్టం చేశారు. పనుల నాణ్యత, గడు వులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు.సమీక్ష సమా వేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని, తమ శాఖలకు సంబంధించిన పనుల పురో గతిని కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్ల నిర్మాణ పురోగతి, వినియోగం, నిర్వహణ తదితర అంశాలపై వివరాలను అధికారుల నుంచి సేకరించారు. ఎక్కడైనా టాయిలెట్ల నిర్మాణం పూర్తికాని పాఠశాలలు ఉంటే వెంటనే చర్యలు తీసుకొని పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, సౌకర్యవం తమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమ ని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ డిఓ సురేందర్, డిఇఓ రాజు, డిఇలు, ఎఇలు ,ఇఇలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా ఖేల్ కి జోష్

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జనవరి 21 (జనంసాక్షి) :** క్రీడల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం లభిం చడమే కాకుండా మానసికంగా శారీరకంగా అభివృద్ధి చెందుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహిం చినటువంటి "అల్ఫోర్స్ ఖేల్‌కి మస్త్" ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... క్రీడలు విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూర్చడమే కాకుం డా వారికి చదువు పట్ల ఆసక్తిని పెంపొందిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. మన భారత దేశంలో క్రీడా రంగానికి ఎనలేని ప్రాముఖ్యత ఉన్నదని చాలామంది క్రీడార ంగంలో రాణించడం ద్వారా విజేతలగా ఉన్నారని వారు చెప్పారు. విద్యార్థులకు నూతనోత్సాహం పెంపొందిం చడానికి, స్నేహపూర్వకమైన వాతావ రణం కల్పించడానికి నేడు పాఠశాలలో వివిధ రకాల క్రీడాలను నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులతో నిర్వహించడం జరిగినదని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఫుట్బాల్, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డి, స్కిప్పింగ్, చెస్, క్యారమ్స్ , తదితర పోటీలను నిర్వహించడం జరిగి ంది. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులను త్వరలో నిర్వహించే ప్రత్యేక వేడుకలో ప్రధానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు. పాఠశాల వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి క్రీడలను తల్లిదండ్రులు స్వాగ తించారు. ఎల్లప్పుడూ విద్యార్థుల్లో దాగిన ప్రతి భను వెలికి తీస్తున్నటువంటి అల్ఫోర్స్ విద్యా సంస్థల యాజమాన్యానికి వారు ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

- వెలిచాల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు
- రోజురోజుకు బలపడుతున్న కాంగ్రెస్
- మేయర్ పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు



**కరీంనగర్, జనవరి 21 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి ఇద్దరు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు గూడూరి శారద - మురళి (56వ డివిజన్) పెద్దపల్లి రజనీ - రవీందర్ (45వ డివిజన్) వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి రాజే ందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా రాజేందర్రావు మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదాది మురళి పెద్దపెల్లి రజినిది రవీందర్ లకు అభినందనలు తెలిపారు. అనంతరం రాజేందర్రావు మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధిస్తుందని తెలిపారు. మేయర్ పీఠాన్ని దక్కించుకొని కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతున్నదని ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికలకు ముందే నామారూపాలు లేకుండా పోవడం ఖాయమన్నారు. బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు భారీగా సాగుతున్నాయని రాజేందర్ రావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయం ఖాయమని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని ప్రజలంతా భావిస్తు న్నారని రాజేందర్ రావు తెలిపారు. మాజీ కార్పొరేటర్లు గూడూరు శారద మురళి, పెద్దపల్లి రజినీ రవీందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రాజేందర్రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాయకులు పోరండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, గాలిపల్లి కుమారు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య నేతలతో మంత్రులు తుమ్మల, పొన్నం సమావేశం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 21 (జనంసాక్షి) :** కరీంనగర్ ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం బుధవారం రోజు జరిగింది. సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్య నారాయణ, ఆది శ్రీనివాస్, కరీంనగర్, సిద్దిపేట , సిరిసిల్ల జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు సత్తు మల్లేష్, లింగమూర్తి, నాగుల సత్యనారాయణ గౌడ్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ ఇంచార్జి ఒడితల ప్రణవ్, సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, సంగీతం శ్రీనాథ్, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ పాల్గొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ మే లక్ష్యంగా నేతలకు దిశా నిర్దేశం చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, సిరిసిల్ల, వేముల వాడ, చొప్పదండి, హుస్నాబాద్, హుజురాబాద్, జమ్మికుంట మున్సి పాలిటీ లలో పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసి, నేతల మధ్య సమన్వయం, ప్రభుత్వ పథకాలు ఇంటింటా ప్రజల్లోకి తీసుకెళ్లడం అంశాలపై చర్చించారు.

## బిజెపి సమావేశంలో దళితునికి అవమానం

**గోదావరిఖని, (జనంసాక్షి) :** రామగుండం కార్పొరేషన్ బిజెపి ఎన్ని కల సమావేశంలో వేదిక మీదకు దళిత నాయకున్ని పిలువకుండా అవమానించారు.గత 38 సంత్సరాలుగా ఆర్ఎస్ఎస్ పరివార్ క్షేత్రంతో పాటు నిబద్ధత గల కార్యకర్తగా పని చేస్తున్న క్యాతం వెంకటరమణను ఎన్నికల వేదిక మీదికి పిలువకుండా అవమా నించారని వెంకటరమణ వాపోయారు. బిజెపి.ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర పార్టీ ఎన్నికల ఇంచార్జ్ లుగా గోదావరిఖని నుండి 4 గురిని ఎంపిక చేశారని పేర్కొన్నారు. నలుగురిలో బల్మూ రి వనిత ధర్మపురి మున్సిపల్ ఇంచార్జి,రావుల రాజేందర్ బెల్లంపల్లి మున్సిపల్ ఇంచార్జి, ఎస్,కుమర్ పాలమూరు జిల్లాలో ఇంచార్జి. క్యాతం వెంకటరమణ క్యాతనపల్లి మున్సిపల్ ఇంచార్జి గా నియమి తులయ్యారు. బుధవారం జరిగిన ఎన్నికల సమావేశంలో దళిత నాయకుడైన వెంకటరమణను రాష్ట్ర ప్రతినిధి అయినప్పటికి వేదిక మీదికి పిలవకుండా అవమానించాటం దారుణ మైన విషయమని వెంకటరమణ తెలిపారు. జాతీయ స్థాయిలో సబ్కా సాత్ సబ్కా వికాస్ అంటూంటే జిల్లాలో మాత్రం సబ్కాసాతకు తిలోడాకా లిచ్చారు. దళిత కన్వేన్సీ రామగుండంలో నిబద్ధత కలిగిన దళిత నాయకునికి ఆదరణ కరువైతే ఇక దళిత ప్రజల పట్ల వీళ్లకు ఏపాటి చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతుంది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన కాచం వెంకటేశ్వర్లుకు విషయాన్ని తెలిపి సమావేశం నుండి వెంకటరమణ బయటకు వచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాద్ బ్యూరో, జనవరి 21 (జనంసాక్షి):** జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీం గల్ మున్సి పాలిటీల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మున్సి పల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని బుధ వారం నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కామా రెడ్డి తదితర జిల్లాల కలెక్టర్లలతో వీడి యో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధా లుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలిం గ్ కేంద్రాల విషయమై వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలిస్తూ పరిష్కరించడం జరిగిం దన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ కార్యక్ర మాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబా టులో ఉందని, షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా నిఘాను ఉంచేందుకు వీలుగా ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ టీంలను నియమి స్తున్నామని అన్నారు. బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కు అవస రమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రా లలో తగిన సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిటర్నింగ్, సహా య రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికా రులు, జోనల్ అధికారులను నియమించేలా ఇప్పటికే సిబ్బందిని గుర్తించడం జరిగిం దన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిష నర్ దిలీప్ కుమార్, బోధన్ మున్సిపల్ కమిష నర్ జాదవ్ కృష్ణ, ఎన్నికల విభాగం పర్యవే క్షకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## లద్నాపూర్ ఆర్అండ్ఆర్ సైట్ సమస్యలపై కలెక్టర్ దృష్టి



**ఎస్టిమేషన్‌లు తయారు చేయాలని ఆదేశాలు**

**రామగిరి (జనంసాక్షి):** రా మగిరి మండలం రత్నా పూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని లద్నాపూర్ పాత ఆర్ అండ్ ఆర్(లక్ష్మీనగర్ ప్లాట్స్) ప్లాట్లలో సమస్యలపై బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ లు పల్లె ప్రతిమపివీరావు(రత్నాపూర్), వనం రాంచందర్ రావు(లద్నాపూర్), పెయ్యల సంధ్య-సురేష్(అక్కేపల్లి) సర్పంచ్ లతో పాటు అన్ని శాఖల అధికారులతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. ముఖ్యంగా ఈ ప్లాట్లలో సమస్యలపై సర్పంచ్ లు విన్నవించారు. రోడ్లు, డ్రైనేజీ లు లేవని, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సమస్య లు తీవ్రంగా ఉందని సర్పంచులు తెలియ చేసారు. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎస్టిమే షన్స్ తయారు చేయాలనీ పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదే శించారు. అక్కేపల్లి ఆర్అండ్ ఆర్ సమస్యలపై విన్నవించగా గురువారం ఫీల్డ్ విజిట్ కి వస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ కాసబోయిన సురేష్, ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్, తహసీల్దార్ పర్నంది సుమన్, ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, డిఈ దాసరి రాజ్ కుమార్, ఏఈ మర్రి శృతి, ఎంపివో ఇట్టబోయిన మౌనిక, పిఆర్ ఈఈ శంకర య్య, డిఈ అప్పల నాయుడు, ఏఈ వరలక్ష్మి, విద్యుత్ డిఈ వెగ్గలం ప్రభాకర్, ఏడీఈ వంగల వెంకట నారాయణ, ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ చందు పట్ల మణిదీప్ రెడ్డి, సెక్రటరీలు గంగుల సంతోష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ దృష్టి

• అలియాబాద్‌లో కార్యకర్తల సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

• భారీగా హాజరైన పార్టీ శ్రేణులు



**అలియాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (జనంసాక్షి):** రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తన రాజకీ య కార్యకలాపాలను వేగవంతం చేసింది. ఎల్లంపేట్, మూడు చింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీల పరిధిలో పార్టీ బలాన్ని మరింత పటిష్టం చేసే దిశగా అలియాబాద్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వ హించింది. ఈ సమావేశానికి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సమా వేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన రాష్ట్ర రోడ్లు భవ నాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన రాకతో సమావేశం ఉత్సాహంగా మారగా, పార్టీ శ్రేణుల్లో నూతన జోష్ కనిపించింది. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 150 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకమని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక సర్వేల ఆధారంగా, ప్రజల్లో ఆదరణ ఉన్నవారికే, గెలుపు అవకాశాలు ఉన్నవారికే టికెట్లు కేటాయి స్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఉంచిన విశ్వాసంతో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగిం చారని చెప్పారు. ఆ బాధ్యతను పూర్తిగా నెరవేర్చేలా పనిచేస్తానని, అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతా మని మంత్రి అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి స్పష్టం చేశారు. మున్సిపాలిటీల పరిధిలో ప్రజల సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకురావడానికి తన కార్యాలయంలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమిస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకు డిగా కాకుండా, ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కా రానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీపై మంత్రి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తోందని, సన్నబి య్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథ కాలు పేద ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నా రు. ప్రజలకు మేలు చేసే విధంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న కాలంలో కూడా ప్రజల మద్దతు కొనసాగుతుందని ఆయన అభిప్రా యపడ్డారు. ఈ సమావేశంలో మేడ్చల్ డీసీసీ అధ్యక్షు డు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ డీసీసీ అధ్యక్షు డు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి, బోడుప్పల్, జవహర్‌నగర్ మాజీ మేయర్లు అజయ్ యాదవ్, శాంతి కోటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ యాదవ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలతో అలియాబాద్ పరిసరాలు కాంగ్రెస్ నినాదాలతో మార్మోగాయి. మున్సిపల్ ఎన్ని కల ప్రచారానికి ఇది శుభారంభమని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## జెఈఈ (మెయిన్)-2026 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### ఏ లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలి - అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జనవరి 21 ,(జనంసాక్షి) :** జెఈఈ (మెయి న్)-2026 పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా, పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఘట్కేసర్ మండల పరిధిలో జెఈఈ (మెయిన్) పరీక్షలు జరుగుతున్న సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న జెఈఈ (మెయిన్)-2026 పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ నిఘా, అభ్యర్థుల ప్రవేశ విధానం, ప్రశాంత వాతావరణం తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించే సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుది ట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రా లకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, గడియారాలు తీసుకురావద్దని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, కేంద్రాల చుట్టుపక్కల 144 సెక్షన్ అమలు చేస్తున్నారా అ న్నదాన్ని ఆయన పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఘట్కేసర్ తహసీల్దార్ చ ంద్రశేఖర్, సంబంధిత కళాశాలల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతరకు వెళ్లే భక్తులకు శుభవార్త

### తొర్రూరు బస్టాండ్ నుండి మేడారానికి ప్రత్యేక బస్సులు



**తొర్రూరు, జనవరి 21 (జనంసాక్షి):** మేడారం జాతరకు తొర్రూర్ నుంచి ఆర్టీసీ టికెట్ ధరలను అధికారులు ఖరారు చేశారు. తొర్రూరు డిపో నుండి 100 బస్సులు అందుబాటులో ఉంటాయి పెద్దలకు 360/-టికెట్ ధర పిల్లలకు 200/- వర్ధన్నపేట నుండి పెద్దలకు 300/- పిల్లలకు 150/- ఉంటుంది ఇంటి వద్దకే మేడారం ప్రసాదం అవకాశం కల్పించిన టీజీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి. పద్మావతి తెలిపారు ఈనెల 25 నుంచి 31 వరకు ఆర్టీసీ బస్సులు మేడారం అమ్మవారి గద్దెల వరకు వెళతాయన్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా మేడారం జాతరకు ఈ స్పెషల్ బస్సు ల్లో కూడా మహిళలకు మహా లక్ష్మి స్కీమ్ వర్తిస్తుం దని,ఈ సదా అవకాశాన్ని తొర్రూర్ పరిసర ప్రాంతాల భక్తులు వినియో గించు కోవాలని కోరారు.
ఈ ధరలపై ఆర్టీసీ అధికారులు విస్తృత ప్రచారం చేపడుతున్నారు.

## ఆర్థిక భరోసాగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు

### ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, జనవరి21 (జనంసాక్షి):** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డ తల్లిదండ్రులకు ఆర్థిక భరోసాగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గండిపేట్ మండల ఖానాపూర్ గ్రామంలోని కమ్యూని టీహాల్‌లో ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 50 మంది లబ్ధిదారులకు రూ. 50 లక్షల 5,800 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద కుటుంబాల యువతుల వివాహాలకు ఈ పథకాలు ఎంతో ఉపయో గకరం గా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, గుడిమ ల్కాపూర్ ఏఎంసీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగ్ ఏఎంసి చైర్మన్ కోట వేణు గౌడ్, నార్సింగ్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నరసింహ, మాజీ కౌన్సిలర్లు గున్నాల అమరేందర్ రెడ్డి ,నాయకులు పెద్దపులి కృష్ణ ,పాల్గొన్నారు.

## కీర్తిలాల్స్ సిగ్నేచర్ లాంజ్ ప్రారంభం

### హైదరాబాద్‌లో సింగిల్ ఎడిషన్ ఆభరణాలు



**ఖైరతాబాద్, జనవరి 21 (జనంసాక్షి) :** ఆభరణాల రంగంలో భారత దేశంలోని అత్యంత విశ్వసనీయ మైన పేర్లలో ఒకటిగా నిలిచిన కీర్తిలాల్స్ నగరంలో తమ సోమాజిగూడ షోరూమ్‌లో సిగ్నేచర్ లాం జ్‌ను ఆవిష్కరించింది. ఈ ప్రత్యేకమైన లాంజ్, అధిక శ్రేణి ఆకర్షణీయమైన అనుభవాన్ని అందించే వజ్రా భరణాల అనుభవాన్ని అందించేలా రూపొం దించబ డిందని కీర్తిలాల్ స్టోర్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. సిగ్నేచర్ లాంజ్ సింగిల్ ఎడిషన్ జువెల్లరీని ప్రదర్శిస్తుందన్నారు. ప్రతి ఆభరణం ప్రత్యేకంగా ఉండేలా రూపకల్పన చేయబడుతూ, అరుదైన శిల్పకళను, వ్యక్తిత్వాన్ని తెలుపుకుంటుందని అన్నా రు. సిగ్నేచర్ లాంజ్ కీర్తిలాల్ యొక్క అంతర్గత కళాత్మక దృష్టి, నైపుణ్య మైన తయారీ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, ఆలో చనాత్మక డిజైన్, ఖచ్చితమైన హస్తకళ మరియు సొగసైన ఆభరణా లను అంది స్తుందన్నారు. మరింత వ్యక్తిగతమైన, అధునాతన వాతావర ణాన్ని అందిం చేందుకు రూపొందించ బడిన ఈ లాంజ్, వజ్రాభర ణాలను అనుభవించే విధానాన్ని సరి కొత్తగా నిర్వచిస్తుం దన్నారు. సిగ్నేచర్ లాంజ్‌లో సింగిల్ ఎడిషన్ జ్యువెల్ల రీ కలెక్షన్‌ను ప్రదర్శిస్తా మని, ఇది వజ్రాల సృష్టిలో అరుదైనది. ఇక్కడ డిజైన్ ఒక్కసారి మాత్రమే రూపొందించ బడుతుం దన్నారు. ఎప్పటికీ పునరావృతం కాదు అని, అధునా తన రూపక ల్పన పద్ధతులు, ఖచ్చితమైన ఇంజనీరింగ్ , నాజూకైన వివరాలతో ఈ ప్రత్యేక ఆభరణాలు రూపొందించబడుతూ,ప్రతి ఆభరణానికి ప్రత్యేకమైన గుర్తింపును అందిస్తాయన్నారు.

### అక్రమ నిర్మాణాల ఆరోపణలపై

## గంగారం పెద్దచెరువును సందర్శించిన హైడ్రా



**శేరిలింగంపల్లి, జనవరి 21 (జనంసాక్షి) :** ఈ మధ్యకాలం లో గంగారం పెద్ద చెరువు పరిధిలో విపరీతంగా అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలు కొనసాగుతున్నాయి అన్న ఆరోపణలు బలంగా వినిపి స్తున్న దరిమిలా బుధవారం హైడ్రా అధికారులు చెరువును సందర్శిం చారు. ఈ సందర్భంగా జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గంగారం పెద్ద చెరువు పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు కొనసాగు తున్నాయని, విలువైన చెరువు శిఖం కబ్జాకు గురైందని తగిన ఆధారాలతో తాను హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇందులో భాగంగానే హైడ్రా అధికారులు గంగారం పెద్ద చెరువుల సందర్శించడం జరిగిందన్నారు. కొంతమంది రాజకీయ పెద్దలు ప్రజాసేవ పేరుతో గంగారం పెద్ద చెరువులో తిష్టవేసి భారీగా అక్రమాలకు పాల్పడుతు న్నారని, రాజకీయ పలుకుబడిని ప్రయోగిస్తూ అందిన కాడికి దోచుకోవడమే పరమావ ధిగా మార్చుకొని గంగారం చెరువును దిగమింగేందుకు యత్నిస్తున్నారని ధ్వజపట్టారు. హైడ్రా అధికారులపై తనకు విశ్వాసం ఉందని, గంగారం పెద్ద చెరువుకు సంబంధించిన భూమి లెక్కలను వెలుగులోకి తెచ్చి పూర్తిగా స్వాధీన పరుచుకోవడంతోపాటు ఓవైపు ప్రభుత్వానికి, మరోవైపు శేరిలింగంపల్లి భవిష్యత్తు సమాజానికి మేలుని చేకూర్చడానికి చిత్తశుద్ధితో పని చేస్తారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హైడ్రా అధికారి బాలగోపాల్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కసిరెడ్డి గంగారం పెద్ద చెరువుకు సంబంధించిన అనేక లసుగులను వివరించినట్లు సమాచారం.

# జక్కలొద్ది పోచమ్మ గుడి కబ్జాకు యత్నం

• ఆర్ హెచ్ పి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపాల్ సందర్శన

• గుడిని, గుడి జాగను కాపాడాలంటూ డిమాండ్



**వరంగల్ బ్యూరో, జనవరి 21 (జనంసాక్షి):** వరంగల్ నగర సమీపం లోని జక్కులది గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లిని దర్శించుకోవడానికి వెళ్లకుండా చుట్టు కాంపౌండ్ నిర్మించి చుట్టూ కాంపౌండ్తో దేవాలయం దర్శనం చేసుకోకుండా మూసి గుడిని తొలగించే ప్రయత్నాలు జరుగు తున్నవి అని జక్కలొద్దీ గ్రామ పెద్దలు మైదం వీరస్వామి, మైదం సారయ్య, సుద్దాల కోర్నేలు, గిన్నారపు ఎల్లయ్య ఆరోపించారు. ఈ మేరకు వారితో పాటు రాష్ట్రీయ హిందూ పరిషత్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల భూపాల్ దేవాలయ ప్రాంతాన్ని బుధవారం సందర్శించారు. 43వ డివిజన్లోని జక్కలోది ప్రాంతంలో సుమారు 100 సంవత్సరాల క్రితం పోచమ్మ దేవాలయాన్ని ప్రతిష్టాపించుకున్నారని ప్రతి ఏటా ఇక్కడ పోచమ్మ ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అయితే కొందరు తమ గ్రామ సమీపంలో వెంచర్ ఏర్పాటు చేసి తమ దేవాల యానికి సంబంధించిన భూమితో పాటు దేవాలయాన్ని అందులో కలుపు కొని కాంపౌండ్ వాల్ నిర్మించి పోచమ్మ గుడి లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. తమ దేవాల యాన్ని రక్షించుకు నేందుకు జిల్లా కలెక్టర్ కు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పోచమ్మ గుడి కబ్జాకు గురి కాకుండా కాపాడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను, అదేవిధంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖను కూడా కోరుతున్నారు. రాష్ట్రీయ హిందూ పరిషత్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల భూపాల్ మాట్లాడుతూ పోచమ్మ గుడి తో పాటు స్థలాన్ని సంరక్షించి గ్రామ ప్రజలకు పూజలు చేసుకోవడానికి అవకాశం కల్పిం చేందుకు తాము పోరాడుతామని అన్నారు. గుడిని గుడి జాగాను రక్షించాలని , గుడిని లేకుండా చేసేవారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సూరు విగ్రహానికి భట్టి విక్రమార్క ఘన నివాళి

• ఆదివాసుల అభివృద్ధికోసం ప్రభుత్వం కృషి

• ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం, గిరిజనుల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు కొమురం సూరు త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉట్నూర్ మండలం కోలంగూడ గ్రామంలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి కొమురం సూరు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో అణచివేతకు వ్యతిరేకంగా కొమరం సూరు సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదా యకమని అన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కుల కోసం కొమురం సూరు సాగించిన పోరాటం ప్రతి తరానికి మార్గదర్శ కమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనులకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఖీఈఖీ (అటవీ భూమి హక్కుల) పట్టాల సమస్యను సమగ్రంగా పరిష్కరి స్తామని, అర్హులైన ప్రతి ఆదివాసీకి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా సౌర జల గిరి వికాసం పథకం ద్వారా గిరిజన భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని వివరించారు. గిరిజనులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, ఆధునిక సాగు పద్ధతులు, అధిక ఆదా యం ఇచ్చే పంటలను అవలంబించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూ చించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ అఖిల్ మ హా జన్, పి ఓ యువరాజ్ మర్మాట్, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సం ఘాల నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొన్నారు.

## అమ్మతో స్కూలుకు వెళ్తూ.. అనంతలోకాలకు!

### ఆర్మీ బస్సు కింద పడి ఎనిమిదేళ్ల విద్యార్థి దుర్మరణం




**మల్కాజిగిరి జనవరి 21 (జనంసాక్షి):** ఆ చిన్నారి మరికొద్ది నిమి షాల్లో స్కూలుకు చేరు కోవాలి.. తోటి విద్యార్థులతో కలి సి తరగతి గదిలో ఉండాలి. కానీ, విధి వెక్కిరించింది. మృత్యువు ఆర్మీ వాహ నం రూపంలో వచ్చి ఆ పసి ప్రాణాన్ని గాలిలో కలిపే సింది. పోలీసులు తెలిపిన ప్రకా రం. ఆఫీసర్స్ కాలనీకి చెందిన నీలాంగ్ తమాంగ్ తన కుమారుడు నైజెన్ తమాంగ్ (8)ను స్కూటీపై ఆర్మీ పబ్లిక్ స్కూల్‌కు దింపేందుకు బయలుదేరింది. ఆఫీసర్స్ కాలనీ రోడ్డుపై వెళ్తుండగా స్కూటీ అదుపుతప్పి స్కిడ్ అయింది. తల్లి, కుమారుడు ఇద్దరూ రోడ్డుపై పడ్డారు. సరిగ్గా అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఆర్మీ బస్సు బాలుడిపై నుంచి వెళ్లడంతో కుమారుడు నైజెన్ అక్కడిక్కడే ప్రాణా లు విడిచాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన తల్లి నీలాంగ్ తమాంగ్‌ను స్థానికులు వెంటనే ఆర్మీ ఆసు పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదా నికి కారణమైన వాహనం ఆర్మీకి చెందిన మోడి ఫైడ్ స్కూల్ బస్సు గా గుర్తించారు. మృతుడి తాత రాజు తపా ఫిర్యా దు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారి మృతితో ఆఫీసర్స్ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి.

### జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ



**కుత్బుల్లాపూర్ జనవరి 21 (జనంసాక్షి):** బాలనగర్ డిసి పి కోటిరెడ్డి బుధవారం ఏసిపి నరేష్ రెడ్డితో కలిసి జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఫిర్యాదుదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. క్రైమ్,లా అండ్ ఆర్డర్ కు సంబంధిం చిన ఎఫ్ఐఆర్ ఫిర్యాదుల రికార్డులను, స్టేషన్ నిర్వహణను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిర్వహణ సీఐ.బి.వెంకటేశంను డీసీపీ అడిగి తెలుసుకు న్నారు. అన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ గస్తీ ముమ్మరం చేయాలని నేరాల అదుపులో ప్రజల భాగస్వామ్యం తీసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఐ.ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అవకాశం



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు ప్రభు త్వం శుభవార్త అందించింది. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అధికా రులు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరి అని పేర్కొన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరి అని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్ ద్వారా విద్యార్థుల కు ఆర్థిక భరోసా కల్పించి చదువులో ముందుకు నడిపిం చడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. అర్హత ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.

# కేంద్రీయ విద్యాలయం ద్వారా గుణాత్మక విద్య

• కేంద్రీయ విద్యాలయం విద్యార్థికి ప్రత్యేక గుర్తింపు

• బాలసదనము భవన నిర్మాణానికి 1 కోటి 34 లక్షల నిధులు

• జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి , జనవరి 21, (జనంసాక్షి):** కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు ఉన్న త విలువలతో కూడిన గుణాత్మక విద్య అందిం చబడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రధాన మంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్రీయ విద్యాలయాల ద్వారా గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులతో పాఠశాల నిర్వహణ కమిటీ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు జరుగుతూ ఉంటాయని, ఈ నేపథ్యంలో వారి పిల్లలకు విద్యా సంవత్సరంలో ఆటంకం కలగకుండా ఈ విద్యాలయాల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి నిర్ణీత సీట్లు కల్పించడం జరిగిందని, సీట్ల ఎంపికలో పూర్తి పారదర్శకంగా లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాల యాలు, నవోదయ, సైనిక్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సంగీతం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళలు, చిత్రలేఖనం ఇతర విభాగా లలో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతు ందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలలో విద్యాభ్యాసించిన విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తూ అద్భుతాలు సృష్టించగలరని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, కష్టపడి పని చేయడం, టీం వర్క్ అలవాటు అవుతుందని తెలిపారు. ఇతర పాఠశాలలతో పోలిస్తే కేంద్రీయ విద్యాలయంలో విద్యా విధానాలు వేరుగా ఉంటా యని తెలిపారు. విద్యాలయ భవనాలలో పూర్తి సౌకర్యాలు కల్పించబడి, నిష్ణాతులైన ఉపాధ్యా యుల ద్వారా విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే భావితరా లను తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రీ స్కూలింగ్ పద్ధతిని ప్రారంభించడం జరిగిందని, విద్యాల యంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరిగిందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుం దని, అన్ని రంగాలలో క్రీడా స్ఫూర్తితో ఉండాలని, గెలుపు మాత్రమే కాకుండా అందరితో స్నేహభా వంతో కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంత రం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను సందర్శి ంచి పనుల పురోగతిని పరిశీలించారు. బాలల సంరక్షణ కొరకు 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మంచి ర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | గురువారం 22 జనవరి 2026

# నాసిక్‌లో తెలంగాణ రైతు కమిషన్ బృందం

- అక్కడి వ్యవసాయ పద్ధతులపై అధ్యయనం



హైదరాబాద్, జనవరి 21 (జనంసాక్షి) : తెలంగాణ రైతు కమిషన్ బృందం నాసిక్‌లో రెండో రోజు పర్యటన కొనసాగించింది. పలు వ్యవసాయ క్షేత్రాలను విజిట్ చేసి, అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి పంటల సాగు విధానం, సాగుకయ్యే ఖర్చు, మార్కెటింగ్, లాభనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఇక సహ్యాద్రి ఎండీ విలాస్ షిండే తో కమిషన్ బృందం సాయంత్రం భేటీ అయ్యింది. రెండు రోజులుగా నాసిక్ ప్రాంతంలో పర్యటిస్తున్న కమిషన్ బృందానికి విలాస్ షిండే స్వాగతం పలికారు. సహ్యాద్రి క్యాంపస్ లో దాదాపు 2 గంటల పాటు పలు అంశాలపై చర్చించారు. దక్షిణ భారత్ దేశంలో ప్రధానంగా తెలంగాణలాంటి రాష్ట్రానికి సహ్యాద్రి ఫార్మ్స్ సహకారం కలవాలని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కోరారు. తెలంగాణలో గోదావరి, కృష్ణ నదులతోపాటు గొలుసుకట్టు చెరువులు ఉన్నాయని, అన్ని రకాల పంటల సాగుకు సారవంతమైన భూమి ఉందని, వాతావరణం సైతం అనుకూలంగా ఉంటుందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. రైతు బిడ్డా అని, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయాలను విలాస్ షిండే కు కోదండరెడ్డి వివరించారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్.. విజన్ -2047లో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చిన విషయం సైతం గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని తెలిపారు. ఆ దిశగానే సీఎం ప్రస్తుతం దావోస్ లో వున్నారని వివరించారు. సీఎం ఆదేశాల మేరకు కమిషన్ బృందం ఇతర రాష్ట్రాల్లో పర్యటిస్తుందని తెలిపారు. బలమైన ఎఫ్ పీవోలు ఏర్పాటు కావాలని దానికోసం మీలాంటి వారు తెలంగాణకు రావాలని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.. సహ్యాద్రి ఎండీ విలాస్ షిండే ను రిక్వెస్ట్ చేశారు. కోదండరెడ్డి ఆహ్వానం మేరకు సహ్యాద్రి ఎండీ విలాస్ షిండే సానుకూలంగా స్పందించారు. కమిషన్ సభ్యులు రాములు నాయక్, కేవీఎన్ రెడ్డిలు మాట్లాడుతూ.. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణలోనే రైతు సంక్షేమ కమిషన్ ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయంపై మక్కువతో కమిషన్ ఏర్పాటు చేశారని, వ్యవసాయంపై అనుభవం వున్న చైర్మన్ కోదండరెడ్డి ఉండడం కూడా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ములుగు, గద్వాల్ జిల్లాలో విత్తనోత్పత్తి చేసి నష్టపోయిన రైతులకు కమిషన్ చొరవ తీసుకొని కంపెనీల నుండి నష్టపరిహారం ఇప్పించినట్లు వివరించారు. రాంరెడ్డి గోపాల్ రెడ్డి , భవానీ రెడ్డిలు సైతం పలు అంశాలపై షిండే డిస్కస్ చేశారు. ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మార్కెటింగ్ విధానం, పెట్టుబడి, మూసధోరణిలో సాగు, పంటల మార్పిడిపై చర్చించారు. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి నేతృత్వంలో సాగిన పర్యటనలో కమిషన్ సభ్యులు రాములు నాయక్, కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, మెంబర్ సెక్రెటరీ గోపాల్, కమిషన్ అధికారులు సంధ్యారాణి, హరి, స్రవంతి, రజిత, ఎఫ్ పీవోలు ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం

- సిఎం రేవంత్‌తో కలిసి సదస్సుకు హాజరు



హైదరాబాద్, జనవరి 21 (జనంసాక్షి) : స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మెగాస్టార్ చిరంజీవి తళుక్కుమన్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రముఖ సినీనటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. సదస్సుకు రావాలని ఆహ్వానించడంతో ఆయన కూడా హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను చిరంజీవి చూశారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ ..కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూశానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సిఎం అభినందనలు తెలిపారు.

# కాలం కలిసొస్తే అన్నే సిఎం

- డికే శివకుమార్ తమ్ముడు సురేశ్ వ్యాఖ్య

బెంగళూరు, జనవరి21 (జనంసాక్షి) : అధికారం శాశ్వతం కాదు, అంతకుమించి ఓపిక కూడా శాశ్వతమని చెప్పలేమని తలరాత రాసి ఉంటే మా అన్న డీకే శివకుమార్ సీఎం అవుతాడని మాజీ ఎంపీ డీకే సురేశ్ అన్నారు. సదాశివనగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని అగ్రనేత రాహుల్‌గాంధీ సూచించారన్నారు. ఎమ్మెల్యేలను దృష్టిలో ఉంచుకుని వేచిచూస్తున్నామన్నారు. రాజకీయాలే కాదు ఏ రంగంలోనైనా ఉన్నతస్థానం అంత సులువుగా దక్కదు. ముఖ్యమంత్రి పదవి మా అన్నకు అంత సులువుగా లభించనుందని చెప్పలేం. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. మా లక్ష్యం 2028 ఎన్నికలు అన్నారు. పార్టీ, ఎమ్మెల్యేలు, కార్యకర్తలను దృష్టిలో ఉంచుకుని ఓపికగా ఉన్నామన్నారు. పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నందున క్రమశిక్షణ కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రప్రభుత్వం ఉపాధి పథకంలో మార్పుల ద్వారా రైతు కూలీలకు అన్యాయం జరుగుతోందన్నారు. కేంద్రమంత్రి కుమారస్వామి రాష్ట్ర రాజకీయాలకు తిరిగి వస్తే స్వాగతమన్నారు. మేము జాతీయ రాజకీయాల్లోకి వెళ్లమని సూచించినవారం కాదని, అలా అని రాష్ట్ర రాజకీయాలకు రావాలని కోరమన్నారు. వారి పార్టీకి ఆయనే అధిపతి అని, ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల గడువు ఉందన్నారు. శాసనసభ సమావేశాలు ముగిశాక అధిష్ఠానం ఢిల్లీకి పిలించే అవకాశం ఉందన్నారు. అవకాశం ఎప్పుడు, ఎలా వస్తుందో చెప్పలేమంటూ సమావేశాన్ని ముగించారు.

# సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు

- ముమ్మాటికీ విద్వేషపూరితమే అన్న మద్రాస్ హైకోర్టు



చెన్నై, జనవరి 21 (జనంసాక్షి) : తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 2023లో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేష పూరితమైనవే అని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు విద్వేషపూరిత ప్రసంగమేనని వ్యాఖ్యానించింది. ఉదయనిధి వ్యాఖ్యలను విమర్శిస్తూ.. భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై దాఖలైన కేసును హైకోర్టు కొట్టేసింది. ఉదయనిధి 2023లో చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ.. మాలవీయ చేసిన పోస్టు నేరం కిందకు రాదని పేర్కొంది. సనాతన ధర్మాన్ని అనుసరించేవారే లక్ష్యంగా చేసిన రెచ్చగొట్టే ప్రసంగానికి అది ప్రతిస్పందన మాత్రమేనని స్పష్టం చేసింది. ఉదయనిధి ఉపయోగించిన పదజాలంపై అసహనం వ్యక్తంచేస్తూ.. ఆయన చేసిన వ్యాఖ్యలు విద్వేష పూరిత ప్రసంగం కిందకే వస్తాయని పేర్కొంది. తమిళనాడులో మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, ఇతర రాష్ట్రాల్లో కొన్ని కేసులు నమోదైన విషయాన్ని ప్రస్తావించింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అని వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్‌రూమ్స్

- అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్య విద్య
- ఉస్మానియాలోనైనా, ఆసిఫాబాద్‌లోనైనా ఒకే స్థాయి విద్య అందాలి
- అధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం



హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో వైద్య విద్య బోధనను మెరుగుపరిచే దిశగా వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సంప్రదాయ విద్యా విధానంతో పాటు, అత్యాధునిక సాంకేతికతతో కూడిన డిజిటల్ ఎడ్యుకేషన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. వైద్య విద్యలో సాంకేతికతను జోడించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా విద్యార్థులందరికీ సమానమైన, నాణ్యమైన విద్యను అందించవచ్చని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఎడ్యుకేషన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

### నాణ్యతలో రాజీ పడకూడదు

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఏటా 4,140 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తున్నారు. రాష్ట్రంలో కాలేజీల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో విద్యా ప్రమాణాలపై ఎటువంటి రాజీలేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో చదివిన వైద్యులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుర్తింపును దృష్టిలో ఉంచుకుని, అదే స్థాయి బోధనను కొత్తగా ఏర్పాటైన జిల్లాల కాలేజీల్లోనూ అందించాలి. ఉస్మానియా విద్యార్థికైనా, ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీ విద్యార్థికైనా ఒకే రకమైన అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అందాలి.

### ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు ప్రాధాన్యత

మెడికోలకు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం చేయకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్?ను పెంపొందించాలి. ఇందుకోసం ప్రతి మెడికల్ కాలేజీలో ప్రాథమిక స్థాయి నుంచే డిజిటల్ మౌళిక వసతులను కల్పించాలి. తరగతి గదుల్లో స్మార్ట్ బోర్డులు, ఎలచవతీతీచడీ స్క్రీన్లు, లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి. విద్యార్థుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకోవాలి. క్లిష్టమైన అనాటమీ, సర్జికల్ ప్రొసీజర్ల పట్ల విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు వర్చువల్ ల్యాబ్స్, సిమ్యులేషన్ టూల్స్, వర్చువల్ రియాలిటీ వంటి అధునాతన పద్ధతులను వినియోగించాలి.

### సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్

రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ఉస్మానియా, గాంధీ, వరంగల్ ఎంజీఎం కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దాలి. ఈ కేంద్రాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి భవిష్యత్ సాంకేతికతపై ప్రత్యేక దృష్టి సారించి, వీటిని ఇతర కళాశాలలకు మెంటార్/శిక్షణా కేంద్రాలుగా మార్చాలి. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పాఠ్యాంశాలను డిజిటల్ రూపంలోకి మార్చి, నేషనల్ డిజిటల్ లైబ్రరీతో అనుసంధానం చేయాలి. బోధనాసుపత్రుల్లోని రద్దీ దృష్ట్యా, విద్యార్థులకు క్లినికల్ కేస్ స్టడీలను వివరించేందుకు టెలీమెడిసిన్ విధానాన్ని వినియోగించుకోవాలి. ప్రతి కళాశాలలో అవసరమైన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌తో పాటు ఐటీ అడ్మినిస్ట్రేటర్లు, టెక్నీషియన్లను నియమించాలి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం పకడ్బందీగా అమలు జరగాలి. విద్యార్థుల హాజరు, పనితీరును ఏఐ టూల్స్ ద్వారా నిరంతరం విశ్లేషించాలని, మన వైద్య విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా రాణించేలా వారిని తీర్చిదిద్దడమే ఈ డిజిటల్ విధానం ప్రధాన ఉద్దేశమని మంత్రి పునరుద్ఘాటించారు.

# భర్తలను చంపుతున్న వారి సంగతేంటి?

- రేణూదేశాయ్‌కు విహెచ్ చురకలు



హైదరాబాద్, జనవరి21 (జనంసాక్షి) : రేణు దేశాయ్.. అమల లాంటి వాళ్ళు కుక్కలను చంపొద్దని అంటున్నారని.. మూగ జీవుల గురించి బాగానే మాట్లాడుతున్నారు.. భర్తలను చంపుతున్న భార్యల సంఖ్య పెరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు అన్నారు. ఒకప్పుడు భర్త కోసం సతిసావిత్రి యముడితో పోరాడింది.. నేడు భర్తలను భార్య.. భార్యలను భర్తలు చంపుకునేది పెరిగిందన్నారు. ఇలా చేస్తుకుంటూపోతే పిల్లల సంగతి ఏంటి..? అని ప్రశ్నించారు. తాజాగా బుధవారం మీడియాతో మాట్లాడిన వీహెచ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ అంశాలపై విద్యావంతులు.. మేధావులు ఆలోచించాలని సూచించారు. ఈ తరహా హత్యలను ఆపేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళా సంఘాలు కూడా సమావేశాలు పెట్టి ఆలోచించాలని సూచించారు.ఇదిలా ఉండగా.. జంతు ప్రేమికురాలిగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా గుర్తింపు పొందిన సినీ నటి రేణు దేశాయ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె ఏకంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునే సవాల్ చేస్తూ, వీధి కుక్కల హత్యలపై తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తూ వాటిని చంపాలని చూస్తున్న వారికి 'పిచ్చి పట్టింది' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై రేణు దేశాయ్ కఠినంగా స్పందించారు. 'మొత్తం న్యాయం అనేది ఒక జోక్ అయిపోయింది. దానికి నేనే సాక్ష్యం' అంటూ ఆమె తీవ్రమైన విమర్శలు చేశారు. ఈ తీర్పు ఇచ్చిన జడ్జికి కుక్కల మీద ఏదైనా వ్యక్తిగత ద్వేషం ఉండి ఉండవచ్చని, ఇది మానవత్వంతో ఇచ్చిన తీర్పు కాదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై తాజాగా వీహెచ్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# మంగళగిరి ప్రాంతంలో గంజాయి ముఠా పట్టివేత

- 15 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడి

గుంటూరు, జనవరి21 (జనంసాక్షి) : మంగళగిరి గ్రామీణ పరిధిలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను మంగళగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. మంగళగిరి పట్టణ పరిధిలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న రాబడిన సమాచారం మేరకు ప్రత్యేక దాడులు నిర్వహించామని, ఈ దాడుల్లో మొత్తం 15 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో 7గురు గంజాయి విక్రయదారులు, మిగిలిన 8 మంది గంజాయి వినియోగదారులుగా గుర్తించినట్లు చెప్పారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 4.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో విజయవాడ, దుగ్గిరాల, మంగళగిరి, కాజా, తదితర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని ఎస్పీ వెల్లడించారు. గంజాయిని విక్రయించడమే కాకుండా వినియోగించడమూ నేరమేనని ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. గంజాయి కేసుల్లో ప్రతి ఒక్కరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. గత నాలుగు నెలల కాలంలోనే 220కు పైగా గంజాయి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి మత్తు వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని పేర్కొంటూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గంజాయి విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు. ఎస్పీ తో పాటు మంగళగిరి గ్రామీణ సీఐ ఏవీ బ్రహ్మం, గ్రామీణ ఎసచవతీతీచ చిరుమామిళ్ల వెంకట్ పాల్గొన్నారు.

# ముందుచూపుతో ప్రణాళికాబద్ధ పనితీరు

- ఆశావాద జీవితంతో అడుగులు వేస్తున్నా
- కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతా
- దావోస్‌లో అంతర్జాతీయ మీడియాతో చంద్రబాబు

దావోస్, జనవరి21 (జనంసాక్షి) : భారీ లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి కోసం నిరంతరం పనిచేయడం తనకు అలవాటు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తాను ఆశావాదినని అంటూ..ముందుచూపుతో వ్యవహరించి.. వినూత్నంగా ఆలోచించి.. చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతానని ఉద్ఘాటించారు. దావోస్‌లో మూడో రోజు చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వ పాలసీలను మీడియా ప్రతినిధులకు వివరించారు. మాది పరిశ్రమల ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఈజ్ ఆఫ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులిస్తున్నాం. పరిశ్రమలకు ప్రోత్సాహకాలిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నాం. అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైంలో మానిటర్ చేస్తున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించగలిగాం. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఏపీలో ఉత్పత్తికి అడుగులు వేస్తున్నాం. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయి. 30 ఏళ్ల కిందటే దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చు కుంటున్నాం. అవే రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయి. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఏపీలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది నా ఆలోచన. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, ఆలోచనలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. ఆ స్థాయిలోనే పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుకుంటోంది. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత్‌కు లేదు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారత్ అదనపు బలం' అని చంద్రబాబు అన్నారు.

# అలంపూర్ ఎమ్మెల్యేపై దాడి గర్హనీయం

- ఎంపి మల్లు రవి తక్షణం క్షమాపణలు చెప్పాలి
- మాజీమంత్రులు హరీష్ రావు, కెటిఆర్‌ల డిమాండ్




హైదరాబాద్, జనవరి21 (జనంసాక్షి) : అలంపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే విజయుడిపై కాంగ్రెస్ సీనియర్ నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి దాడిని మాజీ మంత్రులు హరీశ్‌రావు, కెటిఆర్‌లు తీవ్రంగా ఖండించారు. విజయుడిపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి దుర్భాషలాడుతూ చేయి చేసుకోవడం దారుణం, అప్రజాస్వామికమని వారు విమర్శించారు. ప్రజల చేత ఎన్నికయిన ప్రతినిధిపై దాడి అంటే ప్రజల తీర్పుపైనే దాడి అని స్పష్టం చేశారు. విజయుడిపై ఎంపీ మల్లు రవి దాడిని బీఆర్‌ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. మల్లు రవి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేను బెదిరించడం, దాడి చేయడమేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన మల్లు రవిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలంపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే విజయుడిపై కాంగ్రెస్ సీనియర్ నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి దాడిని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడి అని పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని భయపెట్టేందుకు, గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారిన రాజకీయానికి ఇది నిదర్శనమని తెలిపారు. ప్రజలతో ఎన్నికైన ఎమ్మెల్యేను అవమానిస్తూ, శారీరక దాడికి దిగడం కాంగ్రెస్ సంస్కృతి ఎంత దిగజారిందో అర్థమవుతుందని కేటీఆర్ మండిపడ్డారు. చట్టం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలపై కాంగ్రెస్‌కు గౌరవం లేదని ఈ ఘటన మరోమారు స్పష్టం చేస్తోందన్నారు. ఈ దాడిని బీఆర్‌ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఎంపీ మల్లు రవి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపక్షాన్ని బెదిరింపులతో కాదు, ప్రజల తీర్పుతోనే ఎదుర్కోవాలని సూచించారు. బీఆర్‌ఎస్ నాయకులపై దాడులు చేస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో గట్టిగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం పైపాడ్ గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి ఎంపీ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో పాటు బీఆర్‌ఎస్ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. భూమిపూజ కార్యక్రమంలో మొదట ఎంపీ కొబ్బరికాయలు కొట్టగా తర్వాత ఎమ్మెల్యే పనులు ప్రారంభించే ప్రయత్నం చేశారు. అదే సమయంలో అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొబ్బరికాయ కొట్టేందుకు ముందుకురావడంతో ప్రొటోకాల్ లేని వ్యక్తులతో ఎలా కొట్టిస్తారని ఎంపీని, ఎమ్మెల్యే ప్రశ్నించారు. దీంతో రెచ్చిపోయిన మల్లు రవి 'ఎవడ్రా నువ్వు' అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. ఎమ్మెల్యే విజయుడును తోసేయడంతో పాటు అక్కడున్న వారితోనూ దురుసుగా ప్రవర్తించారు. దీంతో పోలీసులు ఎంపీని అదుపు చేశారు. సీనియర్ ఎంపీ రవి ఎమ్మెల్యేతో అమర్యాదగా మాట్లాడటాన్ని నియోజకవర్గ ప్రజలు తప్పుపడుతున్నారు. ఎంపీగా గెలిచినప్పటి నుంచి నడిగడ్డలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ అలజడి రేపుతున్నారని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలోనూ ఇదే ఎంపీ గద్వాల నియోజకవర్గ ప్రజాప్రతినిధితో అమర్యాదగా మాట్లాడి, ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370